# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శని వారము, మార్చి 19, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- IV నంబరు -- 5

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 28

## SATURDAY, THE 19th MARCH, 2005

**12 L.A. III S. VOL-- IV No. - 5**

28 - Phalgun , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( మూడవ సమావేశపు ః ఇరవై మూడవ రోజు )

## శనివారము, మార్చి 19, 2005

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**19-3-2005**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని అమలు చేయడానికి సంబంధించి

------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: I have received five adjournment motions. The adjournment motion given notice of by Dr. N. Janardhan Reddy and others regarding irregularities and misappropriation of funds in irrigation tenders has been disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding the need to appoint an expert committee to decide allocation of funds depending upon the backwardness of the districts in the three regions and also the indifference of the Government in implementation of 610 G.O., has been disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding the need to revive the Regional Development Boards and to appoint expert committee for allocation of funds basing upon the backwardness of Telangana and for alround development of the state has also been disallowed.

The other adjournment motion given notice of by Sri G. Kishan Reddy regarding the deteriorating law and order situation in the state has also been disallowed.

The other adjournment motion given notice of by Sri Komireddi Ramulu regarding appointment of Teachers selected in D.S.C., and other pending problems of Teachers has also been disallowed.

The Members are well aware of the rules. The adjournment motions once given cannot be normally repeated in the same sessions. I am sad to say that most of the adjournment motions received today are brought before the House earlier as adjournment motions.

{Interruptions from Sri Nomula Narasimhaiah}

I am sorry to say that adjournment motion on 610 G.O., has already been received in this House.

DR. N. JANARDHAN REDDY (Nagarkurnool): We did not give adjournment motion on irrigation tenders.

MR. SPEAKER: On 9-3-05 I have received a similar adjournment motion. On 16-03-05 I have received an adjournment motion on 610 G.O. ఇరిగేషన్ మీద మీరు ఇవ్వకుంటే ఇంతకుముందు ఒకరు ఇచ్చారు. రాములుగారిది Similar one has been received earlier in this session.

{Interruptions from Sri G. Kishan Reddy}

I have not mentioned about your adjournment motion.

SRI K. ROSAIAH: Speaker sir, I seek clarification from the chair.
ఈ హౌస్‌లో జనరల్‌గా ఒక ఇష్యూ మీద పదం మార్చి అంటే ముందు పదం వెనుక పెట్టినా, వెనుక పదం ముందు పెట్టి ఇస్తున్నారు. ఒక అడ్జర్న్‌మెంట్ మోషన ఇచ్చిన తరువాత మరల ఆ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఆ సెషన్‌లో ఇవ్వకూడదు, సాంప్రదాయం నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అయినప్పటికీ ఒకే ఇష్యూ మీద రిపీటెడ్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్సు వస్తున్నాయి. మా రెక్వెస్ట్ ఏమిటంటే మరల దానిని తీసుకువచ్చి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఉంది డిజెలౌ చేస్తున్నామని మరల రూలింగ్ ఇచ్చే ముందు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఈ హౌస్‌లో ఈటైప్‌లో ఇది ఎన్నిసార్లు వచ్చిందో ఎగ్జామిన్ చేసి రిజెక్ట్ చేసి, ఈ హౌస్‌కు తెలుపవలసిన అవసరం లేదు. అది రూల్సు ప్రకారం ఉండి ఉంటే..........

/అంతరాయం/

డా.ఎన్.జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, ...............

శ్రీ కె. రోశయ్యః జనార్థన్ రెడ్డిగారికి ఇది బాగుండదు. మీకు బాగుండే రీతిలో సభ నడవదు. సభ నడవ వలసిన తీరులో నడుస్తుంది. అడ్డగోలుగా నడిపించడానికి ప్రయత్నం చేయకండి. తమరు స్క్రూటినీ చేసి ఏది కన్సిడరేషన్‌లోకి తీసుకున్నా , దాని మీద డెసెషన్ తీసుకోవడానికి వీలుంటుందో , దాని The House will abide by it. కొన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకోవలసిన పని లేదు. వాటిని కూడా ఈ హౌస్‌లోకి తీసుకువచ్చి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఫలానా వారు ఇచ్చారని రికార్డ్స లోకి వెళ్లవలసిన అవసరం లేదు. ఆ విధంగా స్పెసిఫిక్‌గా డైరెక్షన్ కావాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I will look into it.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని)ః సభ్యులు ఏ నోటీసు ఇచ్చినా , మీరు స్క్రూటినీ చేసిన తరువాత హౌస్‌లోకి వస్తుంది. తరువాత అలౌ చేశారా, లేదా అనేది మీ ఇష్టం . మేము ఇచ్చే నోటీసులన్నీ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారికి పంపిస్తే వారు

స్క్రూటినీ చేసి అడ్మిట్ చేయాలా, లేదా అని చెప్పే విధంగా ఉంది. ఇది కరెక్టు కాదు. The Members have got every right to give notice and the Speaker has got right to allow it or not.

MR. SPEAKER: Please listen to me.

{Interruptions}

I would like to set the record straight. He made a request to me to arrange to verify it whether the subject matter was raised earlier by way of adjournment motion. ఎర్లియర్ సిమిలర్‌గా ఉంటే దానిని ఇక్కడ చదివి టైమ్ వేస్ట్ కాకుండా మీ ఆఫీసులో రిజెక్ట్ చేసే అవకాశం ఉంటే దానిని పరిశీలించమని అన్నాను.It is a request to save the time of the House.

శ్రీ వై. రామకృష్ణుడుః ఇది రెక్వెస్ట్‌లాగా కనిపించడం లేదు. స్పీకరుగారు ఆఫీసులో ఆయన చేసే కార్యక్రమాన్ని లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారు హౌస్‌లో రెయిజ్ చేసి మీకు ఇన్‌డైరెక్ట్‌గా డైరెక్షన్ ఇచ్చేలా కనిపిస్తుంది. స్క్రూటినీ చేయండి. స్క్రూటినీ చేసి వస్తాయి ఇక్కడికి. ఇది మంచి పద్ధతి కాదు. ఆ నోటీసులు అలా చేయాలనా లేదా అనేది లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగా ఏమి సంబంధం? In what way is he concerned?

MR. SPEAKER: But the matter is before me.

శ్రీ కె.రోశయ్యః నేను ఎప్పుడూ కూడా ఛెయిర్‌పై ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని సూచనలు చేసే అర్హతలు కలిగిన వాడిని కాదు. ఆ ప్రయత్నం చేయను. బహుశా నాకు అనిపిస్తుంది, వారు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగా ఉన్నప్పుడు అలా పంపించి ఆమోదం తీసుకుని ఉండే వారేమో, అటువంటి చెడు సాంప్రదాయం మాకు దరిదాపులకు అక్కరలేదు. మేము ఎన్నడూ లెజిస్లేచర్ ఫంక్షనింగ్‌లో వేలు పెట్టి తెలుసుకోవడానికి ప్రయత్నం కూడా చేయలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు ః రోశయ్యగారు చెడు సాంప్రదాయాల గురించి చెబుతున్నారు. నేను లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగా ఉన్నప్పుడు తమరు కూడా హౌస్‌లో ఉన్నారు. ఆ సందర్భంలో మెంబర్స్ ఇచ్చిన నోటీసులు ఎప్పుడూ క్వశ్చన్ చేయలేదు. స్పీకర్‌కి ఫుల్ అథారిటీస్ ఉన్నాయి. దానిలో మీరు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు. మేము ఎప్పుడూ ఇంటర్‌ఫియర్ కాలేదు. మీరు సబ్‌మిషన్ చెప్పుకోవాలంటే స్పీకర్ ఛాంబర్‌కి వెళ్లి చెప్పుకోవాలి తప్ప నోటీసులు ఇవ్వడం గురించి మాట్లాడడం గురించి మేము ఖండిస్తున్నాము.

శ్రీ కె. రోశయ్యః మేము రెక్వెస్ట్ చేసిన దానిని రికార్డు చూడమనండి. చదువుకున్నవారు, అనుభవం ఉన్న వారు. నేను ప్రస్తావించని మాటను నా నోటిలో పెట్టి రోశయ్యగారు ఇలా అన్నారు. మీ అథారిటీ క్వశ్చన్ చేస్తున్నానని, ఆ కాగితాలు పంపాలని చెప్పను. అటువంటి వాగ్ధానాలు సరైనవి కాదు. అవి బయట చేయండి. బాగానే ఉంటుంది. తమరిని క్లారిఫికేషన్ అడిగాను. ఆ క్లారిఫికేషన్‌కు రూల్ పొజిషన్ ప్రత్యేకంగా మెన్షన్ చేయకుండా చెప్పాను. ఈ సభలో సాంప్రదాయం తెలిసిన వారు, వారికి ఎక్కువ అనుభవం ఉంది. వారు మంత్రిగా, స్పీకర్‌గా పని చేశారు. అంతేగాక దేశదేశాలలో స్పీకర్ ఎలా ప్రవర్తిస్తారో బాగా స్టడీ చేసిన వారు. వారంటే గౌరవం ఉంది. ఒకే ఇష్యూ మీద శాసనసభలో, సభ జరుగుతున్న కాలంలో పదాలు మార్చి ఎన్నిసార్లు ఇవ్వవచ్చో దయచేసి చెబితే మేము కూడా తెలుసుకుంటాము.

/అంతరాయం/

శ్రీ వై. రామకృష్ణుడుః రోశయ్యగారు చెప్పే దాని గురించి నేను ఆర్గ్యుమెంట్ చేయదలచుకోలేదు. I am not going into the subject. తమరికి రెక్వెస్ట్ చేసేదేమంటే , మేము అడ్జర్న్‌మెంట్ మోషన్సు ఇచ్చాము. అవి అన్‌డిస్కస్డ్‌గా ఉన్నాయి. బిఎసి ద్వారా కాని ఫ్లోర్ లీడర్సును కాని పిలవండి. త్వరగా ఆరు రోజులలో డిసైడ్ చేయండి.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) :-అధ్యక్షా, రోశయ్య గారు లేవనెత్తిన అంశం చాలా ప్రధానమైనది కాకపోతే మేము టైం అడిగే వాళ్లము కాదు. ఎందుకంటే రోజూ ఇదే జరుగుతుంది. సమయం వృథా అవుతుంది. ఇప్పుడు నేను చెప్పేది ఏమిటంటే చర్చకు నోచుకోని అంశాలు ప్రాధాన్యత కలిగిన అంశాలు. గతంలో తమరు వున్నారు. సాంప్రదాయాలు వున్నాయి. ఏ అంశము అయినా సరే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించినది అయినా, వేరే అంశాలు అయినా, తన ప్రభుత్వంనకు తానే వ్యతిరేకముగా ఇచ్చుకొనే అంశాలు కూడా వున్నాయి. అప్పుడు రిజెక్ట్ చేయడం, అనుకూలించడం అంటే అది స్పీకరు గారి discretion. నేను దానిని కాదనను. ఇప్పుడు పదాలు మార్చి ఇవ్వడం కాదు, సమస్యకు సంబంధించిన తీవ్రత అది. దయచేసి ఇప్పుడు కూడా ఇచ్చినా రెండు, మూడు నిమిషాలు, అరగంటో నష్టం జరుగుతుందని అనిపించవచ్చు గాని, ప్రజల సమస్యలను కనీసం ఈ రూపంగా అయినా వస్తున్నాయని ప్రజలకు అనిపించడానికి ఉపయోగపడుతుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, అడ్జెర్న్‌మెంట్ మోషన్స్‌కి సంబంధించి ప్రజల సమస్యలను ప్రతిపక్ష పార్టీలు ఈ రూపంగా అయినా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి ఇది ఒక సాంప్రదాయముగా కొనసాగుతున్న అంశం. అయితే దీనిలో స్పీకరు గారికి విశేషాధికారములు వున్నాయి. వీటిని స్పీకరు గారు రిజెక్ట్ చేయవచ్చు. సహజంగా వీటిని అంగీకరించే పరిస్థితి గత సెషన్స్‌లలో కూడా ఎప్పుడూ లేదు. మేము చూస్తూనే వున్నాము. అందువల్ల దీనికి సంబంధించి ఈ మాత్రం కూడా మీరు అక్కడనే స్క్రూటినీ చేసి, అక్కడనే రిజెక్ట్ చేసే సాంప్రదాయం వుంటే అంతకంటే అన్యాయం ఇంకొకటి వుండదు. అంటే ఒక రకంగా ప్రతిపక్షముల నోరు నొక్కినట్లుగా వుంటుంది. ఈ మాత్రం అయినా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి అవకాశం కలిగించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు తప్పుగా అర్థం చేసుకున్నారు. మా ఉద్దేశ్యం ఏమిటంటే as per rules the adjournment motion is well within the limits. ఒకే సబ్జెక్ట్ రెండు, మూడు సార్లు వస్తే రిపిటీషన్ అవుతుంది. Adjournment Motion should be related to immediate public importance. అది మీరు ఒకసారి లేవనెత్తిన తరువాత డిస్‌ఎలౌ అయ్యి, మిమ్ములను వేరే రూపంలో ఎలౌ చేసినప్పుడు మరలా తీసుకొని రావడం, లేక వేరే సభ్యులు అదే ఇష్యూను తీసుకొని రావడం అనేది రిపిటీషన్ అవుతుంది. So the sanctity of adjournment motion is lost. రిపీటెడ్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌లో తీసుకొని రావడం అనే దానిని రూల్స్ కూడా పర్మిట్ చేయవు. అయితే '' మీరు దానిని చదివి వినిపించండి '' అని మీరు అడుగుతున్నారు. ప్లీజ్ మీరు ఇచ్చిన అడ్జెర్న్‌మెంట్ మోషన్స్‌ను ముందు if it is a new subject of immediate public importance దానిని మేము మా ఆఫీసులో స్క్రూటినీ చేసి, ఇక్కడ చదివి వినిపిస్తాము. అయినా కాని మీరు ఇచ్చింది రెండు, మూడు సార్లు సిమిలర్‌గా వస్తూ వుంటే I cannot keep reading the same thing since the same has already been disallowed by the chair.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఒకసారి ఇచ్చిన అంశాన్ని మేము మరలా ఇక్కడ ఇవ్వము. ప్రత్యేకంగా కొత్త అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తాము. దానికి సంబంధించి అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను ఉపయోగిస్తామని మీకు అర్థం కాక కాదు. అయితే మీరు అక్కడే స్క్రూటినీ చేసి, రిజెక్ట్ చేసే సాంప్రదాయం వుంటే అంతకంటే అప్రజాస్వామ్యం ఇంకొకటి వుండదు.

మిస్టర్ స్పీకర్ : మేము స్క్రూటినీ చేసి, రిజెక్ట్ చేసేది వుండదు. ఈ రోజు ఇచ్చిన అడ్జెర్న్‌మెంట్ మోషన్స్ మరలా వారం రోజుల తరువాత అదే మాదిరిగా వస్తే Yes, in situations like this the chair is well within its rights to reject and avoid reading it here. ఇటువంటి ఇష్యూలు అన్నీ కూడా బిఏసి.,లో డిస్కస్ చేస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : బిఏసి.,ని మీరు పిలవండి. ఈ అంశం మీద డిస్కస్ చేద్దాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మీరు బిఏసి., పిలవండి, అందులో డిస్కస్ చేద్దాము.

SRI N. KIRANKUMAR REDDY (Vyalpadu): I want to quote the last paragraph of page 504, of Kaul and Shakdher. " A matter even of very recent occurrence is not 'urgent' if an opportunity for its discussion will arise in the ordinary course of business within a reasonably short time. "

Again in the first paragrapha of page 505 -- " Similarly a matter which can be raised under any other procedural device, viz., calling attention notices, questions, short notice questions, half-an-hour discussions, short duration discussions etc., cannot be raised through an adjournment motion. "

Here, my point is that yesterday they raised an adjournment motion and the subject matter was listed in the agenda and the demands for grants were to be moved. They raised the matter for the third time as an adjournment motion. The matter raised today under adjournment motion was discussed for about eighteen hours in the last session. I think that బిజెపి., ఆల్‌రెడీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది. ఇప్పుడు రెండవ సారి అడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చారు. ఆల్‌రెడీ డిమాండ్స్ మూవ్ అయి వున్నాయి. ఇరిగేషన్ డిమాండ్స్ మూవ్ అయి వున్నాయి. చర్చకు వుండే ఆస్కారం వుంది. ఇటువంటివి రూల్స్ తెలియని వారికి చెప్పవచ్చు. రూల్స్ తెలిసీ, కావాలని టైం వేస్ట్ చేసే దానికి ఈ విధంగా చేస్తే ఆ భగవంతుడే కాపాడాలి. I think that they do not want to listen to Mr. Ramakrishnudu or he does not want to know the rule position. మనం పాటించకుండా వుంటే there is no purpose of talking about it in B.A.C. రూల్స్‌లో వుండేవి పాటించవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. రూల్స్ తెలియకుండా చేస్తే సరే సార్, రూల్స్ తెలిసీ ఈ విధంగా చేస్తే, కావాలని డీవియేట్ చేస్తే, టైం వేస్ట్ చేస్తుంటే ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచించండి. ఏదైతే అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను ఇస్తున్నామో, ఇది స్టాటిక్ పొజిషన్. ఒక్కొక్కసారి డెవలప్‌మెంట్స్ వస్తుంటాయి. ఉదాహరణకు గిట్టుబాటు ధరలు. మేము ఇచ్చిన తరువాత మరలా అక్కడ యాజిటేషన్ జరిగినప్పుడు పెద్ద గందరగోళం కావడం ఇవన్నీ వచ్చేసరికి మరలా రెయిజ్ చేస్తున్నాము. అలాంటప్పుడు ఏవైతే సమస్యలు వస్తున్నాయో, ఉదాహరణకు టెండర్స్ ఇచ్చాము. మొదటిసారిగా ఇచ్చాము, ఇంతవరకూ మేము ఇవ్వలేదు. ఈ రోజున చూస్తే మరలా 500 కోట్ల రూపాయలు రెండు కాలువలకు పెట్టారని వచ్చింది. ఇలాంటివి వచ్చినప్పుడు, డెవలప్‌మెంట్స్ వచ్చినప్పుడు ఆటోమేటిక్‌గా ఇవ్వవలసి వస్తుంది. అది కూడా నా ఉద్దేశ్యము, అయితే మీరు ఎక్కువ సమయం ఇక్కడ, ఈ ప్రొసీజర్‌లో డిస్కస్ చేయడం కంటే, బిఏసి.,లో చేయండి, అక్కడ డిసైడ్ చేయండి. ఆ విధంగా చేస్తే బాగుంటుంది. రెండవ విషయం ఏమిటంటే ఇస్యూలు ఏవైతే వున్నాయో, వాటిని మేము ఈ రోజున ఇచ్చాము. మీరు బిఏసి., పిలవండి. ఈ నాలుగైదు రోజులలో ఏ విధంగా పరిష్కారం చేయాలో, ఏ విధంగా తీసుకువస్తారో మీరు ఒక నిర్ణయం చేయండి, easyగా వుంటుంది.

MR. SPEAKER : That is enough. We will get into the question hour.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమ ద్వారా వారికి, మిగిలిన సభ్యులకు నా మనవి ఏమిటంటే ఒక ఇస్యూ పైన ఏవేవో కొత్త కొత్త డెవలప్‌మెంట్స్ వస్తున్నాయని అంటున్నారు. ఫైల్స్‌ను మేము రోజూ చూస్తూ వుంటే, ప్రతి ఒక్క ఫైల్‌లో ఏదో ఒక భాగోతం గతంలో జరిగినట్లుగా వస్తూ వుంది. వాటన్నింటినీ ఇక్కడకు తీసుకువచ్చి నిన్న చూసినటువంటి ఫైల్‌లో వేరే వుంది, ఇవాళ వేరే వుంది అని అడ్జర్న్‌మెంట్ మోషన్‌లోనో, లేకపోతే వేరే ఫామ్‌లోనో పెట్టాలా? నేను ఒక్కటే అడుగుతున్నాను. మనం సభను సజావుగా

నడుపుకుందామని అనుకున్నప్పుడు నిబంధనావళిగా ముందుకు పోదాము. రెండవ విషయం ఏమిటంటే కొత్త డెవలప్‌మెంట్స్ వస్తే ఆ డెవలప్‌మెంట్స్ గురించి మిమ్ములను మాట్లాడవద్దని నేను అనడం లేదు. రేపు ఇరిగేషన్ డిమాండ్స్ వున్నాయి. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే peculiar circumstances లో గాని, మరొక నిబంధన క్రింద గాని ఆ అంశాన్ని లేవనెత్తడానికి అవకాశం లేనిది, చాలా అత్యవసరమైనది అయినప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాలనే మాట వారికి తెలుసు, అందరికీ తెలుసు. తెలిసి కూడా ఇది ఒక రొటీన్ మాటర్‌గా, అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకుడిని ఒక్కటి అడుగుతున్నాను. మీకు ఓపిక వుంటే, మీరు ఒక మనిషిని పెట్టి లైబ్రరీలో 1958వ సంవత్సరము నుండి 1978 వరకు గల ఇరవై సంవత్సరముల ప్రొసీడింగ్స్‌లోని అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను చూపించండి. ఆ కాలంలో వున్న వారు మనకంటే నిష్ణాతులు, చదివినటువంటి వారు, మహనీయులైన వారు, జాతీయోద్యమములో పాల్గొన్నటువంటి వారు. ఆ ఇరవై సంవత్సరముల కాలంలో అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఏ రకంగా వుండేవి, ఎప్పుడు వుండేవి? అప్పుడు వున్న నిబంధనలకు అనుగుణంగా వున్నాయా? లేకుంటే ఎట్లా వున్నాయి? మనం ఎట్లా చేస్తున్నాము? ఒక్కసారి వెనక్కు తిరిగి చూడండి. నేను అనేది ఏమిటంటే అందరమూ కలసి సభను సవ్యంగా నడుపుకుందామని కోరుతున్నాను తప్ప విషయాలను మీరు ప్రస్తావన చేయవద్దని అనలేదు. దిన పత్రికలలో ఏదో వచ్చిందని అంటున్నారు. మనం ఏది చెబితే, దిన పత్రికలలో అది వస్తుంది. మనమే అక్కడ చెప్పి రాయించి, అది వచ్చిన తరువాత ఇక్కడ వచ్చింది అని అంటే ఎలా? అనేకం వస్తూ వుంటాయి. వాటన్నింటినీ కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో రావడం ఉచితం కాదు, నిబంధనలకు అనుగుణం కాదు అనేది నా సందేశం.

{Interruptions from the Hon'ble Members belonging to Telugudesam Party}

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, బిఏసి., మీటింగ్ ఎప్పుడు పెడుతున్నారు?

మిస్టర్ స్పీకర్ : అవునండీ, మొన్న మీరే చెప్పారు. మాటి, మాటికీ బిఏసి., ఎందుకు పిలుస్తారని మొన్ననే అన్నారు. మరలా immediately BAC అని అంటున్నారు. I will examine whether to call for Floor Leaders Meeting or B.A.C. Meeting and then I will get back to you.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాద్, బయోటెక్నాలజీ ప్రయోగశాలలో నిధుల దురుపయోగం

ప్రశ్న నెం.181 (2570)

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 5.00 ఎకరాల స్థలములో బయో–టెక్నాలజీ లేబరేటరి స్థాపించిన మాట వాస్తవమేనా?

(ఆ) పై లేబరేటరి కొరకు కేటాయించిన 5.00 కోట్ల రూపాయలను అధికారులు వివిధ పనుల క్రింద దుర్వినియోగ పరచిన మాట కూడా వాస్తవమేనా?

(ఇ) అయినచో, ఈ విషయములో ప్రభుత్వము గైకొన్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖామాత్యులు ( శ్రీ యస్. రఘువీరా రెడ్డి ):**

(అ) అవునండి. అయితే లేబరేటరీ స్థాపించినది కేవలం 2.00 ఎకరాలలో మాత్రమే కాని 5.00 ఎకరాలలో కాదు.

(ఆ) ఈ పని కొరకు కేటాయించిన 2.97 కోట్ల రూపాయలు పూర్తిగా ఆ పనులకే వినియోగించబడినవి.

(ఇ) ఉత్పన్నం కాదు.

ఉ. 8.50

శ్రీ మాణిక్య వరప్రసాద రావు: అధ్యక్షా, హార్టికల్చర్‌కి గౌరవ రాజశేఖర రెడ్డి గారు ప్రధానమైనటువంటి నిధులు కేటాయించారు. గత బడ్జెట్‌లో మూడు వందల కోట్లు కేటాయించారు, ఈ బడ్జెట్‌లో కూడా అంతే స్థాయిలో హార్టికల్చర్‌కు నిధులు కేటాయించడం జరిగింది. అయినప్పటికీ, ఆ డిపార్ట్‌మెంట్ ప్రజలు ఆశించిన స్థాయిలో, రైతులు ఆశించిన స్థాయిలో పనిచెయ్యడం లేదు. సీడ్ అనాలసిస్ ల్యాబ్ అని హైదరాబాదులో ఉంది. ఆ ల్యాబ్ సవ్యంగా ప్రజలకు ఉపయోగపడుతుందా, రైతులకు ఉపయోగపడుతుందా అనేది చాలా సందేహంగా ఉంది. గుంటూరులో అగ్రికల్చర్ ఏ.డి ఒక ఆయన ఉన్నారు. ఆయన నిర్వాకాల గురించి జెడ్.పి జనరల్ బాడీలో పెద్ద దుమారం రేగింది. గుంటూరు జిల్లా కలెక్టరు ఆయనను బదిలీ చెయ్యమని చెప్పారు. అయినప్పటికీ కూడా ప్రజలకు ఉపయోగపడే పనులు చెయ్యకుండా, రైతులకు ఉపయోగపడే పనులు చెయ్యకుండా చాలా దుర్వినియోగం చేస్తున్నారు. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలని మంత్రివర్యులు సక్రమంగా ఇన్వెస్టిగేట్ చేయించి తగు చర్యలు తీసుకోవాలని నా విజ్ఞప్తి. హైదరాబాద్ లోని ల్యాబ్ విషయంలో, ఆ ల్యాబ్‌లో జరుగుతున్న అపాయింట్‌మెంట్ విషయంలో కూడా చాలా మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. సీనియారిటీని దుర్వినియోగం చేస్తున్నారని, సీనియారిటీని ఖాతరు చెయ్యడం లేదని వ్యక్తం చేస్తున్నారు. అనేక నిధులు హార్టికల్చర్‌లో దుర్వినియోగం అవుతున్నాయని పత్రికలలోను, ప్రజా వేదికల మీద కూడా వస్తున్నాయి. ఈ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఎలా ఉందంటే, నా నియోజక వర్గంలో మంత్రివర్యులని నాకు తెలియకుండా తీసుకెళ్లిన ఘనత గుంటూరు జిల్లా ఏ.డి హార్టికల్చర్ కి ఉంది. ఇలాంటి వారిపై చర్య తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, హైదరాబాదులో కేంద్రప్రభుత్వం సహాయంతో బయో టెక్నాలజీ ల్యాబ్ ఏర్పాటు చేసారనే మాట గౌరవ మంత్రి గారు చెప్పారు. ఇది ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసారు, హైదరాబాదులో ఏ ప్రాంతంలో ఉందని అడుగుతున్నాను. ఇది ఏ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నడుస్తుంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోనా లేకపోతే విశ్వవిద్యాలయమా, లేక పోతే హార్టికల్చరా? దేని ద్వారా నడుస్తుంది. అదే విధంగా 2 కోట్ల 97 లక్షల రూపాయలు బయో టెక్నాలజీ ల్యాబ్‌కు కేంద్రప్రభుత్వం ఏదైతే ఇచ్చిందో, వీటిని ఏ ఏ పనులకు ఖర్చు పెట్టారో తెలపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. బయో టెక్నాలజీకి చాలా గొప్ప భవిష్యత్తు ఉంది. టిష్యూ కల్చర్ గాని, జెనిటిక్ ఇంజనీరింగ్ కాని ఈ రెండు డిపార్ట్‌మెంట్స్ వ్యవసాయరంగంలో చాలా బాగా ఉపయోగపడుతున్నాయి. అరటి, టేక్ టిష్యూ కల్చర్ ద్వారా చాలా పెద్ద ఎత్తున మొక్కలు ఉత్పత్తి చేస్తున్నాము. రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంది. టిష్యూ కల్చర్ ద్వారా ఉత్పత్తి చేసినటువంటి బనానా ఎన్ని ఎకరాలలో ఉంది అదే మాదిరిగా టేక్ ప్లాంటేషన్ కూడా ఎన్ని ఎకరాలలో ఈ రాష్ట్రంలో ఉందో తెలియజెయ్యాలని కోరుతున్నాను. అదే విధంగా జెనిటిక్ ఇంజనీరింగ్ కూడా ఈ రోజు మనం బిటి కాటన్ ఏదైతే అంటున్నామో అది బాక్టిల్లా బ్రెంజిన్‌సిస్ అనే బ్యాక్టీరియా నుండి ఒక జీన్ బోల్డ్‌వామ్ రియస్టెంట్ ఈ పత్తిలోకి చేరడం జరిగింది. దాని వల్ల పత్తి ఈ మాదిరిగా తయారుచేసినటువంటి వంగడాలు బోల్డ్‌వామ్ రియస్టెంట్‌గా ఉన్నాయి. జెనిటిక్ ఇంజనీరింగ్‌కి చాలా మంచి భవిష్యత్ ఉంది కాబట్టి ఈ ల్యాబ్‌ను ఇంకా అభివృద్ధిపరిచి రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ బయో టెక్నాలజీ సెంటర్ మన హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోనే నడుస్తుంది. ఇది రు.2 కోట్ల 97 లక్షలతో ఎస్టబ్లిష్ చేయబడింది. దీనికి సివిల్ కన్స్‌ట్రక్షన్ హాబ్‌టెక్ మన హౌసింగ్ కార్పొరేషన్ వారు చేసారు. దానికి కావలసినటువంటి టెక్నికల్ ఎగ్జిక్యూషన్ అనేది నేషనల్ కెమికల్ ల్యాబరేటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు చెయ్యడం జరిగింది. ఈ సంవత్సరంలో ఇంతవరకు మూడున్నర లక్షల ప్లాంట్స్ రైతులకు సప్లై చెయ్యడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగారు అరటి ఎంత ఉంది ఈ రాష్ట్రంలో అని. 47 వేల 817 హెక్టార్లలో రాష్ట్రంలో అరటి తోటలు ఉన్నాయి. అందులో టిష్యూ కల్చర్ కేవలం 2500 హెక్టార్లలో మాత్రమే ఉంది. గౌరవసభ్యులు చెప్పింది చాలా కరెక్ట్. ఈరోజు నార్మల్ వెరైటీ ఆఫ్ బనానా అయితే 1 లక్షా 18 వేల రూపాయలు లాభం వస్తుంది. If everything goes . అదే టిష్యూ కల్చర్‌కు అయితే రెండు లక్షల నలభై వేల రూపాయల లాభం వస్తుంది. దాదాపు డబుల్ ప్రాఫిట్ వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్లనే దీనిని బాగా ప్రొపగేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. టిష్యూ కల్చర్‌కి సంబంధించిన ప్లాంట్స్ గతంలో 14 రూపాయలు, 15 రూపాయలకు ఈ రాష్ట్రంలో ప్రైవేట్ వాళ్లు అమ్మేవారు. ఒకసారి మన డిపార్ట్‌మెంట్ పరంగా వచ్చిన తరువాత ఇది 9 రూపాయలకు నియంత్రించడం జరిగింది. అందులో ప్రభుత్వం తరఫున ఇస్తున్నటువంటి ప్లాంట్స్ మూడున్నర లక్షల మొక్కలు ఏవి అయితే ఉన్నాయో, 9 రూపాయలు విలువైతే నాలుగున్నర రూపాయల సబ్సిడీ ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుంది. దీనిని ఇంకా ఎక్కువగా ఇటువంటి ల్యాబరేటరీస్ చెయ్యాలని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఇప్పుడు గోపన్న పాలెంలో ఇటువంటిది ఇంకొక ప్లాంట్ వస్తుంది. నాలుగైదు నెలల్లో పూర్తవుతుంది. పది లక్షల మొక్కలు సంవత్సరానికి ప్రొడక్షన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. బయో టెక్నాలజీకి, జెనిటిక్ ఇంజనీరింగ్‌కి సంబంధించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## రైతులకు జింక్, జింక్ సల్ఫేట్‌ల సరఫరా

ప్రశ్న నెం. 182 (2823)

సర్వశ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు), ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), జి. వీర శివారెడ్డి (కమలాపురం ), కె.హరీశ్వర రెడ్డి (పరిగి), పి. కేశవ్ (ఉరవకొండ), పి. రంగనాయకులు (హిందూపురం ) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. సబ్సిడీ పై రైతులకు సరఫరా చేస్తున్న జింక్, జింక్ సల్ఫేట్‌తో పాటుగా జింక్ ఇడిటిఎ (చిల్లేటెడ్ జింక్) కు సంబంధించిన కార్య విధానాన్ని వ్యవసాయ శాఖ ఇంకా కొనసాగిస్తున్నదా?

ఆ. అయితే, 2004 ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు సరఫరా చేసిన ఇటిడిఎ పరిమాణం ఎంత, ఆ ఇటిడిఎ ఎంత, దానిలో సబ్సిడీ భాగం ఎంత?

ఇ. ఈ ఇడిటిఎను వ్యవసాయ విశ్వవిద్యాలయం సిఫార్సులకు విరుద్ధంగా సరఫరా చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఈ. మార్క్‌ఫెడ్ దావరా జింక్ సల్ఫేట్, ఇడిటిఎలను సరఫరా చేసినట్టి సంస్థలు ఏవి?

**వ్యవసాయ శాఖామాత్యులు (శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి)**

అ. లేదండీ, సబ్సిడీ పై రైతులకు సరఫరా చేసే జింక్ సల్ఫేట్‌తోపాటుగా జింక్ ఇడిటిఎ (చిల్లేటెడ్ జింక్) సరఫరాను 31.1.2005 నుండి నిలిపివేయడమయ్యింది.

ఆ. 2004-05 సంవత్సరంలో రు. 42.806 లక్షల విలువ గల మొత్తం 13.377

ఇ. లేదండీ. సాధారణ నేలల్లో జింక్ ఇ.డి.టి.ఎ ఎక్కువ. లేదా తక్కువ సమాన సామర్థ్యం కలిగి ఉంటుందని, అయితే అత్యధిక క్షారగుణం కలిగి ఉన్న నేలల విషయంలో పి.హెచ్. 8.0 కంటే ఎక్కువ ఉన్నప్పుడు నేలలో కలిపినప్పుడు జింక్ సల్ఫేట్ కంటే జింక్ ఇ.డి.టి.ఎ కొద్దిగా మెరుగైనదిగా ఉంటుంది.

ఈ. కాగా, 1. కొత్తఢిల్లీలోని మెసర్స్ క్రిస్టల్ ఫాస్ఫేట్స్ 2. హైదరాబాదులోని మెసర్స్ మాగుస్ మెటల్స్ 3. తిరుచ్చిలోని, మెసర్స్ సిల్వస్ ఫామ్స్ కెమికల్సు 4. హైదరాబాదులోని మెసర్స్ సిల్వస్ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడు 5. గుజరాత్ కలోప్ లోని మెసర్స్ సిద్ధి ఆగ్రో కెమికల్స్. 6. హిమాచాల్ ప్రదేశ్‌లోని మెసర్స్ ఇండోప్లాస్ ప్రై.లి 7. హైదరాబాదుల, కాటేదాన్‌లోని మెసర్స్ కొఠారి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్సు లిమిటెడు 8. గుజరాత్, కలోల్‌లోని మెసర్స్ జింక్ కెమికల్ ఇండస్ట్రీస్ 9. హైదరాబాదులోని మెసర్స్ ఫెర్టికెమికల్సు. 10. ఛండీఘడ్‌లోని మెసర్స్ ఫెర్టికెమ్(ఇండియా) 11. చెన్నైలోని మెసర్స్ ఐ.సి.యం.సి కార్పొరేషను మున్నగు సంస్థలు జింక్ సల్ఫేట్‌ను సరఫరా చేశాయి. చేబ్రోలులోని మెసర్స్ వికాస్ ఆగ్రో ప్రొడక్ట్స్ సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారా జింక్ ఇ.డి.టి.ఎను సరఫరా చేసింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఈ జింక్, ఇడిటిఏ అనే దానిని వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటి నుండి పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. పంపిణీ చేయడానికి తీసుకున్న నిర్ణయం ఏ ప్రాతిపదిక మీద చెయ్యడం జరిగింది. వ్యవసాయ యూనివర్సిటీ యొక్క విద్యాలయం సిఫార్సులకు వ్యతిరేకంగానా అంటే వారు చెప్పారు, రెండూ ఎక్కువ తక్కువ సామర్థ్యం కలిగి ఉంటుంది. కేవలం ఈ క్షార గుణం కలిగిన నేలలోనే ఎక్కువ ఇడిటిఏ ఎఫెక్ట్ ఉంటుందని అన్నారు. జింక్ సల్ఫేట్‌లో దీనిలోనే మీరు కమీషనరేట్ నుండి ఏదైతే క్రింది స్థాయి అధికారులకి పంపించారో దాంట్లో 20 నుండి 21 శాతం జింక్ కంటెంట్ ఉంటుంది. ఇడిటిఏ లో పది నుండి 12 శాతం జింక్ ఉంటే మాత్రమే కంటెంట్స్ మాట వాస్తవమా కాదా?

ఉ.9.00

రెండవది, జింక్ సల్ఫేట్ అనేది అటు భూమిలో వేసుకోవచ్చు, ఇటు చల్లుకోవచ్చు. కాని ఇ.డి.టి.ఏ. అనే దానిని కేవలం చల్లినపుడే దాని యొక్క ఫలితాలు రైతాంగానికి అందుతాయి, మేలు జరుగుతుందనే మాట వాస్తవమా, కాదా? రెండవది, నిన్న అగ్రికల్చర్ మినిస్టర్‌గారు డిమాండ్స్ మీద మాట్లాడేటప్పుడు చెప్పారు--రైతుల మీద భారం ఉండకూడదు, రైతులకు తక్కువ ఖర్చు ఉండాలని చెప్పి. నేను అడుగుతున్నాను మంత్రిగారిని, జింక్ సల్ఫేట్ యొక్క కాస్ట్ ఆఫ్ అప్లికేషన్ చూసుకున్నప్పుడు, కొనుగోలు ధర కానివ్వండి, అప్లయ్ చేసే ధర కాని తక్కువగా ఉన్న మాట వాస్తవమేనా, కాదా? అదే విధంగా జింక్ సల్ఫేట్‌ను అన్ని నేలల్లోనూ వేయవచ్చు. కాని ఇడిటిఏ అనే చిల్లేటెడ్ జింక్‌కు కేవలం ఆల్కలీ నేలల్లోనే ఎఫెక్టివ్‌గా ఉంటుందనే మాట కూడా వాస్తవమేనా? జింక్ సల్ఫేటను మనం ఒక సంవత్సరం ఉపయోగించినపుడు, దాని యొక్క residual effect అనేది మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. కాని ఇడిటిఏ యొక్క residual effect అనేది ఆ పంట వరకు మాత్రమే ఉండి రైతుకు ఉపయోగపడుతుంది. దీని యొక్క future prospects మిగతా ఇతర పంటలకు ఏ మాత్రం ఉపయోగం పడదు అనేది వాస్తవమేనా? అంటే ప్రభుత్వం చేసే నిర్ణయాలు రైతుల్ని దోపిడీ చేసే విధంగా ఉండటం చాలా శోచనీయం. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, కింది స్థాయి అధికారుల ఒత్తిడి మేరకు, ఇడిటిఏని పంపిణీ చేసేందుకు కొన్ని ఏజెన్సీలకు పర్మిషన్ ఇవ్వడం శోచనీయం. పది కేజీల ఇడిటిఏను కనుక రైతు కొంటే, అందులో కేవలం అర కిలో మాత్రమే జింక్ content ఉంటుంది, మిగతా తొమ్మిదన్నర కిలోలు కేవలం మెటీరియల్ మాత్రమే. రైతుల యొక్క అవగాహనారాహిత్యాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని ఏజెన్సీలు ఈ ఇడిటిఏను రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవమేనా? జింక్ సల్ఫేట్ కొనాలంటే, ఒక మెట్రిక్ టన్నుకు రూ.18,650 లు అయితే, జింక్ ఇడిటిఏను ఒక టన్ను కొనాలంటే రూ. 3 లక్షల 20 వేలు అవుతున్న మాట కూడా వాస్తవమేనా? మంత్రిగారు చెప్పారు, మేము కేవలం వికాస్ ఆగ్రో ప్రొడక్ట్స్ అనే ఒకే ఏజెన్సీ ద్వారా

జింక్ ఇడిటిఏను కొనుగోలు చేశామని. ఏ ప్రాతిపదిక మీద మీరు కొనుగోలు చేయడం జరిగింది? ప్రభుత్వం చేసే నిర్ణయాలు ఏ ఒక్క సంస్థకో, వ్యక్తులకో లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదు. రైతుల మీద భారం పడకుండా చేయాలనే ఉద్దేశ్యంతో మనం ఉన్నప్పుడు, ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం బాధాకరం. జింక్ సల్ఫేట్‌ను ఏ ప్రభుత్వం ఉన్నా సప్లయ్ చేస్తున్నారు. కాని కొత్తగా ఈ ఇడిటిఏను ఇవ్వవలసిన అవసరం ఏమిటి? దీని వల్ల మీరు చెప్పినట్లుగా తాత్కాలిక ప్రయోజనాలు మాత్రమే ఉన్నాయి. శాశ్వతమైన ప్రయోజనాలు ఈ ఇడిటిఏ వల్ల రైతులకు కలగవు. రైతుల మీద మీరు భారం వేస్తున్నారు. రైతుల్ని దోపిడి చేస్తున్నారు. కాబట్టి వీటికి సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు నరేంద్రకుమార్‌గారు చాలా ఉప ప్రశ్నలు వేశారు. ఇడిటిఏ వాడకం గురించి ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ వచ్చినపుడు, దానిని యూనివర్సిటీకి రిఫర్ చేయడమయింది. యూనివర్సిటీ వాళ్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇంచుమించుగా సమానమైన స్థాయిలో దీని ఎఫెక్ట్ ఉంటుంది అని చెప్పారు. ఆల్కలీ నేలల్లో దీని ఎఫెక్ట్ ఇంకా ఎక్కువగా ఉంటుందనే విషయం చెప్పారు. దానికి కన్విన్స్ అయిన తరువాతనే, ప్రభుత్వం ఈసారి let us see how it works అని చెప్పి, మొదట 50 టన్నుల ఇడిటిఏను కొనుగోలు చేయాలని చెప్పి ఒక జి.ఓ.ను కూడా జారీచేయడమయింది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని చెప్పి టెండర్లను కూడా పిలవమని చెప్పడం జరిగింది. మళ్లీ క్రమేపి రైతుల్లో పెద్దగా ఆసక్తి చూపలేదు. ఎందుకంటే ఇది కొత్త వెరైటీ కాబట్టి. అందువల్ల కేవలం 13 టన్నులకే దానిని రిస్ట్రిక్ట్ చేయడం జరిగింది. ఎక్కడా కూడా కింది స్థాయి అధికారులు కాని, పై స్థాయి అధికారుల బలవంతంగా రుద్దింది కాదు ఇది. ఇక్కడ ఉన్న గౌ.సభ్యులకు కొన్ని apprehensions ఉన్నాయి. దీని వాడకం వల్ల రైతులకు నష్టం అని కాని, భారము అని కాని చెప్పడం కరెక్టు కాదు. కారణం, ఈ రోజు ఒక ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను వేయాలి. అంటే రూ. 373 లు. అదే ఇడిటిఏ అయితే కేవలం అర కిలో మాత్రమే వేయాలి. కేవలం రూ.160 లు. అంటే less than 50 per cent cost అవుతుంది ఇడిటిఏ వేయడం వల్ల. అంత కంటే ఎక్కువ అవుతుంది అని చెప్పడం కరెక్టు కాదు. టోటల్ సప్లయ్ కూడా మనం చూసినట్లయితే, ఈ రోజున రూ. 11 కోట్ల 13 లక్షల విలువైన జింక్ సల్ఫేట్‌ను రైతులు కొంటే, ఇడిటిఏకు సంబంధించి కేవలం 42 లక్షల రూ.లు విలువైన మెటీరియల్‌ను మాత్రమే కొన్నారు. 458 సెంటర్లో జింక్ సల్ఫేట్ సప్లయ్ చేస్తే, ఇడిటిఏను 125 సెంటర్లో మాత్రమే అంటే ఆల్కలీ ల్యాండ్స్ ఎక్కడయితే ఉన్నాయో అటువంటి చోట పెట్టడం జరిగింది. ఇప్పుడే హార్‌వెస్ట్ మొదలయింది. కాబట్టి జింక్ సల్ఫేట్ వల్ల రైతుకు ఉపయోగకరంగా ఉందా, లేక ఇడిటిఏ వల్ల ఉందా, లేదా సమానంగా ఉందా అనేది పంట చేతికి వచ్చిన తరువాత కాని చెప్పడానికి వీలు లేని పరిస్థితి. అయితే ఒకటి, ఎవరికో ఫేవర్ చేయాలని కాని, కంపెనీలకు కాని, వ్యక్తులకు కాని ఫేవర్ చేయాలనే ఉద్దేశ్యంతో ఇడిటిఏను కొనుగోలు చేయలేదు. ఆ విధమైన apprehensions గౌ.సభ్యులకు ఉండవలసిన అవసరం లేదు. చాలా ట్రాన్స్‌పరెంట్‌గా జరిగింది. ఎవరి బలవంతానో చేసింది కాదు. ఫైనల్ రిజల్ట్సు వచ్చిన తరువాత కావాలంటే గౌ.సభ్యులకు కూడా నేను దానిని పంపించడం జరుగుతుంది. దీని వల్ల రైతులకు ఎటువంటి అధిక భారం పడదు అనే విషయాన్ని మాత్రం గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ వి. నరేంద్ర రెడ్డి : సార్, మంత్రిగారు చెప్పింది అవాస్తవము. వారు చెపుతూ, 400,500 గ్రాముల ఇడిటిఏ అయితే సరిపోతుందన్నారు. ప్రాక్టికల్‌గా చూస్తే, కిలో జింక్ సల్ఫేట్ స్ప్రే చేస్తే సరిపోతుంది. స్ప్రే విషయానికి వచ్చేసరికి అది స్ప్రే చేసినా, ఇది స్ప్రే చేసినా, జింక్ సల్ఫేట్ అయితే ఎకరానికి రూ.18 లు అవుతుంది. అదే ఇడిటిఏ స్ప్రే చేసినట్లయితే వారు చెప్పినట్లుగానే అర కిలో లెక్క వేసుకుంటే, ఎకరానికి అయిదు పంపులు పడతాయి, పంపుకు 200 గ్రాములు అంటే కిలో ఇడిటిఏకు రూ. 320 లు ఖర్చు అయితే, జింక్ సల్ఫేట్ అయితే రూ.18 లు అవుతుంది. జింక్ సల్ఫేట్‌ను మనం కనుక ఒకసారి భూమిలో కలిపితే తిరిగి మూడు సంవత్సరాల వరకు వేయవలసిన అవసరం లేదు. ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఐ..వి.సుబ్బారావులు క్లియర్‌గా చెప్పారు. దానికి, దీనికి ఒకటే అప్లికేషన్స్ విధానాలున్నాయి, దాదాపుగా రెండూ కూడా రెండూ కూడా ఒకే తీరుగా పనిచేస్తాయి, కాని రేటు విషయం చూస్తే దాదాపు 20 times అధిక ఖర్చు అవుతుందని వారు చెప్పారు.

రెండవది, పేపర్లో కూడా క్లియర్‌గా వచ్చింది, మంత్రిగారికి సంబంధం ఉన్న ఫ్యాక్టరీకి ఇవ్వడం జరిగిందని. ఏ ఉద్దేశ్యంతో మీరు రైతుల్ని ముంచుతున్నారు?

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, రఘువీరారెడ్డిగారి నుండి ఇటువంటి సమాధానం వస్తుందని మేము expect చేయలేదు. ఎందుకంటే ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను వస్తే, అది మూడు పంటల వరకు వస్తుంది. అంటే మనం సబ్సిడీ ఇచ్చిన తరువాత రూ.9 లు పెట్టి కేజి జింక్ సల్ఫేట్‌ను రైతు కొంటే, అంటే రూ. 180 లు పెట్టి ఒక సంవత్సరానికి వస్తే మూడు పంటల వరకు దాని యొక్క ఉపయోగం ఉంటుంది రైతులకు. అదే ఇడిటిఏ ను మనం కేజీకి రూ. 160 లు అంటే, అరకిలో అయితే రూ. 80 లు చొప్పున మూడు పంటలకు రైతు వేయాలంటే, ప్రతి సంవత్సరం వేయాలి కాబట్టి రూ. 240 లు రైతుకు ఖర్చు అవుతుంది. మరి మంత్రిగారు అంత ఖర్చు కాదని చెప్పడం సభను తప్పుదోవ పట్టించడమే అవుతుంది. నేను మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. ఎక్స్‌పెరిమెంట్ బేసిస్‌లో టెంపరరీగా మేము రైతులకు ఇచ్చాము, ఫైనల్ రిజల్ట్స్ వచ్చాక నిర్ణయస్తామని చెప్పారు. ఎప్పుడైనా సరే ప్రయివేట్ ఏజెన్సీలు ఇచ్చిన కొత్త వాటిని అమల్లోకి తీసుకుని వచ్చిన తరువాత రిజల్ట్స్ చూస్తామా? లేక, వాటి యొక్క రిజల్ట్స్ ముందుగానే పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకుంటామా? ముందు కొనుగోలు చేసేసి, దాని ఫలితాలు ఎలా ఉంటాయో చూసి, ఫర్దర్‌గా నిర్ణయించడం అంటే ఇంత కంటే దోపిడి ఏముంటుంది? కాబట్టి ఈ మొత్తం వ్యవహారాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తున్నాను.
ఉ.9.10

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు మాట్లాడుతూ, ప్రయివేట్ ఏజెన్సీలతో లాలూచీ పడి, రైతుల మీద భారం వేస్తున్నామని చెప్పారు. ప్రయివేట్ ఏజెన్సీలు చెప్పితే ఇడిటిఏను కొనుగోలు చేయలేదు. యూనివర్సిటీకి పంపించిన తరువాత, వాళ్ల టెస్టు చేసిన తరువాతనే వారు ప్రభుత్వానికి సిఫారసు చేశారు. తరువాత ఇప్పటి వరకు 21 లక్షల రూ.ల వరకు మాత్రమే ప్రభుత్వం దాని మీద ఖర్చు పెట్టింది. It is not a big amount. ఇడిటిఏ వాడకం యొక్క పర్యవసానం ఏ విధంగా ఉంటుందో సమీక్షిస్తామనే విషయాన్ని సభ్యులకు చెపుతున్నాను. రిజల్ట్స్ బాగా ఉంటే we will continue, otherwise we will not continue. We have just spent Rs.21 lakhs on that. But, ఇప్పుడు ఉన్న ప్రిలిమినరీ రిపోర్ట్స్ ప్రకారం యూనివర్సిటీ వాళ్లు అయితే రిపోర్టు ఇచ్చారు, by and large almost same. ఆల్కలీ నేలల్లో బాగా ఎఫెక్టివ్‌గా ఉంటుందని చెపుతున్నారు. సరే జింక్ సల్ఫేట్ అయితే 18 రూ.లు అవుతుందని, ఇడిటిఏ అయితే 360 రూ.లు అవుతుందని సభ్యులు చెపుతున్నారు. అదయితే కిలో, ఇదయితే అరకిలో ఈ విధంగా లెక్కలు చెపుతున్నారు. బంగారం అయితే ఇంత, వెండి అయితే ఇంత అని చూస్తామా, సరుకు చూస్తామా? We should go by that. ఈ రోజు ఇడిటిఏ యొక్క అప్లికేషన్ అనే దాని గురించి మేము చెప్పింది కాదు, గత ప్రభుత్వం నిర్ణయించింది కాదు. యూనివర్సిటి శాస్త్రవేత్తలు చెప్పింది అది. అదయితే 20 కిలోలు, ఇదయితే అరకిలో వేయాలని, అదయితే రూ. 373 లు, ఇదయితే రూ. 160 లు ఖర్చు అవుతుంది చెప్పారు. ఒకటి మాత్రం వాస్తవం. జింక్ సల్ఫేట్‌ను అప్లయ్ చేసినట్లయితే, దాని యొక్క residual effect మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. అంటే మూడు పంటల వరకు. అదే విధంగా జింక్ ఇడిటిఏ అయితే కేవలం ఒక పంట వరకు మాత్రమే ఉంటుంది అనేది వాస్తవము. నేనూ వ్యవసాయం చేసిన వాడినే కాని, అంత ఇదిగా తెలియదు. కాని యూనివర్సిటీ వాళ్లు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం మనం ఆర్డర్స్ ప్లేస్ చేశాము. అయితే ఒక మంత్రికి సంబంధించిన ఫ్యాక్టరీ అని, ఒక స్నేహితుడికి సంబంధించిన ఫ్యాక్టరీకి పర్మిషన్ ఇచ్చినట్లుగా, వారికి హెల్ప్ చేయడానికి ఇచ్చామనే విధంగా ఆరోపణలు చేయడం అనేది సరైనది కాదు. నేను చెపుతున్నాను, if at all దీని మీద ఏ రెస్పాన్సిబిలిటీ అయినా ఉంటే, it is my responsibility. If at all something has gone wrong, it is my responsibility. అంతేకాని, ఇంకొకరి మీద నెట్టివేయడం కరెక్టు కాదు. హార్వెస్ట్ అయిన తరువాత రిజల్ట్స్ ఏ విధంగా ఉన్నాయో గౌ.సభ్యులకు తెలియచేస్తాను.

## సర్వశిక్షణా అభయాన్

ప్రశ్న నెం. 183 (2041)

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్)- గౌ.పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

(అ) 1998-2004 సంవత్సరాలలో సర్వ శిక్షా అభియాన్ కింద జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాల (డిపిఇపి) కోసం చేసిన కంప్యూటర్ల కొనుగోలులో పెద్ద ఎత్తున దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా?

(ఆ) ఆ కాలంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 818 కోట్ల గ్రాంటును ప్రభుత్వం ఖర్చు చేయలేని విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి):**

(అ)లేదండీ. 1998-2004 కాలంలో పాఠశాలలు, విద్య, శిక్షణా జిల్లా సంస్థలు (డిఐఇటిలు), మండల రిసోర్స్ సెంటర్స్ (ఎంఆర్‌సిలు) క్లస్టర్ రిసోర్స్ సెంటర్స్‌లకు డిపిఇపి అండ్ ఎస్.ఎస్.ఏ. కింద 1985 కంపూటర్లను కొనుగోలు చేసి, సరఫరా చేయడంలో దుర్వినియోగం జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి రాలేదు.

(ఆ) 1998-2004 కాలంలో డిపిఇపి , ఎస్ఎస్ఏ కింద కంప్యూటర్ల కొనుగోలు, సరఫరా కోసం కేటాయించిన రూ. 17.94 కోట్ల మొత్తంలో రూ. 14.98 కోట్ల మొత్తాన్ని 1985 కంప్యూటర్లను సరఫరా చేయడానికి వినియోగించడమయింది.

(ఇ) ప్రభుత్వం ఈ విషయాన్ని సమీక్షించింది. ఏర్పాటు చేసిన కార్య విధానాన్ని అనుసరిస్తూ, డిపిఇపి అండ్ ఎస్ఎస్ఏ కింద కంప్యూటర్లను సరఫరా చేయడం కోసం ఖర్చు చేయని మిగులు మొత్తాలను ప్రయోజనం చేకూర్చే విధంగా వినియోగించడానికి వీలుగా ఈ పథకాన్ని పటిష్టంగా పర్యవేక్షించవలసిందిగా హైదరాబాదు డిపిఇపి, రాష్ట్ర ప్రాజెక్టు డైరక్టరుకు ఆదేశాలను జారీ చేసింది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను మంత్రిగారికి వేసిన ప్రశ్నలో, డిపిఇపి ద్వారా కాని, ఎస్.ఎస్.ఏ. ద్వారా గాని సుమారు రూ. 1349 కోట్లు గ్రాంట్లు సెంట్రల్ గవర్నమెంట్ నుండి వస్తే, అందులో రూ. 818 కోట్లు ఖర్చు చేయకుండా వాపసు పంపించడం జరిగిందని చెప్పాను. దాంట్లో కుంభకోణం జరిగినట్లుగా మా దగ్గర particulars ఉన్నాయి. కాని మంత్రిగారు ఆ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. నేను మనవి చేసేదేమిటంటే, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది పేద విద్యార్థులే. అటువంటి పాఠశాలల్లో కంప్యూటర్ల కుంభకోణం జరిగితే ఇక సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో మనం బాగా ఆలోచించుకోవచ్చు. ఇది గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగింది. 1998-2004 సంవత్సరాల మధ్య ఇది జరిగింది. పాఠశాలల్లో కంప్యూటర్లు కొనాలంటే ముందుగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ పర్మిషన్ ఉండాలి. కంప్యూటర్లు కొనుగోలు చేసే ముందు ఆయా పాఠశాలల్లో కరెంట్ ఉందా లేదా చూడాలి. ఆ పాఠశాలలకు కంప్యూటర్ల అవసరం ఉందా లేదా చూడాలి. అక్కడ చదివే విద్యార్థులకు కంప్యూటర్ల శిక్షణ అవసరం ఉందా లేదా కూడా చూడాలి. అటువంటి ఆలోచనలు ఏవీ చేయకుండానే వేయి

పాఠశాలలకు కంప్యూటర్లు కొన్న విషయం వాస్తవమేనా? కరెంట్ లేని పాఠశాలలకు కూడా కంప్యూటర్లు సప్లయ్ చేసిన మాట వాస్తవమేనా?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, వేయి పాఠశాలలకు కంప్యూటర్లు కొన్న మాట వాస్తవము. ఇవి సప్లయ్ చేసినంతవరకు అక్కడ కరెంట్ ఉన్న మాట కూడా వాస్తవమే. ఖర్చు చేయని 818 కోట్ల రూ.ల గురించి చెప్పమన్నారు. డిపిఇపి మరియు ఎస్.ఎస్.ఏ. ద్వారా మంజూరు అయిన గ్రాంట్లు మురుగుపోయే నిధులు కావు. ఒక సంవత్సరం అవి ఖర్చు కాకపోతే, తరువాతి ప్రణాళికలో వాటిని పొందుపరిచే అవకాశం ఉంది. అదే విధంగా ఈ 818 కోట్ల రూ.లను 2004-05 సంవత్సరం ప్రణాళికకు ఖర్చు కాని నిధులను కలిపి మొత్తం ప్రణాళిక తయారు చేయడం జరిగింది. దీని గురించి ఇంకా కొంచెం విపులంగా చెప్పాలి. మీరు పర్మిషన్ ఇస్తే చెపుతాను. రాష్ట్రంలో ఈ రోజు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం, అదే విధంగా మండల రిసోర్స్ స్కూళ్లను కంప్యూటరీకరణ చేసే దాని కోసం ..........

మిస్టర్ స్పీకర్ : సబ్జెక్టు రిలేటెడ్ అయితే చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అందరు సభ్యులు కోరుతున్నారు. లేదంటే దీని గురించి సర్క్యులేట్ చేయమంటే చేస్తాను.

Mr. Speaker : You can circulate that.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 2001లో రాష్ట్రంలో ఉన్నటువంటి వేయి పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టాలనే ఉద్దేశ్యంతో ఒక పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. 11వ ఆర్థిక సంఘం గ్రాంట్లు మరియు ప్రభుత్వం వసూలు చేసినటువంటి ప్రత్యేక సెస్‌తో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. అయితే గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఈ రాష్ట్రంలో వేయి పాఠశాలల పనితీరు మీద 23-7-2004వ తేదీన ప్రిన్సిపాల్ అకౌటెంట్ జనరల్ ఇచ్చిన నివేదికలో కంప్యూటర్ విద్య పథకం అమలుతీరును తప్పు పట్టడం జరిగింది. దీని ప్రకారం అయిదు సంవత్సరాల్లో రూ. 150 కోట్లకే పర్మిషన్ ఇచ్చినా, ఈపథకం ఖర్చు రూ. 228 కోట్లకు పెరగడం జరిగింది. అంటే రూ. 78 కోట్లను అదనంగా వృధాగా ఖర్చు చేయవలసి వస్తోంది. శాఖాపరంగా జరిగిన నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణంగా ఆ రోజు ప్రిన్సిపల్ అకౌటెంట్ జనరల్‌గారు తమ నివేదికలో ఎత్తి చూపడం జరిగింది. అయితే ముందస్తుగా ఎటువంటి నిర్ణయం లేకుండా, ఈ పథకానికి అంచనాలు తయారుచేయకుండా ఏకంగా టెండర్లు పిలవడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని, అయిదు సంవత్సరాలపాటు అమలు కావలసిన ఈ పథకం సరైన మానిటరింగ్ లేక అమల్లో లోపం జరిగిందని ప్రిన్సిపల్ అకౌటెంట్ జనరల్ తేల్చి చెప్పడం జరిగింది.
ఉ. 9.20

అదే విధంగా ఈ పథకాన్ని అమలుచేస్తున్న ఏజన్సీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా లోపభూయిష్టంగా వున్నాయని , ఆ ఏజన్సీలకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరించడం జరిగిందని ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ తన నివేదికలో పేర్కొనడం జరిగింది. ఈ పథకం ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్లకు యింటర్‌నెట్ సౌకర్యం సక్రమంగా కల్పించకపోవడం వల్ల ఈ పథకం యొక్క లక్ష్యం నెరవేరలేదని కూడా ఆ నివేదికలో పేర్కొనడం జరిగింది. విద్యార్థులకు అందవలసిన కంప్యూటర్ విద్య సరిగా వారికి అందడంలేదని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ పథకాన్ని సమగ్రంగా సమీక్షించి, ఇందులో జరిగిన లోపాలను సవరించవలసిన అవసరం వుందని నేను ఒప్పుకుంటున్నాను. ఈ మేరకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని , దీన్ని చక్కబెట్టి ఈ పథకాన్ని సక్రమంగా అమలుజరుపుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమంటే సీనియర్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్, అన్ని రిపోర్టులు నా దగ్గర వున్నాయి. మంత్రిగారు మొట్టమొదట సమాధానం చదివినప్పుడు ఎటువంటి అవకతవకలు లేవని అన్నారు. ప్రభుత్వ దృష్టికి రాలేదని అన్నారు. ప్రభుత్వ దృష్టికి ఎందుకు రాలేదు? వెయ్యి పాఠశాలలకు కంప్యూటర్స్ కొన్నప్పుడు , వాటి పనితీరుపై 27.03.04 తేదీన ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ రిపోర్టు యిచ్చారు. రు. 150 కోట్లకు పరిమితం చేసి కంప్యూటర్స్ కొనడం జరిగింది. అందులో రు. 78 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయింది. ఈ విషయం ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ చెప్పి కూడా చాలా రోజులు అయింది. దీనిపై ఏమి ఎంక్వయిరీ జరిగింది? ఇది పేద విద్యార్థులకు సంబంధించిన విషయం . హరిజన, గిరిజన, బలహీనవర్గాల వారు చదివే పాఠశాలలకు సెంట్రల్ గవర్నమెంట్ డబ్బు శాంక్షన్ చేస్తే ' అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ' ఈ రకంగా చేయడం ఏమిటి? అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్, ఆడిట్ వన్ , రిపోర్ట్ యివ్వడం జరిగింది. ఎటువంటి ఆలోచన లేకుండా, ఎటువంటి ప్రణాళిక లేకుండా ఎపిటియస్ వారు, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు కొల్యూడ్ అయి ఈ కంప్యూటర్స్ కొనడం జరిగింది. ఎపిటియస్ గురించి గతంలో కూడా రెయిజ్ చేశాను. ఎపిటియస్‌వారు కమిషన్ తీసుకొని కంప్యూటర్స్ యిస్తున్నారు. ఇంత పెద్ద కుంభకోణంలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హస్తం కూడావుంది. అప్పటి మంత్రుల, ముఖ్యమంత్రి యిన్‌వాల్వ్‌మెంట్ వుందనేది నేను ప్రూవ్ చేయగలను. దీనిపై మంత్రిగారు హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. అన్ని వివరాలు బయటకు రావలసిన అవసరం వుంది. పేద విద్యార్థులకు చెందవలసిన డబ్బు, కేంద్ర ప్రభుత్వం పంపినది రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటోంది.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): సర్, సర్వశిక్షా అభియాన్ ద్వారా మనకు కేంద్రం నుండి 1998– 2004 మధ్య కాలంలో ఎంత ఫండ్స్ వచ్చాయి? మీరు ఎంత ఖర్చు చేశారు? సెంట్రల్ గవర్నమెంట్‌కు మనం యుటిలిటీ సర్టిఫికేట్ పంపించవలసి వుంటుందనుకుంటాను. ఆ యుటిలిటీ సర్టిఫికేట్ పంపించారా? ఇప్పటివరకు మనం స్పెండ్ చేయకుండా వున్న ఎమవుంట్ ఎంత? కాగ్ క్లియర్‌గా చెప్పిన తరువాత కూడా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదీ ఆన్సర్‌లో చెప్పకపోవడం శోచనీయం . మనకు ఎంత డబ్బు వచ్చింది? అందులో ఎంత స్పెండ్ చేశారు? యుటిలిటీ సర్టిఫికేట్ కేంద్రానికి పంపించారా?

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, గౌరవసభ్యులు పి. జనార్ధనరెడ్డిగారు ఋజువులు తమ దగ్గర వున్నట్లుగా చెప్పారు. నా దగ్గరున్న ఋజువులను బట్టే సమాధానం చెబుతున్నాను. యస్‌యస్ఏ క్రింద రు.573.65 కోట్లు యిప్పటివరకు రావడం జరిగింది. ఇందులో రు. 478.11 కోట్లు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా డిపెప్, యస్‌యస్ఏ క్రింద కంప్యూటర్స్ కొనుగోలు చేయడం అనే ప్రక్రియ జరిగింది. వెయ్యి స్కూల్స్‌కు కంప్యూటరైజేషన్ చేసే విషయంలో డిపెప్, యస్‌యస్ఏ నిధులు లేవు. కేవలం కె. ప్లాన్ నిధులు మాత్రమే వున్నాయి. దాని ప్రకారం కొనుగోలు చేయడం జరిగింది. రిపోర్టును బట్టి చూస్తే కొంత గోల్‌మాల్ జరిగిన మాట వాస్తవం . దానిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియజేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఇందులో రు. 78 కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం అయిందని, గోల్‌మాల్ జరిగిందని చెప్పడం జరిగింది. ఎకౌంటెంట్ జనరల్ రిపోర్టులో ఈ విషయం పేర్కొనబడింది. ముందస్తుగా ఎటువంటి ప్రణాళిక లేకుండా, పథకానికి కావలసిన అంచనాలు తయారు చేయకుండా టెండర్స్ పిలవడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయినట్లుగా రిపోర్టులో చెప్పడం జరిగింది. ఐదు సంవత్సరాల పాటు అమలు జరగవలసిన పథకం మానిటరింగ్ సరిగా లేకపోవడం లోపంగా ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ చెప్పారు. అంతేకాకుండా పథకాన్ని అమలుచేస్తున్న ఏజన్సీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా లోపభూయిష్టంగా వున్నాయి. ఏజన్సీలతో కొల్యూడ్ అయినట్లుగా రిపోర్టులో వుంది. ఇందులో కోట్ల రూపాయల కుంభకోణం వుంది. హౌస్ కమిటీని వేసినట్లయితే నిజానిజాలు బయటకు వస్తాయి. జూలై 2004 సంవత్సరంలో రిపోర్టు వచ్చింది. మేము ప్రశ్న వేసేవరకు ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం .

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు): అధ్యక్షా, హౌస్ కమిటీ వేసే ముందు చిన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. డిపెప్, యస్‌యస్ఎ క్రింద పర్సనల్ ఫిజికల్ అసిస్టెన్స్ అనే పరికరాలు కొన్నారు. వాటికొరకు ఎంత డబ్బు ఖర్చు చేశారు? ఈ పరికరాలు నిరుపయోగంగా వున్న విషయం వాస్తవమా అని అడిగాను. ప్రధాన ప్రతిపక్షం చేసిన గందరగోళం వల్ల నేను వేసిన ఆ ప్రశ్న జవాబుకు నోచుకోలేదు. అధ్యక్షా, తమకు తెలుసు. డిపెప్, యస్‌యస్ఎ ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, బడిలో చేరిన విద్యార్థులు బడి మానకుండా వారిని కంటిన్యూ చేయడం, క్వాలిటీ ఎడ్యుకేషన్ దీని లక్ష్యాలు. దురదృష్టవశాత్తు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు' చదువుల పండగ' పేరు మీద 'పదండి బడికిపోదాము' పేరుమీద ఈనిధులు చాలావరకు దుర్వినియోగం అయినాయి. మంత్రిగారి జవాబులో ' లేదండీ' అన్నారు. అధికారులు ఏవిధంగా తప్పుదోవ పట్టిస్తారో చూడండి. To a question as to whether it is a fact that there is large scale mis-appropriation in the purchase of computers for the District Primary Edcuation Programme (DPEP) under Sarva Siksha Abhiyan during 1998-2004; మంత్రిగారి చేత అధికారులు చెప్పించిన సమాధానం 'నో '. ఇందులో గోల్‌మాల్, అవకతవకలు వున్నట్లు మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. కరెంట్ లేని స్కూల్స్‌కు కంప్యూటర్స్ యిచ్చారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రిగారు just like that Cheques were released to the tune of Rs.7.27 crores to MB Foundation under Velugu Project to enrol children through Bridge Courses.

ఉ. 9.30

ఆట్లాగే నందీ ఫౌండేషన్‌కు రూ.2 కోట్ల 4 లక్షలు ఇచ్చారు. ఇన్‌ఫర్మేషను లేదు. ఎకౌంట్సు లేవు. రూ.31 లక్షల 91 వేలు నందీ పౌండేషనుకు మళ్లీ ఇచ్చారు. అట్లాగే 2004 జనవరిలో రూ.2 కోట్ల 60 లక్షలు నందీ ఫౌండేషనుతో ఎంఓఐ అయింది. నేను అనుకున్నాను, ఇంత గందరగోళం, గోల జరిగింది. ఎన్‌రోల్‌మెంటు చేయాలి, క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ చేయాలి అనుకున్నపుడు కనీసం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పర్యటన ఖర్చులు డిపెప్‌లో చేసినవి ఎంత? ఎంత ఖర్చు అయిందో చెప్పమని మంత్రి గారిని కోరుతున్నాను. ఇవన్నీ బయటకు రావాలంటే హౌస్ కమిటీని వేయాలని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, మానిటరింగ్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు అడిగేరు. ఈ రాష్ట్రంలో ఉండే 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు, మండల్ రిసోర్స్ సెంటర్సును కంప్యూటరైజేషన్ చేయడానికి 1998 నుంచి 2005 వరకు వివిధ స్కీముల గురించి, 15,113 కంప్యూటర్సును కొనడం జరిగింది. 6 నుంచి 10 తరగతి వరకూ కంప్యూటర్ విద్యను అందించడానికి, మండల స్థాయిలో అటెండెన్సును మానిటర్ చేయడానికి, డాటా ఎంట్రీ నేర్పించడానికి, డిపెప్ నిధులతో 1,208 కంప్యూటర్సును పాఠశాలలకు, మండల రిసోర్సు సెంటర్సుకు సరఫరా చేయడం జరిగింది. 2003–04 సంవత్సరంలో ప్రతి ఎంఆర్‌సి కి ఒక కంప్యూటరు చొప్పున 556 కంప్యూటర్లను రూ.335 లక్షల ఖర్చుతో కొనుగోలు చేయడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో కొనుగోలు ప్రక్రియ ఎపిటిఎస్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సర్వశిక్షణ అభియాన్ గురించి పాఠశాలల్లో కూడా కంప్యూటర్ విద్యను అందించాలనే ఆలోచనతో టెండర్సును పిలిచి, ఎపిటిఎస్, జిల్లా కొనుగోలు కమిటీల ద్వారా 775 కంప్యూటర్సును కొనుగోలు చేయడం జరిగింది. వివిధ స్కీముల గురించి రాష్ట్రంలో ఉండే పాఠశాలలకు, ఎంఆర్‌సిలకు కొనుగోలు చేసిన కంప్యూటర్ల ద్వారా కంప్యూటరు విద్యను అందించాలని ప్రధాన లక్ష్యంగా భావించడం జరిగింది. 1998 నుంచి 2004 వరకూ పాఠశాలలకు, డైట్ లకు, ఎంఆర్‌సిలకు, సిఆర్‌సి లకు కొనుగోలు చేసిన 15,113 కంప్యూటర్లలో 15,071 పని చేస్తున్నాయి. ఉపాధ్యాయులకు దశల వారీగా శిక్షణ నివ్వడం జరిగింది. ఎంపి ల్యాడ్స్ కింద మహబూబునగరు జిల్లాలో కొనుగోలు చేసిన 42 కంప్యూటర్లు కొన్ని సాంకేతిక కారణాల వల్ల పని చేయడం లేదు. సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారిని, జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటరును ఈ విషయంలో చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింది. వెయ్యి పాఠశాలలకు కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు కింద కంప్యూటర్సును 4 లక్షల మందికి 6 వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ

విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు వారి లబ్ధి కోసం 11,968 కంప్యూటర్సును కొనుగోలు చేసి, పాఠశాలలకు సరఫరా చేయడం జరిగింది. ఇది నిట్, ఆప్టెక్ ఏజెన్సీలు మోడల్ ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాయి.

సభ్యులకు అవకతవకలు జరిగేయని అనుమానాలున్నాయి. అవి కొంత వరకూ వాస్తవమేనని నేను కూడా డైరెక్టర్ జనరల్ ఆడిట్ రిపోర్టు ఆధారం చేసుకుని చెప్పడం జరిగింది. వారు కూడా ఈ విషయాన్ని ఎత్తి చూపేరు. ఒకవేళ సభ్యులు నా సమాధానంతో సంతృప్తి చెందకపోతే నిజానిజాలు తెలుసుకోడానికి మా ప్రభుత్వం వెనుకాడదు. సభ్యులందరికీ పారదర్శకంగా చూపించాలనే ఆశతో ఆలోచిస్తున్నాము. వారు కోరితే హౌస్ కమిటీని వేయడానికి అభ్యంతరం లేదు. తప్పకుండా వేస్తాము.

MR. SPEAKER: House Committee will be constituted. Government has come forward.

## పురపాలక శాఖలో ఉద్యోగుల బదిలి

ప్రశ్న నెం.184(2689)

సర్వశ్రీ కె. కళా వెంకటరావు (ఉణుకూరు), దేవినేని ఉమా మహేశ్వర రావు (నందిగామ), టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్), జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు), డి. రమేష్ (మదనపల్లి)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. మునిసిపల్ పరిపాలన శాఖలోని ఉద్యోగుల బదిలీలు ఇతర పరిపాలన విషయాలలో భారీగా అవినీతి జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

ఆ. అయితే, అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR. SPEAKER: Hereafter single supplementary. I have given the option to you. If you want I will postpone it and bring it back.

శ్రీ కె. కళా వెంకట రావు : అధ్యక్షా, ఇంపార్టెంట్ క్వశ్చను వచ్చినపుడు అన్ఇంపార్టెంట్ క్వశ్చన్సుకి అంటే, ఇందాకా వచ్చిన ప్రశ్న గతం అసెంబ్లీలో వచ్చింది. మమ్మల్ని సింగిల్ సప్లిమెంటరీ అంటే ఎట్లా? మాకు ఇద్దరు ముగ్గురకు ఇవ్వాలి.

MR. SPEAKER : All are important. I am giving opportunity. అన్ని ప్రశ్నలూ ఇంపార్టెంటే. ప్రతి సభ్యుడికి తను వేసిన ప్రశ్న ఇంపార్టెంటే. There is no doubt about it.

శ్రీ కె. కళా వెంకట రావు : అధ్యక్షా, మునిసిపల్ డిపార్టుమెంటులో చాలా అవినీతి జరుగుతోంది. కమిషనర్సు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్సు, ఇంజనీర్లు పదోన్నతుల విషయంలో 4 విధాలుగా తీసుకుంటే, ఈ నాల్గింటిలో ఒక్కొక్క పోస్టింగుకి ఒక్కొక్క పద్ధతి పెట్టారు. నగర శివార్లలో ఉండే 10 మునిసిపాలిటీలలో సెలక్షన్ గ్రేడ్ ఎల్బి నగర్ రూ.15 లక్షలు, గడ్డిఅన్నారం రూ.6 లక్షలు, కుతుబుల్లాపూర్ రూ.13 లక్షలు, ఉప్పల్ రూ.7 లక్షలు, రాజేంద్రనగర్ రూ.7 లక్షలు, శేర్లింగంపల్లి రూ.10 లక్షలు,

కుకట్‌పల్లి రూ.10 లక్షలు, అల్వాల్ రూ.8 లక్షలు, మల్కాజ్‌గిరి రూ.5 లక్షలు ఇలా రేట్లు పెట్టి పదోన్నతులు, ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు. ఇవి డిపార్టుమెంట్ ద్వారా అవుతాయి. అట్లా కాకుండా మునిసిపల్ మినిస్టరు గారి పేరుతో పేషీ నుంచి వచ్చే ఆర్డర్సు ఈ విధమైన రేట్సుతో ఈ కార్యక్రమం జరుగుతోంది. అవినీతి చాలా ఎక్కువగా జరుగుతోంది. ఇలా జరుగుతోందని తెలిశాక ఈ 10 మునిసిపాలిటీలకు సంబంధించిన పదోన్నతుల ఫైల్సును 2 మాసాలు ఆపమని ముఖ్యమంత్రి గారి పేషీ నుంచి హుకుం జారీ చేశారు. ఆ విధంగా 2 మాసాలు ఆపవలసిన పరిస్థితి ఉంటే, విజిలెన్సు కమిషనరు ద్వారా మంత్రి మీద, మంత్రి పేషీ మీద ఎంక్వయిరీ చేయించిన తర్వాత ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని ఒక్కరాత్రి సడెన్‌గా జీవో 1001 ద్వారా మునిసిపల్ కమిషనర్సు పదోన్నతులను సి.ఎం. పేషీ క్లియర్ చేసి, రాత్రి 11 గంటలకు వాళ్లు జాయిన్ అయ్యేలాగా చేశారు. ఈ రూ.10 లక్షలు, 15 లక్షలు, 16 లక్షల కార్యక్రమాన్ని పేషీలో చేసే దానిని ఆపమని చెప్పిన పరిస్థితులలో ముఖ్యమంత్రి పేషీ నుంచి ఆర్డరు వచ్చి 1001 జీవో ద్వారా వాళ్లందరూ జాయిన్ అయ్యారు. ముఖ్యమంత్రి గారి ఇన్‌వాల్వ్‌మెంటు కూడా ఇందులో ఉంది సార్.

మూడవది, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే వత్తిడిని తట్టుకోలేక ...

మిస్టర్ స్పీకర్ : కళా వెంకట్రావు గారూ.

శ్రీ కె. కళా వెంకటరావు : పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూనే, మంత్రి గారు 3 నెలలు పొడిగిస్తే, దానిని ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి అనుమతితో 6 నెలలు కాదు కదా, 2006 జూన్ వరకూ పొడిగించే విధంగా హైదరాబాదు మునిసిపల్ కమిషనరేట్‌లో చేసే కార్యక్రమం గురించి కూడా చెప్పాలి. ఈ విధంగా రెండు నుంచి రెండున్నర సంవత్సరాలు ఒక ఉద్యోగిని పొడిగించవలసిన పరిస్థితి, అది కూడా మంత్రి గారు కాదంటే, చేయాల్సిన పరిస్థితిని ముఖ్యమంత్రి గారు చేశారు. అందువల్ల ఈ రూ.10 లక్షలు, 15 లక్షలు, 6 లక్షలు అనే ఈ రేట్ల విషయం ప్రభుత్వం జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, కొన్ని డిపార్టుమెంట్సు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు అబెయెన్సులో పెట్టిన మాట వాస్తవమే. దానిలో దురుద్దేశం ఉందని ఎట్లా అనుకోవాలి? కళా వెంకటరావు గారు బాధ్యత కలిగిన మంత్రిగా పని చేశారు. ఇది ప్రాక్టీస్. ట్రాన్స్‌ఫర్స్ విషయంలో this is common practice in every government. లాంగ్‌స్టాండింగ్ అని, హెల్త్ గ్రౌండ్సు అని, స్పౌస్ కేస్ అని అనేక రకాల అభ్యర్థనలు వచ్చి కొన్ని ట్రాన్స్‌ఫర్స్ జరిగిన మాట వాస్తవమే. ఇది ముఖ్యమంత్రి గారు డబ్బులు తీసుకున్నారని, ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని అర్థం లేని, ఆధారం లేని విమర్శలు చేయడం బాధ్యత కలిగిన గౌరవ సభ్యులకు సమంజసం కాదు. ఒక ఉన్నతమైన భావాలతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి గారి మీద ఆపాదించడం సమంజసం కాదు. రూ.12 లక్షలు, 20 లక్షలు, 30 లక్షలు అని కాదు.

ఉ 9 . 40

ఎవరు ఎవరికి ఇచ్చారు ? ఎవరు పుచ్చుకున్నారు ? ఇది స్పెసిఫిక్‌గా మీరు ఎలిగేషన్ ప్రూవ్ చేస్తే నాతో సహా తప్పకుండా పనిష్‌మెంట్‌కు ప్రిపేర్ అవుతాను . మునిసిపల్ కమీషనర్ గారు రు 10 లక్షలు, రు . 20 లక్షలు ఇచ్చారని వేగ్‌గా చౌకబారు జవాబు చెప్పడం గౌరవసభ్యులకు ధర్మం కాదు . స్పెసిఫిక్‌గా చెప్పమనండి . తప్పకుండా రికార్డులు తెప్పించుకుని బాధ్యులైన వారిని నాతో సహా చర్య తీసుకోవచ్చని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

శ్రీ కె కళా వెంకట రావు : అధ్యక్షా, ' నేను మంత్రిగా వున్నాను, నా బంధువులను శాఖలోకి తెచ్చుకోవడం తప్పా ? ఆబ్లిగేషన్స్ ఉండవా ? మా వాళ్లు ఎవరయినా సంతోషంగా ఇస్తే మేము పుచ్చుకుంటాము ' అని టివి ఇంటర్వ్యూ వచ్చింది .

దీనిని ప్రత్యేకంగా స్పెసిఫిక్‌గా చెప్పాల్సిన అవసరం లేదు . ఇవన్నీ తెలుసుకున్నపుడు, ముఖ్యమంత్రిగారి పేషీ నుండి 2 మాసాలు ఆపమని హుకుం ఏదయితే ఇచ్చారో ఆ జివో 1001 ద్వారా ఇవన్నీ జరిగాయి . ఈ పేషీ మీద ఆ పేషీ మీద అనుమానాలు ఉన్నాయి, దానిమీద జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి . లేకపోత హౌస్‌కమిటీ వేయండి . ముఖ్యమంత్రిగారి పేషీ నుండి ఈ విధంగా వచ్చింది, మంత్రిగారు 4 మాసాలు పొడిగిస్తే, ఇంకొక రెండున్నర సంవత్సరాలు జూన్ 6 వరకు పొడిగించారు . దీనిపై జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని తమద్వారా కోరుతున్నాము .

మిస్టర్ స్పీకర్ ః జుడీషియర్ ఎంక్వయిరీ ఏ విషయం మీద చెప్పండి ?

శ్రీ కె కళా వెంకట రావు ః సార్, మొత్తం ట్రాన్స్‌ఫర్స్ మీద వేయాలని . పిడిలకు ఇచ్చిన పదోన్నతుల మీద వేయాలి . ఇవన్నీ నిరూపించాలి . ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీ వేయాలి లేకపోతే జుడీషియల్ ఎంక్వయిరీ దీనిమీద జరిపించాలి .

శ్రీ కోనేరు రంగారావు ః ఏదో పేపర్లో నేనేదో చెబితే, చౌకబారు ప్రకటన చూచి చెప్పడం కాదు . గౌరవసభ్యులకు మనవిచేసేది మీరు స్పెసిఫిక్‌గా చెప్పండి . పేపర్లో వచ్చంది, మాకు తెలిసింది అని చెప్పడం కాదు, స్పెసిఫిక్‌గా ఫలానావారు ఫలానావారి దగ్గర డబ్బులు తీసుకున్నారు అని ఏమన్నా ఎలిగేషన్స్ ఉంటే చెప్పండి సంబంధం లేని ముఖ్యమంత్రిగారిని దీంట్లో విమర్శించడం సమంజసం కాదు . మేము చేసినపుడు ఏదన్నా అనుమానాలు ఉన్నాయని అనుకున్నపుడు ఆ పేపర్లు ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకుని పరిశీలించడం జరుగుతుంది . ఇదే కాదు . కొన్ని డిపార్ట్‌మెంట్స్ విషయంలో ఆ విధంగా ఆలోచన చేశారు . దీనిని పరిశీలించిన తరువాత వారే రిలీజ్ చేయమని చెప్పి చేయడం జరిగింది . మీరు చెప్పేది స్పెసిఫిక్‌గా చెప్పండి . హౌస్‌కమిటీ, జుడీషియల్ ఎంక్వయిరీ అని అర్థం ఆధారం లేకుండా విమర్శించడం కాదు . ఆధారం మీదగ్గర వుంటే చూపించండి . తప్పకుండా ఏ ఎంక్వయిరీ అయనా నేను సిద్ధంగా ఉన్నాను .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః స్పెసిఫిక్‌గా ఏమన్నా ఉంటే ఎంక్వయిరీ చేయిస్తానని అన్నారు . ఆ విధంగా ఉంటే చెప్పండి . ద గవర్నమెంట్ .........

శ్రీ కె కళా వెంకట రావు ః సార్, మీకు పంపుతున్నాను . ' ఆ మాత్రం చేసుకునే హక్కు నాకు లేదా ? మా వాళ్లు 10 సంవత్సరాల నుండి సఫర్ అవుతున్నారు . సంతోషంగా ఇస్తే మావాళ్లు తీసుకుంటారు . చేయి తడవలేదా, ఫైలు గోవిందా , బదిలీల బాస్ ఎంఎల్‌ఏ, బదిలీలపై విజిలెన్స్ కొరడా, హౌస్‌కు గండికొడుతున్నారు . వీళ్లంతా అదే బాపతు, ఆ పోస్టు బంగారుబాతు ' ఇలా పేపర్లలో వచ్చిన వాటిపై ప్రభుత్వం సరైన ఎంక్వయిరీ వేయాలి . 10 మునిసిపాలిటీలలో జరిగింది .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, కళా వెంకట రావు ఏదో పెద్దమనిషి అనే ఫీలింగ్ ఇంతకుముందు నాకుండేది . సీనియర్ శాసనసభ్యుడివి, ప్రతిపక్షంలో వున్నావు, మునిసిపల్ శాఖ మంత్రిగా పనిచేశావు . ఇంతకుముందు మునిసిపల్ శాఖలో ఇటువంటి కార్యక్రమాలు అన్నీ చేసిన విషయం గుర్తుకు వచ్చి అందరూ అదే పని చేస్తారని అనుకుంటారు . ఏమిటండీ ? ఇంత వయసు వచ్చింది, ఇన్నిసార్లు శాసనసభకు ఎన్నికయ్యావు, కేవలం పేపర్లో ఏదో గాలి కబుర్లు రాయించుకుని ఆ గాలికబుర్లు మళ్లీ ఇక్కడ చదివి, ఎంక్వయిరీ చేయించండి అంటే, మీ ఇష్టం వచ్చినట్లుగా,

ఫలానావాడు ఫలానావాడికి ఇచ్చారు అని స్పెసిఫిక్‌గా చెబితే ఎంక్వయిరీ చేయిస్తాము అని ఇంతకుముందే మంత్రిగారు అంటే అంతకంటే ఏమి కావాలి ? కేవలం గాలి పోగుచేసుకునే కార్యక్రమం ఇది . కళా వెంకట రావూ, ఇది పద్ధతి కాదయ్యా . నువ్వు పెద్దమనిషి అనుకున్నాను . ఇంత అన్యాయంగా దిగజారి పోయి, ఎందుకయ్యా అంతబాధ ? ప్రతిదానికి మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి సంబంధం ఉంది, మేము తీసుకున్నాము ఎందుకయ్యా ఈ పనికిమాలిన మాటలు మాట్లాడుతారు ? చాలా తప్పు . ప్రత్యేకంగా కొన్ని పత్రికలలో కావాలని ఎందుకు రాయిస్తారనే విషయం గురించి, ఆ పత్రిక వెనుక ఎవరు ఉన్నారనే విషయం, తెలుసు . అటువంటి పత్రికలలో వచ్చింది, అది పట్టుకుని గాలి పోగుచేసుకుని ఇక్కడ వచ్చి వూరికే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదు . ఈ హౌస్‌లో కొంత డిగ్నిటీ డికోరం మెయిన్‌టెయిన్ చేద్దాము . స్పెసిఫిక్‌గా ఉంటే ఫలానావాడు, ఫలానావాడికి ఇచ్చాడని చెప్పండి . మేము వెంటనే ఎంక్వయిరీ చేయిస్తాము . పేపర్లో వచ్చిందని చెప్పి దయచేసి సభాసమయం దుర్వినియోగం చేసే కార్యక్రమం చేయవద్దు . డెమొక్రసీ పట్ల ప్రజలకు నమ్మకం ఉండాలి . నమ్మకం పోయే అవకాశం ఎందుకు చేస్తారు ? ఫలానా విషయం స్పెసిఫిక్‌గా ఉంటే చెప్పమని ఒకటికి రెండుసార్లు చెప్పాము . మళ్లీ మళ్లీ అదే మాట్లాడారు . మీరు మంత్రిగా వున్నపుడు ఇదే కార్యక్రమాలు చేశారా ? మీరు చేసిన కార్యక్రమాలు అందరూ చేస్తారని అనుకుంటున్నారా ? చాలా తప్పు . పద్ధతి నేర్చుకోండి . ఈ విధమైన పద్ధతిలో స్పెసిఫిక్‌గా ఎలిగేషన్ లేకుండా అడ్డగోలుగా మాట్లాడడం మంచిది కాదని మనవి చేస్తున్నాను .

MR. SPEAKER: If anything specific is there the Government is willing to come forward.

శ్రీ కె కళా వెంకట రావు : అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారికి తెలుసు . ప్రజలందరికీ తెలుసు . సీనియర్ శాసనసభ్యునిగా , ఎంపిగా, మినిస్టరుగా అన్నీ తెలుసని వారే చెప్పారు . ప్రశ్న వచ్చినపుడు , ప్రభుత్వం మీద ఎలిగేషన్ చేసేప్పుడు దానికి జవాబు చెప్పాలి తప్ప అవతల వ్యక్తి మీద పర్సనల్‌గా పోయి , ఇందులో ముఖ్యమంత్రిగారు అన్‌వాల్వ్ కావడం తప్పు . తమద్వారా దానికి నా నిరసన తెలియజేస్తున్నాను . నేను గతం గురించి మాట్లడకూడదు అనుకున్నాను . గౌరవంగా ఉండదు అనుకున్నాను . విజయభాస్కర రెడ్డిగారు ఉన్నపుడు 1989 నుండి 94 వరకు జరిగిన ప్రభుత్వంలో అదే శాఖలో అప్పుడు ఎంక్వయిరీ వేశారా లేదా ? నేను రెస్పెక్ట్‌తో చెప్పలేదు . ముఖ్యమంత్రి ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి చెప్పవలసి వస్తున్నది . 4, 5 సంవత్సరాలలో ఇదే శాఖలో, ఇదే మంత్రిగారిపైన ముఖ్యమంత్రిగారు డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ చేయించారు . అప్పుడు జరిగిన విషయాలకు ఎంక్వయిరీ వేయించక తప్పలేదు . అవినీతి ప్రభుత్వంలో జరుగుతోందని నిన్న మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు . ఆ విషయం పత్రికలలో వచ్చింది, టివిలో వచ్చింది . వీడియో క్లిప్పింగ్స్‌లో వచ్చింది . వాళ్ల పేపర్ ఆంధ్రప్రభలో ఉంది . చూడండి . క్లీన్ చేసుకోండి గానీ మాట్లాడే వాళ్ల మీద దుమ్మెత్తి పోయడం పద్ధతి కాదు .

MR. SPEAKER: The Government is very clear. If you have any specific complaint they are willing to go in for enquiry but not based on paper cuttings.
ఉ.9.50

శ్రీ కె.కళావెంకట్రావు : అధ్యక్షా, నేను స్పెసిఫిక్ గానే అడుగుతున్నాను. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు చుట్టు ప్రక్కల 9 మునిసిపాలిటీలు వున్నాయి. ఆ మునిసిపాలిటీలలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్‌ను, మునిసిపల్ కమీషనర్స్‌ను ఇప్పుడు నేను చెప్పిన రేట్లతో ట్రాన్స్‌ఫర్ చేసిన మాట వాస్తవం. ఆ విషయం మీద ముఖ్యమంత్రి గారిని ఎంక్వైరీ చేయమనండి. ముఖ్యమంత్రి గారి పేషీ నుంచి 10010 నుంచి వచ్చి న ఆదేశాల వల్ల జి.ఒ.. ఇంప్లిమెంటేషన్ జరిగింది. రాత్రికి రాత్రే మార్పులు, చేర్పులూ

జరిగాయి. ఆ రెండు విషయాల మీదా ఎంక్వైరీ చేయించమనండి. ఈ రేట్లకు సంబంధించి వీడియో క్లిప్పింగ్స్ కూడా వున్నాయి. వాటిని తమరు చూసి ఎంక్వైరీ చేయించమని ప్రభుత్వాన్ని ఆదేశించమని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, పదే పదే రాత్రిళ్లు ఆర్డర్లు ఇచ్చారని అంటున్నారు. పరిపాలనలో పగలు ఆదేశాలు ఇవ్వడం, రాత్రి సంతకాలు పెట్టడం మనకేమీ కొత్త కాదు. తెల్లవారు జామున 2.30 గంటలకు, 3.00 గంటలకూ ఆఫీసర్లను నిద్ర లేపి, పిలిపించి సమావేశాలు నిర్వహించిన విషయం మరచిపోతే ఎట్లా ? అవన్నీ పరిపాలనలో భాగమే అనుకున్నాము. వెంకట్రావు గారు ఒక మాట అన్నారు. గతంలో రంగారావు గారు పురపాలక శాఖను డీల్ చేసినపుడు వారి మీద ఎంక్వైరీ వేసారా లేదా అన్నారు. నేను రికార్డులు స్ట్రెయిట్ చేయడానికి చెబుతున్నాను.

విజయవాడలో ఒక బిల్డింగ్‌కు అనుచితంగా పర్మిషన్ ఇచ్చారనే మాట వస్తే, వారు రాజీనామా చేసి, ఆ పైన జుడిషియల్ ఎంక్వైరీ వేయమని కోరి, జుడిషియల్ ఎంక్వైరీలో నిర్దోషి, ఆయన తప్పేమీ లేదని తేలిన తరువాతనే వారిని మళ్లీ మంత్రి వర్గంలోకి తీసుకున్నాము. మీ కాలంలో మీకు రాజీనామాలు, జుడిషియల్ ఎంక్వైరీలు కనీసం మీరు ఊహించేది కూడా కాదు, మీరు అంత త్యాగం చేస్తారని నేను అనుకోను. కాని మీ 9 సంవత్సరాల పరిపాలనా కాలంలో వందల కొలదీ ఆరోపణలు వస్తే కనీసం ఒక్క ఆరోపణ మీదనైనా మేము విచారణకు సిద్ధము, సి.బి.ఐ.తో ఎంక్వైరీకి అంగీకరిస్తున్నాము, జుడిషియల్ ఎంక్వైరీకి అంగీకరిస్తున్నామని చెప్పిన ఉదంతం ఒక్కటైనా వుంటే చెప్పండి వెంకట్రావు గారూ. మీ తొమ్మిదేళ్ల కాలంలో ఏవేవేమన్నా దులుపుకుని వెళ్లిపోయి, ఈవాళ బయట కూర్చుని వేదాంతం మాట్లాడుతున్నారు.

ఈ శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాని, మరొక సమయంలో కాని, ఒక బాధ్యత కలిగిన శాసన సభ్యులుగా, అనుభవజ్ఞులైన వారిగా ముఖ్యమంత్రి గారికి ఇందులో ఇన్‌వాల్వ్‌మెంట్ వుందని ఆరోపణ చేసేటపుడు సంప్రదాయం ఏమిటో తమరే చెప్పండి. పేపర్లలోని వార్తలను ఆధారంగా చేసుకుని ఆరోపణలు చేయకూడదనే సాంప్రదాయం మనకు తెలుసు. లేదూ, మీకు అంత స్పెసిఫిక్ సమాచారం వుంటే, దానిని దాచిపెట్టమని చెప్పడానికి మేము తయారుగా లేము. స్పీకరు గారి ద్వారా నోటీసు ఇచ్చి, ఫలానా క్వశ్చన్‌లో ముఖ్యమంత్రి గారి పైన కాని, లేక మంత్రి గారి పైన గాని, నేరుగా అవినీతి ఆరోపణలు చేయబోతున్నానని చెప్పి చేయడం సాంప్రదాయ బద్ధంగా వుంటుంది కాని ప్రశ్నోత్తరాల సమయంలో నేరుగా లేచి ఇందులో ముఖ్యమంత్రి గారికి సంబంధం వుంది, మంత్రి గారికి సంబంధం వుంది అంటే ఎట్లా ?

ఏదో రేట్లు కూడా చదివినట్లుగా వుంది. బహుశా ఆ రేట్లు ఇటీవలి రేట్లో, లేక పాత రేట్లో మనకు తెలియదు కాబట్టి ఇది పద్ధతి కాదు. అంతే కాదు, మరొక మాట కూడా మనవి చేస్తున్నాను. సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి 1989 వరకూ పరిపాలన చేసిన కాలంలో ఎటువంటి అప్లికేషనూ లేకుండా చెక్కులు ఇచ్చి, మళ్లీ విత్‌డ్రా చేసుకుని, కాగితాలు చూడడం ప్రారంభించేసరికి చెక్కులు తీసుకొచ్చి ఎవరు ఇచ్చారో కూడా తెలియకుండా లక్షలకు లక్షలు ఇచ్చిన ఉదంతం ఎవరూ మరచిపోవద్దనే మాటను మనవి చేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, చెన్నారెడ్డి గారి టైమ్‌లో ఒక ఎలిగేషన్ వచ్చింది పేపర్లో. అంతే, నేను ఇమ్మీడియట్‌గా రాజీనామా తీసుకెళ్లి ముఖ్యమంత్రి గారికి ఇచ్చేసాను, ఇందాక గౌరవ మంత్రి రోశయ్య గారు చెప్పినట్లుగా. ఆయన కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ క్రింద ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయించారు. ఆ ఎంక్వైరీ చేసిన తరువాత ' నీమీద చేసిన ఆరోపణలలో ఒక్క పర్సెంట్ కూడా నిజం లేదు, నీ రాజీనామాను విత్‌డ్రా చేసుకో ' అని చెప్పారు.

ఆ రోజులలో చెన్నారెడ్డి గారు నాతో ఉపన్యాసాలు చెప్పించడం అదీ జరిగేది. అప్పుడు నేను చెప్పాను. ‘ అయ్యా, మీరు నా మీద అభిమానంతో ఇట్లా అంటున్నారు కాని, నా మీద ఎలిగేషన్ వచ్చింది కనుక మీరు ఎంక్వైరీ వేసారు, అందులో నిర్దోషినని తెలిసింది కనుక మీరు నా రాజీనామాను విత్‌డ్రా చేసుకోమంటున్నారు, నేను మంత్రి వర్గంలో చేరి మాట్లాడుతూ వుంటే, వీడేదో పెద్ద నీతిమంతుడుగా మాట్లాడుతున్నాడని అంటారు, అందువల్ల మీరు జుడిషియల్ ఎంక్వైరీ వేయండి, ఎంక్వైరీలో రుజువు కాకపోతే మీరు నన్ను మళ్లీ క్యాబినెట్‌లోకి తీసుకోండి '' అని నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆయన 15, 20 రోజులు నా రాజీనామాను ఆమోదించకుండా '' రంగారావూ నువ్వు రాజీనామాను ఉపసంహరించుకో '' అని 2, 3 సార్లు అడగడం జరిగింది, నేను రెఫ్యూజ్ చేసాను.

అప్పుడు సిటింగ్ జడ్జ్‌తో ఎంక్వైరీ వేసారు. ఆ ఎలిగేషన్ చేసినాయన చాలా పెద్ద మనిషి. ఆయన కోర్టుకే రాలేదు. అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు, నా మీద రుజువు చేయడానికి. నేను ఒక ఉన్నతమైన భావాలతో, నీతిగా, నిజాయతీగా బ్రతికాను, బ్రతుకుతున్నాను. మా నేటివ్ ప్లేస్‌లోని హరిజనవాడలో తప్ప నాకు ఇల్లు కాని వాకిలి కాని ఈ భారత దేశంలో ఎక్కడా లేదు. నేను ఇప్పటికీ నీతిగా వుండాలనే అభిప్రాయంతోనే వున్నాను. వెంకట్రావు గారి మీద నాకు చాలా మంచి అభిప్రాయమే వుంది. పాపం, ఆయన చాలా చక్కగా, డిసిప్లయిన్డ్‌గా అసెంబ్లీలో కూర్చుంటారు. ఆయన నాకు అంతకు ముందు కూడా తెలుసు.

కాని ఒక అర్థమూ, ఆధారమూ లేని ఆరోపణలు చేసి, ఒక మనిషి క్యారక్టర్ పైన ఈ విధమైన దాడి చేయడం సమంజసం కాదు. నేను ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా అదే విధంగా బ్రతకాలనే ఉద్దేశ్యంతో వున్నాను. మీరు ఏదైనా చెప్పండి, నాకు అభ్యంతరం లేదు. మీరు స్పెసిఫిక్‌గా చెప్పండి, నేను ఏ ఎంక్వైరీకైనా సిద్ధమే. మీరు నిజంగా రుజువు చేస్తే, నేను ఇక్కడికిక్కడే రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోతాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: The matter is closed. It is a single supplementary. The issue is closed. I am sorry.

శ్రీ వై.రామకృష్ణుడు : సర్, లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్ గారు మాట్లాడారు. ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆయన మా మీద తిరిగి ఎలిగేషన్ పెట్టినపుడు మేము చెప్పాలి కదా.

MR.SPEAKER: If you want to protest, you may do so. The Legislative Affairs Minister gets up to assist the Chair. హౌజ్‌కు అసిస్ట్ చేయడం వారి బాధ్యత. He has to do it. I am sorry.

( తిరిగి అంతరాయం )

## కొత్త విధానం క్రింద రోడ్ల నిర్వహణ

ప్రశ్న నెం.185(2796)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రోడ్ల నాణ్యతను, సక్రమ నిర్వహణ కోసం ఒక కొత్త రోడ్డు విధానాన్ని అమలు పరచాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం నిజమేనా ?

ఆ) రోడ్డు సంరక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకొచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా ?

ఇ) అయితే ఆ వివరాలు ఏమిటి ?

**రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి ( శ్రీ జక్కంపూడి రామమోహన రావు ):**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) ఈ విషయం ప్రాథమిక చర్చలలో వున్నది. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన రోడ్లను సంరక్షించడానికి ఒక చట్టాన్ని రూపొందించే నిమిత్తం అవసరమైన చర్యను తీసుకోవడం జరుగుతున్నది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః నమస్కారం అధ్యక్షా. మన రోడ్లపైన అక్కడక్కడ చూస్తూ వుంటాము.

( తిరిగి అంతరాయం )

MR.SPEAKER: It is not proper. I called Challa Ramakrishna Reddy Garu. Please take your seats. Minister for Legislative Affairs gets up to assist the Chair. That is the practice. Allegations were made. He set the record straight.

( తిరిగి అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిస్టర్ గారు హౌజ్‌ను సవ్యంగా నడిపించడానికి మీకు సహకరించినా, ఈ హౌజ్‌కు సహకరించినా మాకేమీ అభ్యంతరం లేదు. కాని వారు మాట్లాడుతూ ఏమి చెప్పారంటే, అనేక రకాలైన విషయాలను చెప్పారు. ఈ రేట్లు పాతవా, కొత్తవా అనే మాట చెప్పారు. మేము అనేది, అవి 1989–94 రేట్లని అంటున్నాము. ఆ రేట్లు ఇప్పుడు మళ్లీ రెపీట్ అయ్యాయని అంటున్నాము.

( మైక్ కట్ చేయబడింది )

ఉ.10.00

( అంతరాయం )

SRI Y.RAMAKRISHNUDU: We are not making any allegations. We are very clear. మేము జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయమంటున్నాము. మేము ఎలిగేషన్ చేయడం లేదు.

( శ్రీ పి. శశిధర్ రెడ్డి నుండి తీవ్ర అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ ః మీరు మాట్లాడేటప్పుడు వారు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు, వారు మాట్లాడేటప్పుడు మీరు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః నోటీసు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. మేము ఇవ్వకపోవడంలో చాలా క్లియర్‌గా ఉన్నాము. ఇది ఎలిగేషన్ కాదు. మినిస్టర్‌గారు టి.విలో, పత్రికలలో ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూస్ బేస్ చేసుకొని జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయమంటున్నాము.

( అంతరాయం )

MR. SPEAKER: The matter is closed. The Government said that on any specific instance, they would have an enquiry. The matter is closed. Please take your seats. Let us leave it here.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః మనం రోడ్ల మీద అక్కడ చూస్తూనే ఉంటాము. రోడ్స్ ఆర్ ఇండికేషన్ ఆఫ్ సివిలైజేషన్అని, ఇంటి పరిశుభ్రతను బట్టి ఇంటి యజమాని ఎలా ఉంటారో తెలుస్తుంది. అలాంటిది నా మొదటి ప్రశ్న రోడ్ల నాణ్యత సమగ్ర నిర్వహణ కోసం ఒక కొత్త రోడ్డు విధానాన్ని అమలుపరచాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా అంటే మంత్రిగారు అవునండిఅని అన్నారు. ఆ కొత్త రోడ్ల విధానం ఏమిటని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావుః ఎడ్యుకేషన్ పాలసీ, ఐటి పాలసీ, హెల్త్ పాలసీ లాంటివి, ఉన్నట్లే, రోడ్ సిస్టంలో ఒక కొత్త పాలసీ తీసుకురావాలని ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఉద్దేశ్యం. రహదారుల మరమ్మత్తు విషయంలో పార్టీలు మారడంవల్ల ఇంట్రెస్ట్‌లు మారుతున్నాయి. రిపేరు విషయంలో రాజకీయాలు వచ్చి పార్టీవారు, ఎవరు అధికారంలో ఉంటే, ఆ రోడ్డు వాడుకుంటారు. ఆ పద్ధతిలో నెగ్లెక్ట్ చేస్తున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల ప్రత్యేక పాలసీ తయారుచేసి, ప్రతీ రోడ్డుకు కంపల్‌సరీ మెయిన్‌టెనెన్స్ పద్ధతిలో పాలసీ రూపొందించి చట్టం రూపొందించాలని కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఎంక్రోచ్‌మెంట్ విషయంలో కొంత స్ట్రిక్ట్‌గా వ్యవహరించకపోతే రోడ్లు కుదించుకుపోయి పబ్లిక్ ఇబ్బంది పడుతున్నారు. క్వాలిటి విషయంలో విధిగా ఉన్న క్వాలిటి కంట్రోల్ అడ్వైజర్ టు గవర్నమెంట్ కానీ, పరిరక్షణ కోసం డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయో, ఎన్ని రోజులకు తనిఖీ చేయాలనేది నిర్ణయాలు తీసుకోవడం కోసం ఈ పాలసీ రూపొందించడం జరిగింది. రహదారుల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం కోసం, ప్రైవేట్ భాగస్వామ్యాలను పెంపొందించడం కోసం , టాటా, రిలయన్స్ లాంటి వారు సరైన అనుమతి లేకుండా రోడ్స్ డిపార్ట్‌మెంట్‌కి ఏ విధమైన కాంపెన్‌సేషన్ చెల్లించకుండా కేవలం నామమాత్రం కాంపెన్‌సేషన్ ఇచ్చి రోడ్డు దుర్వినియోగం చేయడం, పాడు చేయడం జరుగుతోంది. కాబట్టి కొత్త నిర్ణయాలతో పటిష్టంగా రోడ్ల సేఫ్టీ కోసం ఈ పాలసీని రూపొందించడం జరిగింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః గౌరవ మంత్రిగారు చెప్పింది విన్నాను. స్పెసిఫిక్‌గా కొత్త విధానం ఏమిటని అడిగాను. విధానం అంటే విషయాలు ఏమని చెప్పకుండా జనరలైజ్ చేసి చెప్పారు. వారి ఇష్టం రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో క్వాలిటి కంట్రోల్ ఉంది. అదే వింటూ ఉంటాము. క్వాలిటీ కంట్రోల్, క్వాలిటి కంట్రోల్‌అని పదే పదే వింటూ ఉంటాము. రోడ్స్ రీసర్చ్, రోడ్స్ సేఫ్టీ, ట్రాఫిక్ ఇంజనీరింగ్ విభాగాలు ఈ క్వాలిటి కంట్రోల్ తోబాటు వీరి డిపార్ట్‌మెంట్ ఏమైనా అమలు చేస్తుందా? అవి ఎఫెక్టివ్‌గా పని చేస్తాయా? బిల్డ్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ బి.ఓ.టి ఉంది. కొత్త రేట్లు వేయడం, కొత్త వంతెనలు నిర్మాణం మొదలైనవి దీని క్రిందకు తీసుకువచ్చారు. అలాంటి విధానం ఏ రోడ్ల మీద అమలు పరుస్తున్నారు. ఈ బి.ఓ.టి, అమలు పరుస్తున్నారు, అది ప్రయాణికులకు పెను భారమయిన మాట వాస్తవం కాదా? అది ప్రయాణీకులకు అసౌకర్యంగా ఉందనేది వాస్తవం కాదా?

దీనితోబాటు ప్రజెంట్ రోడ్లకు ఎం.ఓ.టి., మెయిన్‌టైన్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఉంది. బి.ఓ.టి కొత్తగా నిర్మాణం అయ్యేనాటికి ఉంది. ఈ విధానం వల్ల ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారా? దీని వల్ల ప్రయాణీకులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. మొదట ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ బి.ఓ.టి., ఎం.ఓ.టిని రద్దు చేస్తున్నామంటే, ప్రజలయొక్క నిరసనల మధ్య రద్దు చేస్తున్నామన్నారు. తిరిగి ప్రవేశపెట్టడం ఎంతవరకూ సమంజసమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో కొన్ని రోడ్లు ఉన్నాయి. అవి ఎన్ని రకాలు ఉన్నాయో, వాటి లెంగ్త్ ఏమిటి? ఇది మెయిన్ క్వశ్చన్‌కి సబ్సిడీ క్వశ్చన్. మొత్తం మన రాష్ట్ర పరిధిలో ఆర్ అండ్ బి రోడ్ల లెంగ్త్ ఏమిటి? సింగిల్ లేన్, ఇంటర్మీడియట్ లేన్, డబుల్ లేన్ వీటి విడ్త్ ఏమిటి? ఎక్కడెక్కడ వేస్తారు, ఎక్కడ అమలు చేస్తున్నారు?

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: షుమారుగా 65,000 కి.మీ రోడ్లు ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్నాయి. వారు చెప్పిన బి.ఓ.టి సిస్టం ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కొత్త బడ్జెట్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేయడం కోసం కనీసం 20 శాతం డబ్బు వారు భరించడం కోసం రు.10,000 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సిస్టంలో బి.ఓ.టిలో చాలా ప్రాంతాలలో చాలా రోడ్ల నిర్మాణం జరుగుతోంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచుకోవలసిన ఆవశ్యకత ఉంది. రహదారులు బాగా ఉంటేనే రవాణా సౌకర్యం బాగుంటాయని అన్ని ప్రభుత్వాలు నమ్మిన సిద్ధాంతం. భవిష్యత్తులో రోడ్లకు సంబంధించి డిమాండ్స్‌లో పూర్తి వివరాలు తెలియచేస్తాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: వారు రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మినిస్టర్. నేను లే మ్యాన్‌ని. నేను స్పెసిఫిక్‌గా అడిగాను. బి.ఓ.టి విధానంలో ఏదయితే స్ట్రక్చర్‌కానీ, ఒక బ్రిడ్జ్‌కానీ, రోడ్డుకానీ నిర్మించి ఉంటే, ఆ రోడ్డు మీద ప్రయాణీకులు పోవడానికి అసౌకర్యం ఉందని డిపార్ట్‌మెంట్ ఫీల్ అవుతుందా, లేదా? అలా అయితే ఫీలయితే ఎందుకు అసౌకర్యం కలుగుతుంది. తిరిగి ప్రవేశపెడుతున్నారా? ఎం.ఓ.టి వచ్చింది. మెయిన్‌టైన్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఇది కూడా వచ్చింది.

మిస్టర్ స్పీకర్: ఇది పాలసీ రిలేటెడ్ ఇష్యూ. కాబట్టి డిమాండ్స్‌లో టేకప్ చేయాలన్నారు.

శ్రీ జక్కంపూడి రాంమోహనరావు: ప్రాక్టికల్ అబ్జర్వేషన్ చేస్తూ ఉంటే, తెలిసిందేమిటంటే, బి.ఓ.టిలో ఈ బ్రిడ్జ్ లేదా రోడ్లు నిర్మించండని ముందు రిప్రజెంటేషన్స్ అందాయి. నిర్మించిన తరువాత టోల్ టాక్స్ వసూలు చేసేప్పుడు ఇటువంటి కామెంట్స్ వస్తున్నాయి. ఉన్న నిధులు సరిపోని పరిస్థితిలో కొన్ని చోట్ల బి.ఓ.టి అమలుపరచే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.
ఉ.10.10

తప్పనటువంటి పరిస్థితి. ఎందుకంటే, ఈ సిస్టిం పూర్తిగా రద్దు చేస్తామంటే,రద్దు చేద్దాము. మన ప్రజాప్రతినిధులే మళ్లీ కావాలని చెప్పి బి.ఓ.టి. పెట్టించండి, ఈ బ్రిడ్జీ వేయించండి, ఆ రోడ్డు వేయించండని ప్రతిపాదనలు చేస్తుంటారు.

శ్రీ సిహెచ్. రామకృష్ణారెడ్డి :– సరైన ప్రశ్న అడిగాను. సరైన సమాధానం ఇప్పించండి.

## గుంటూరు జిల్లాలో దేవాలయ భూముల ఆక్రమణ

ప్రశ్న నెం.187(2364)

Sri K.Murali Mohan (Etcherla)- Will the Minister for Endowments be pleased to state:

a) whether the Vigilance and Enforcement Wing has submitted any report on the encroachment of properties and lands belonging to temples in several areas in Guntur District;

b) whether the Government are aware that Yedavalli family has donated 14,345 square yards of land for choultry in Kothapeta area of Guntur District and also some lands for the maintenance of the choultry in 1959;

c) whether it has been brought to the notice of the Government that the trust board has constructed Cinema theatres in 2,600 square yards of choultry land and lease it out; and

d) if so, the steps taken by the Government to take possession of the said land?

**MINISTER FOR ENDOWMENTS, (SRI M.SATHYANARAYANA RAO):**

a) Yes Sir.

The Vigilance & Enforcement Wing has enquired in respect of 8 institutions/ temples in Guntur District and communicated their enquiry report in respect of the following institutions to the Commissioner of Endowments, A.P., Hyderabad.

1. Sri Amareswara Swamy Temple, Amaravathi (V&M), Guntur Dist.
2. Sri Sadavarthi Choultry, Amaravathi (V&M), Guntur Dist.
3. Sri Yadavalli vari Choultry, Kothapet, Guntur Town.
4. Sri Tsunduru Venkataratnam Choultry, Sambasivapet, Guntur Town.
5. Sri Kasivisweswara Swamy Temple, Gundemeda (V), Tadepalli (M).

b) Yes Sir.

Sri Yadavalli Vari Family has donated an extent of 14,345 square yards of land in T.S.No.542 & 541 of Old Ward No.5, Block No.6 in Kothapet, Main Road, Guntur Town.

Added to this, Late Raja Manuri Narayanam Garu also endowed landed property of Ac.79.55 cts. in two villages namely Kantheru Village of Tadikonda Mandal and Chamallamudi Village of Vatticherukuru Mandal.

c) Yes Sir.

During the tenure of the hereditary trustees, Choultry site measuring an extent of 2,600 square yards was leased out by the hereditary trustees to one Sri Tharigopula Butchi Ramaiah for a period of 25 years from 08.08.1959 to 07.08.1984 on a monthly rent of Rs.260/- on a condition to construct the Cinema Theatres by the lessees themselves with their own expenditure. The said lease period was extended for another period of 25 years, i.e. from 08.08.1984 to 07.08.2009 on a monthly rent of Rs.3200/-.

d) Action is being taken for taking over the possession of the land by following the procedure laid down under Act 30/1987.

శ్రీ కె. మురళీమోహన్ :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చక్కగా ఉంది. ఇది గుంటూరు జిల్లాలోనే కాదు అన్ని జిల్లాల్లో ఈ సమస్యలు ఉన్నాయి. వీటిపై ఏమేమి చర్యలు తీసుకొంటున్నారు? ఈ దేవాలయ భూములపై చిన్న సన్నకారు రైతులు బ్రతుకుతున్నారు. గత ప్రభుత్వం భూములను వేలం వేయాలని నిర్ణయం తీసుకొంది. మీరు ఆ ప్రయత్నం చేస్తున్నారా? ఆ ప్రభుత్వ బాటలోనే మన ప్రభుత్వం కుడా ఫాలో అవుతోందా? మంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు:- అధ్యక్షా, ఇది ఒక్క టెంపుల్‌లోనే కాదు, చాలా దేవాలయాల భూములు ఎన్‌క్రోచ్‌మెంట్ జరిగాయన్నది వాస్తవం. దీనిపైన సీరియస్ యాక్షన్ తీసుకొంటున్నాము. యింక్వైరీ చేయిస్తున్నాను. అధికారులపై యాక్షన్

తీసుకోవడం జరుగుతోంది. ల్యాండ్ లెస్ పూర్ ఉన్నారు. గత ప్రభుత్వం వెళ్లిన దారిలోనే ఈ ప్రభుత్వం కూడా వెళుతోందా అని సభ్యులు అన్నారు. అటువంటిది లేదు. ల్యాండ్‌లెస్ పూర్ గురించి ఆలోచిస్తున్నాము. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ కూడా వచ్చింది. ఒకవేళ ఆక్యుపేషన్‌లో ఉంటే లీజ్ ఎంతకి ఇవ్వాలి. కావాలంటే ఎంతకు కొనాలి, వంటి సౌకర్యాలపై కల్పిస్తాము. వీకర్ సెక్షన్స్ విషయంలో ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా సానుభూతితో ఉంది. అటువంటి వారిని తొలగించము.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ముద్రణాలయం మూసివేత

ప్రశ్న నెం.188(1934)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి), కొమిరెడ్డి రాములు (మెదక్), పి. జనార్ధనరెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ముద్రణాలయాన్ని మూసివేసి, ఉద్యగులను రోడ్ల పాలు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోందా

ఆ. పాఠ్య పుస్తకాలను ముద్రించే పనిని అధికరేట్లకు ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా :

ఇ. అయితే, అందుకు గల కారణాలేమిటి ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి ఎస్ రాజ్యలక్ష్మి ):**

అ. ఈ విషయం ఇంకా ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఆ. లేదండి. ప్రభుత్వం అట్టి ప్రతిపాదనలను ఉద్దేశించలేదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- మంత్రి గారి జవాబు ఎట్లా ఉందంటే, నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించినట్లు ఉంది. ప్రభుత్వం పాఠ్య పుస్తకాలకు సంబంధించిన ముద్రణాలయానికి సంబంధించిన అంశం. దీని విషయమై ముఖ్యమంత్రి గార్కి కూడా రిప్రజంట్ చేశాము. ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. మూసివేసే వైపు మొగ్గుతున్నారా, లేక ఆధునికీకరణచేసి కొనసాగించాలనే ఆలోచనలో ఉన్నారా? సూటిగా చెప్పాలి.

ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ముద్రణాలయం 1958లో ప్రారంభించబడింది. 1967లో సెకండ్ షిఫ్ట్ ప్రారభించబడింది. 1997 లో ఆఫ్ సెట్ మెషిన్‌లు, పనిచేసే యంత్రాలను సమకూర్చకపోవడం, మైనర్ రీపేర్స్ కూడా చేయకుండా ఉన్న మాట నిజమేనా? దీన్ని ఆధునికీకరించకపోవడం వల్ల మూసివేసే వైపు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పాఠ్య పుస్తకాల ఆవశ్యకత పెరిగిన కొద్ది ప్రింటింగ్ సామర్ధ్యం పెంచకపోవడం వల్ల ప్రయివేటు ప్రింటింగ్ ప్రెస్‌లపై ఆధారపడుతున్న మాట వాస్తవమేనా. పాఠ్యపుస్తకాల ముద్రణా సామర్ధ్యం పెంచాలని, ఆధునికీకరించాలనీ, ఉద్యోగస్థులు, ఉద్యోగ సంఘాల వారు ప్రభుత్వాన్ని కోరింది నిజమే, అయితే, ప్రభుత్వం ఎటువంటి చర్యలుతీసుకొయో చెప్పగలరు. ఈ పాఠ్య పుస్తకాలకు సంబంధించి, 1983వ సంవత్సరంలో ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పుస్తకాల రేట్లను రివైజ్ చేశారు. అప్పటి నుండి అవే రేట్లు కొనసాగుతున్నాయి. ముడిసరకులు, కాగితము, కవర్ పేపర్ వంటి వాటి ధర పెరిగినప్పుడు రేట్లు రివైజ్ చేయడం

జరుగుతుంది. పేపర్ సరిపడ నిధులు బడ్జెటులో కేటాయించకపోవడం వల్ల, ప్రక్క రాష్ట్రాల్లో అధికరేటుని పెట్టి ముద్రిస్తున్నందువల్ల, మనపై అధిక భారం పడుతున్న మాట నిజమేనా. ప్రయివేటు ప్రింటింగ్ ప్రెస్‌ల సంఖ్య పెరుగుతున్నది. మన పాఠ్యపుస్తకాల ముద్రణాయ అధికారులు ప్రయివేటు ప్రెస్‌లపై ఆధారపడి, వారు చేస్తున్న దానిపైనే ఆధారపడడం జరుగుతోంది. ఈ సంవత్సరం ఆధునికీకరించడానికి మీరు బడ్జెటులో కేటాయిస్తారా? ఆదునికీకరణ నిమిత్తం ముద్రణాలయం శాఖ ప్రతిపాదన పంపించింది. దీని విషయమై ప్రభుత్వ ఆలోచన ఏమిటి? దీనికి సంబంధించి సరైన సమాధానం మంత్రి గారు చెప్పాలి.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల ముద్రణాలయం 1958 సంవత్సరంలో హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు ముద్రించడం జరిగింది. ప్రస్థుతం 1133 ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి ప్రతి సంవత్సరం జీత భత్యాల క్రింద రూ.1143 లక్షల 43వేలు రాష్ట్రంలో ఖర్చు చేయడం జరుగుతోంది. రాష్ట్రంలో మొత్తం 8కోట్ల78లక్షల పాఠ్యపుస్తకాల అవసరం ఉంది. అయితే, ఈ ప్రభుత్వం ఈ ముద్రణాలయం దాని సామర్ధ్యం బట్టి ఒక కోటి 59లక్షల పాఠ్యపుస్తకాలను మాత్రమే ఇక్కడ ముద్రించడం జరుగుతోంది. మిగిలిన పుస్తకాలన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌లకు ముద్రణ నిమిత్తం అప్పగించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ముద్రణాలయాలను మూసివేయాలన్న ఆలోచన మా ప్రభుత్వంది కాదు. 21.10.97నాడు జరిగిన అప్పటి రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఇందుకు సంబంధించిన నిర్ణయం, ముద్రణాలయాలను మూసి వేయాలని తీర్మానించడం జరిగింది. అప్పటి నుండి దీనికి సంబంధించి ఫైలు, ఆర్థిక,విద్యా శాఖల చుట్టూ తిరుగుతోంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ముద్రణాలయాలను మూసి వేయాలన్న అంశానికి సంబంధించిన నిర్ణయంపై సమీక్ష చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగారు, సమీక్ష చేయడం, నిర్ణయం తీసుకొవడం, మూసివేసే దిశగా ఏ నిర్ణయం తీసుకోలేదు. పనిచేసే దిశగానే నిర్ణయం తీసుకొవాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది.
ఉ.10.20

ఈ ముద్రణాలయ కార్యాలయాన్ని నేను స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించడం జరిగింది. అక్కడి సిబ్బందితో చర్చించి అన్ని విషయాలను తెలుసుకోవడం జరిగింది. యూనియన్ సభ్యులతో కూడా పలు మార్లు చర్చించడం జరిగింది. ఇంతవరకూ మా ప్రభుత్వం ముద్రణాలయాన్ని మూసివేయాలనేటువంటి నిర్ణయం తీసుకోలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ ముద్రణాలయంలో పుస్తకాల ముద్రణకు అయ్యే వ్యయంగానీ, సిబ్బంది జీతభత్యాలు గానీ కలిపి మొత్తం సవంత్సరానికి రూ. 20 కోట్లు అవుతుంది. ఈ మరమ్మత్తులకు నోచుకోని యంత్రాలను మార్చి ముద్రణాలయాన్ని ఆధునికీకరించవలసిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి వచ్చింది . అది చేసి ప్రభుత్వం అదనపు భారం మోయడానికంటే ముద్రణాలయాన్ని మూసి వేసి, దాని కోసం ఖర్చు పెట్టిన మొత్తం ఆదా చేయవచ్చునన్న ప్రతిపాదనలు వచ్చాయి. కానీ దానికి మా ప్రభుత్వం లొంగక ఇంకా పరిశీలన జరుపుతున్నది. ఈ ముద్రణాలయం మూసి వేయాలా లేదాన్న విషయం ఇంకా పరిశీలనలోనే ఉంది. ఒక వేళ మూసి వేసే పరిస్థితి వస్తే ఇక్కడ పనిచేస్తున్న వారిని ప్రభుత్వ శాఖలలో విలీనం చేసిన తర్వాత మాత్రమే దానిని మూసి వేయడం జరుగుతుంది. కానీ ఇంకా ఈ విషయంలో ఎటువంటి నిర్ణయం ఫైనలైజ్ కాలేదు. అక్కడ పనిచేసే వారు ప్రభుత్వోద్యోగులు కాబట్టి వారి ఉద్యోగాలకు మాత్రం ఎటువంటి ధోకా లేదు. వారిని రోడ్డుమీద వేయడం అనేది ఉండదు. అర్థాంతరంగా ముద్రణాలయాన్ని మూసి వేసి వారిని రోడ్డు మీద వేసే అప్రజాస్వామిక ప్రభుత్వం మాది కాదు. ఈ విషయంలో ఉద్యోగ సంఘం యొక్క భద్రతకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని , గౌరవ సభ్యులు ఆందోళన పడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఈ ఏడాది 2005-06 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలు ముద్రణాలయంలో యథావిధిగా ముద్రింపబడుతున్నాయి. ఇంకా ఎక్కువ సమయం కేటాయించి ఆ పుస్తకాలను గత సంవత్సరం కంటే ఎక్కువ పుస్తకాలను కూడా అక్కడ ముద్రించడం జరిగింది. అందులోని ఉద్యోగుల

పనితీరును పరిశీలించిన తర్వాత అక్కడ వారికి కావలసిన వసతులను సమకూర్చి, కొన్ని కొత్త యంత్రాలు తీసుకు వచ్చి దానిని యథావిధిగా కొనసాగించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఈ ఏడాది ముద్రణాలయం 174.20 లక్షల పుస్తకాలను ముద్రించాలనే ఆలోచనగా మేము పెట్టుకున్నాం . ఇప్పటికే 118 లక్షల పుస్తకాలను ముద్రించడం జరిగిందని , ఆందోళన చెందవలసిన అవసరం లేదని సభ్యులకు తెలియజేస్తున్నాను. అక్కడి ఉద్యోగస్తుల పని తీరును గమనించిన తర్వాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని దానిని ముందుకు నడిపే విధంగా , వారికి అనుకూలంగానే మా నిర్ణయం ఉంటుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో గత ప్రభుత్వం 1997 సంవత్సరంలో ఈ పాఠ్య పుస్తకాల ముద్రణకు సంబంధించిన నిర్ణయం తీసకుంది అని అన్నారు. అంటే కొంత మూసి వేయాలని, అయితే మధ్యలో ఫైనాన్స్‌కు అక్కడ ఇక్కడ తిరుగుత వచ్చిందని చెప్పారు. ఇప్పుడు మంత్రి గారి సమాధానం లో ముద్రణాలయాన్ని కొనసాగించాలనే ఉద్దేశ్యం ఉన్నట్లుగా , వారి జవాబులోనే కనపడుతున్నది. కానీ బడ్జెటు కేటాయింపులు చూస్తే అలా లేదు. దీనికి సామర్థ్యాన్ని పెంచడానికి వీలుగా ఉన్నటువంటి మానవ వనరులను ఉపయోగించుకుని రూ . 6.81 కోట్లు రూ . 3 నుండి మూడున్నర కోట్ల సామర్థ్యాన్ని పెంచడానికి ప్రతిపాదనలు అందాయా? అయితే వాటిపై తీసుకున్న చర్యలేమిటి? అలా ఈ సంవత్సరం ముద్రణాలయంలో కొనుగోలు చేసే , సరఫరా అవుతున్న పేపర్ రూ. 50.50 కోట్ల బకాయిలతో కలిపి వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ. 71.50 కోట్లు అవసరం కాగా కేవలం రూ. 43 కోట్లు మాత్రమే బడ్జెట్ ఎలాట్ చేయడంతో పేపర్ మిల్లుల వారు సరఫరా నిలపడం లేక సరఫరా ఆలశ్యం చేయడమో జరిగే అవకాశం లేదంటారా? ఈ అవసరాలకు అనుగుణంగా బడ్జెటులో కేటాయింపులు పెంచుతారా? అలాగే ఉద్యోగులకు ఎలాంటి ముప్పు లేదు అంటున్నారు. ఉద్యోగుల గురించి నేను మాట్లాడటం లేదు. ఒక్క పాఠ్య పుస్తకాల ముద్రణ విషయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గత ప్రభుత్వం చేసిన దానిని అమలు పరిస్తే, గత ప్రభుత్వాన్ని వారసత్వంగా తీసుకున్నట్లు ఉంటుంది. అందువల్ల ఈ ప్రభుత్వం ముద్రణాలయాన్ని కొనసాగించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్య లక్ష్మి : బడ్జెటు కేటాయింపును గురించి గౌరవ సభ్యులు అడిగారు. గత ఏడాది బడ్జెటులో రూ. 69.51 కోట్లు, ఈ ఏడాది రూ. 73.52 కోట్లు అంటే దాదాపు రూ. 3 కోట్లు బడ్జెటు పెంచడం జరిగింది. మేము కార్మికుల గురించి పాజిటివ్ ఆలోచన చేస్తున్నాం . వారిని రోడ్డున వేయాలని గానీ, ఆస్తులను అమ్ముకోవాలని గానీ, సంస్థను మూసి వేయాలని గానీ మేము అనుకోవడం లేదు. అది ప్రభుత్వ ఆస్తి అనే ఆలోచనతో దానిగి తగినటువంటి చర్యలు తప్పకుండా మేము తీసుకుంటాము.

## మచిలీ పట్నంలో డ్రైనేజి వ్యవస్థ

ప్రశ్న నెం.189(2342 )

శ్రీ పి. వెంకట రామయ్య (బందరు) – గౌ. మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) మచిలీపట్నం మునిసిపాలిటీలో మురుగునీటి కాలువ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకు సహాయంతో ఒక సమగ్ర పథకాన్ని చేపట్టేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలలన, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ) :**

అ) లేదండీ .
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. వెంకట రామయ్య : అధ్యక్షా, మచిలీపట్నం మునిసిపాలిటీ మన దేశంలోనే రెండవ మునిసిపాలిటీ . పట్టణం మొత్తం దాదాపు 26.7 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంటే, జనాభా లక్షా 86 వేలు మాత్రమే ఉంది. పట్టణం మొత్తంలో ఉన్నటువంటి చిన్న మురికి కాల్వలుగానీ, ఫ్రంట్ లైన్స్, మెయిన్ లైన్స్ అన్నీ కలిపి దాదాపు 540 కి.మీ పొడవు మొత్తం డ్రైనేజ్ సిస్టం అది. పట్టణం అంతా కూడా లెవెల్ వేరియేషన్ చూస్తే, ఎక్కువ ఎత్తుగా ఉన్న ప్రదేశం, బాగా పల్లంగా ఉన్న ప్రదేశం రెండింటికీ కేవలం ఒక మీటరు మాత్రమవే వేరియేషన్ ఉంది. వేరియేషన్ ఆ విధంగా ఉండటమే కాకుండా సముద్రం, పట్టణం సమాంతరంగా ఉండటం వల్ల కేవలం రెండడుగులు మాత్రమే లోతుగా ఉండటంతో పట్టణంలోని మురుగు నీరు అంతా బయటకు తీసుకు వెళ్లడానికి అండర్ డ్రెయినేజ్ సిస్టం ఏర్పాటు చేయడానికి అవకాశం లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. అలాగే మచిలీపట్నం లో వర్షం వస్తే , మా ఊరిలో స్త్రీలు ఎవరూ కూడా రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి లేదు. పొరపాటున ఎవరైనా వచ్చినా వారు సిగ్గు పడవలసిన పరిస్థితి ఉంది. ఎందుకంటే ఊరంతా మోకాలు లోతు మురుగు నీటితో మురికి పట్నంగా ఉండే పరిస్థితి ఉంది. వర్షాకాలంలో నీటికి, డ్రెయినేజ్ నీటికి తేడా తెలియని పరిస్థితి అక్కడ ఉంది.

మాది కృష్ణా జిల్లాకు ముఖ్య కేంద్రంగా ఉన్న పట్టణం . ఈ విధంగా ప్రధాన పట్టణంగా ఉన్న దాని పరిస్థితే అలా ఉంది. మునిసిపల్ శాఖా మంత్రి గారి బాల్యం మా ఊరిలోనే గడిపారు. వారు మా ఊరిలోనే చదువు కున్నారు. మా పద్ధతులన్నీ మునిసిపల్ మంత్రి గారికి తెలుసు. మా కడగండ్లు తీర్చడానికి సమగ్ర పథకం ప్రాజెక్టు రిపోర్టు ఒకటి నా వద్ద ఉంది . దానిని తమ ద్వారా మంత్రి గారికి అందజేస్తున్నాను. దయచేసి ఆయన దానిని ప్రపంచ బ్యాంకు ద్వారానో, లేదా హడ్కో ద్వారానో ఏదో ఫండింగ్ ఏజెన్సీల ద్వారానో స్కీము అడిగి ఇప్పించాలని తమ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. వారికి విద్య నేర్పిన పట్టణానికి మేలు చేయమని కోరుతున్నాను. లేదంటే, చేయలేని పరిస్థితి ఉంటే మా మొత్తం ఊరిని ఏదైనా మెరక ప్రాంతానికి ఎక్కడికైనా తీసుకు పోయి అక్కడ ఒక ఊరిని కట్టించి ఇవ్వాలని తమ ద్వారా మంత్రి గారిని వేడుకుంటున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకట రామయ్య గారు చెప్పిన విషయలాతో నేను ఏకీభవిస్తున్నాను. కానీ ఆపట్టణం తీసి ఎక్కడైనా పెట్టడానికి కాదు. మిగతా అన్ని విషయాలలో నేను ఏకీభవిస్తున్నాను. కానీ 1992 వ సంవత్సరంలో అండర్ డ్రెయినేజ్ పెట్టాలని ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. వారిని అక్కడికి తీసుకు పోయి సర్వే చేయించడం జరిగింది. ఆ విషయం వెంకట రామయ్య గారికి కూడా తెలుసు. కానీ అండర్ ( డయినేజ్ అక్కడ సఫలం కాదని వారు చెప్పారు. ఎందుచేత నంటే సముద్ర మట్టాని కంటే పట్టణ మట్టం సమాంతరంగా, ఉంది. సముద్ర నీటి మట్టం పట్టణానికంటే ఎక్కువ ఉంది. కాబట్టి వేరే ఆలోచన చేయవలసి ఉందని చెప్పారు. తర్వాత వారి నాన్నగారు ఎమ్ఎల్ఏగా ఉన్నప్పుడు నేను మంత్రిగా ఉండి ఈ విషయమ్మై కూర్చుని పరిశీలన చేశాం. తర్వాత నేను మొన్న మంత్రిగా అయిన తర్వాత ఆయనా నేనూ కుర్చుని ఏదో విధంగా ఈ డ్రయినేజ్ సిస్టంను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయడానికి గాను ఆలోచించడం జరిగింది. ప్రపంచ బ్యాంకు నిధులు గానీ, ఎపియుఎస్‌పి నిధులు గానీ తీసుకుని ఏ విధమ్మైన ఓపెన్ డ్రయినేజ్ సిస్టం చేయాలని ఆలోచించాము. ఈ పీరియడ్‌లోనే దానిని చేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఎక్కువ నిధులు కేటాయించే విధంగా ఆయన వద్ద కూర్చుని ఈ విషయమ్మై ప్రయత్నం చేయడం జరిగింది. నిజంగా ఇది ఒక

పురాతన పట్టణం, బ్రిటిష్ హయాం నుంచి ఉన్న పట్టణం . ఈ పీరియడ్‌లో మేము అక్కడ డ్రయినేజ్‌కి సంబంధించి ఏర్పాటు చేసేందుకు ప్రత్నం చేస్తామని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
ఉ.10.30

శ్రీ పి.వెంకట రామయ్య: అధ్యక్షా, మంత్రిగారు పెద్ద మనస్సుతో మా మీద దయదల్చినందుకు బందరు పట్టణ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

### ఉర్దూ ప్రతిభా విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రశ్న నెం .2699 (190)

قانون ساز اسمبلی سوال نشان۔۲۶۹۹

جناب اکبر الدین اویسی'
جناب ممتاز احمد خان'
جناب محمد مقتدا خان'
جناب سید احمد پاشاہ قادری'
جناب محمد معظم خان'
اراکین قانون ساز اسمبلی کی جانب سے دی گئی نوٹس :

کیا وزیر برائے اقلیتی بہبود و سمکیات یہ بیان دینے کی زحمت گوارا فرمائینگے ۔

(الف) آیا یہہ حقیقت ہیکہ اردو اکیڈیمی اردو ذریعہ تعلیم کے غیر معمولی ذہین طلباء کو میرٹ اسکالر شپس منظور کر رہی ہے؛
(ب) اگر ایسا ہے تو' اسکی تفصیلات بتلائیں ؛ اور
(ج) گزشتہ ۳ سالوں کے درمیان منظورہ وظائف کی تعداد بتلائیں ؟

جواب

(الف) جی ہاں جناب'
(ب) اردو اکیڈیمی کی جانب سے اردو ذریعہ تعلیم کے ایک یا دو غیر معمولی ذہین طلباء کو جو جماعت دوّم تا پی۔ایچ۔ڈی ۔ میں زیر تعلیم ہیں ' انہیں میرٹ اسکالر شپس نیز جماعت دوم تا دسویں جماعت کے طلباء کو معاشی طور پر پسماندہ طبقات کے وظائف بھی فراہم کئے جارہے ہیں؛ اور
(ج) گذشتہ ۳ سالوں کےدوران ۲۱'۵۵۰ طلباء کو ۵۴ لاکھ روپیے کے وظائف جاری کئے گئے ۔

---

جناب محمد معظم خان ۔ میں سب سے پہلے وزیر اقلیتی بہبود سے یہ سوال کرنا چاہتا ہوں کہ 2005-2004ء کیلئے جو بجٹ رکھا گیا تھا کیا وہ پورے کا پورا جاری کردیا گیا ہے یا نہیں؟ کتنا بجٹ جاری کیا گیا ہے اور کتنا بجٹ جاری کرنا باقی ہے ۔ دوسرا سوال یہ ہیکہ اردو میڈیم مدارس میں جماعت دوم سے پانچویں جماعت تک کے طلباء کیلئے 200 روپیئے وظیفہ دیا جاتا ہے اس وظیفہ کو 200 روپیوں سے بڑھا کر 400 دیا جائے ۔ اسی طریقہ سے چھٹویں جماعت سے ساتویں جماعت تک 250 روپے وظیفہ دیا جاتا ہے اسکو 250 سے بڑھا کر 500 روپے کردیا جائے ۔ آٹھویں جماعت سے دسویں جماعت کو 300 روپیئے وظیفہ دیا جاتا ہے اسکو 300 روپیوں سے بڑھا کر 600 روپیئے کر دیا جائے ۔ انٹرمیڈیٹ سے گریجویشن کو 400 روپیئے وظیفہ دیا جاتا ہے اس کو بڑھا کر 800 روپیئے کردیا جائے ۔ اسی طریقہ سے اوپن اسکول چلانے والے مدارس کو 1,500 روپیئے ماہانہ گرانٹ دی جاتی ہے۔ اسمیں 1,000روپے مدرس کو اور 500 روپیئے کمرہ کا کرایہ کیلئے دیئے جاتے ہیں اس میں اضافہ کرتے ہوئے مدرس کی تنخواہ 1,000 سے 2,000 اور کمرہ کا کرایہ 500 سے 1,000 کر دیا جائے ۔ آخری سوال یہ ہیکہ 2005-2004ء کیلئے جو سالانہ بجٹ مختص کیا گیا تھا وہ مکمل جاری کیا گیا ہے یا کچھ باقی ہے ۔

جناب محمد فرید الدین ۔ معزز رکن نے ابھی جو تجاویز پیش کئے ہیں اسکے بارے میں جواب یہ ہیکہ 05-2004ء کیلئے سالانہ بجٹ حساب سے 67 لاکھ روپیئے دیئے گئے ہیں مکمل بجٹ جاری کردیا گیا ہے ۔ آج تک 49.60 ہزار روپیئے اسکالر شپ متعلقہ اضلاع کے ڈسٹرکٹ کلکٹرس کو بھیج دیئے گئے ہیں جسمیں 8 اضلاع حیدرآباد' کرنول ' ایسٹ گوداوری' میدک' کڑپہ ' نلگنڈہ ' نظام آباد اور کریم نگر شامل ہیں ۔ ایک ہفتہ کے اندر باقی اضلاع کو بھی یہ رقم جاری کر دی جائیگی ۔ اس سے ہٹ کر اسکالرشپ کی رقم میں اضافہ کے تعلق سے رکن اسمبلی نے جو تجاویز پیش کئے ہیں اس سے ہمارے چیف منسٹر صاحب بھی متفق ہیں ۔ یہ اسکالر شپ بہت ہی کم ہیں لہذا اسکو inhancre کرتے ہوئے on par with other B.Cs. کے مماثل کرتے ہوئے آنے والے سال میں دیئے جائیں گے ۔ اقلیتی مالیاتی کارپوریشن بھی اسکالر شپ دیتا ہے اُسکے بجٹ میں 4 کروڑ سے بڑھا کر 10 کروڑ روپے کردیئے گئے ہیں ۔ اردو اکیڈیمی کے علاوہ میناریٹی فینانس کارپورشن دونوں مل کر بچوں کو تعلیمی وظیفے دے رہے ہیں اور تعلیمی معیار کو بڑھانے کیلئے حکومت کوشش کررہی ہے ۔

جناب محمد معظم خان ۔ میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ ایڈیڈ اردو میڈیم مدارس میں تعلیم حاصل کرنے والے طلباء کو بھی وظیفہ دیا جائے ۔

جناب محمد فرید الدین ۔گورنمنٹ اردو میڈیم مدارس میں تعلیم حاصل کرنے والے بچوں کو وظیفہ دیا جاتا ہے ۔ ایڈیڈ اسکولس میں تعلیم حاصل کرنے والے بچوں کو بھی وظیفہ دے دیں گے ۔

جناب محمد معظم خان ۔ اردو اکیڈیمی کو سال 2005-2004 کا سالانہ مالیاتی مکمل بجٹ جاری کیا گیا ہے یا نہیں ؟ کیونکہ میناریٹی فینانس کارپوریشن کو بجٹ کی دوسری اور تیسری اقساط ابھی تک جاری نہیں کی گئیں ۔

جناب محمد فرید الدین ۔ اردو اکیڈیمی کا مکمل بجٹ یعنی 76 لاکھ روپے جاری کر دیئے گئے ہیں ۔

---

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నూజివీడులో 100 పడకల బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .190-ఎ(2732-బి )

సర్వశ్రీ ఎం .వెంకట ప్రతాప్ అప్పారావు (నూజివీడు), పి. వెంకట రామయ్య – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నూజివీడులోని 100 పడకల ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ లేదన్న విషయం వాస్తవమేనా:

ఆ) 20 మంది వైద్యులు అవసరమయి వుండగా 6 మంది వైద్యులతో సదరు ఆసుపత్రి పనిచేస్తున్నందన, రోగులు అసౌకర్యానికి గురవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా:

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

**ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (ముఖ్యమంత్రిగారి తరుపున)(శ్రీ కె.రోశయ్య):**

అ) అవునండి.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఒక మాట సబ్‌మిట్ చేస్తున్నాను. సర్వశ్రీ ఎం .వెంకట ప్రతాప్ అప్పారావు, పి. వెంకట రామయ్య గార్లు ఈ ప్రశ్న వేయబట్టి కొంచము కాగితాలు కదిలినాయి. ప్రశ్న వారు వేశారు, తమరు అడ్మిట్ చేశారు. ఈ రోజు పోస్టింగ్ అయినది కాబట్టి కొంత కాగితాలు కదిలియాయి. మీకు ఉదాహరణ మనవిచేస్తున్నాను. ఈ ప్రశ్న అడ్మిట్ అయిన తరువాత మార్చి 14న అధికారులు వీటిని పరిశీలన చేయడానికి వెళ్లారు. 17వ తారీఖున ఉత్తర్వులు ఇచ్చారు. అందుకనే పదే, పదే, నేను శాసన సభలో చెబుతూవుంటా ప్రశ్నోత్తరాల సమయాన్ని మనం సద్వినియోగం చేసుకుందామని, వారు ఇద్దరు అడిగినటువంటి ప్రశ్నకి ముక్తసరిగా సమాధానమే కాకుండా అక్కడ బ్లడ్ స్టోరేజీ యూనిట్ పెట్టేదానికి వైద్య విధాన పరిషత్తు వారు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ అవి తీసుకుంటానికి ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చారు. త్వరలోనే కావలసినటువంటి ఏర్పాట్లు చేయబోతున్నారు అనే మాట మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం .వెంకట ప్రతాప్ అప్పారావు: అధ్యక్షా, నూజివీడులో 100 పడకల ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ చేశామని చెబుతున్నారు. వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ అది బ్లడ్ బ్యాంకా, లేదా బ్లడ్ స్టోరేజి యూనిట్ అనేది నాకు కొద్దిగా తెలియపర్చవలసిన ఆవశ్యకత ఉన్నది. ఎందుకంటే అక్కడ బ్లడ్ స్టోరేజ్ యూనిట్ దానికి సుమారు 4 లక్షల రూపాయలు చాలని చెప్పి చెప్పడం జరిగింది. కాని దానివల్ల అక్కడ రోగులు కాని అదే విధంగా చిన్న చిన్న ఆపరేషన్లు చేయాలన్నా బ్లడ్ ఆవశ్యకత ఎంతైనా వున్నది. అటువంటి పరిస్థితులలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కాకుండా బ్లడ్ బ్యాంక్ అక్కడ పెట్టినట్లయితే, అసలే చాలా బ్యాక్‌వర్డు ఏరియా 5 సంవత్సరాల నుంచి ఇంతవరకు వరి పంట మేము చూడలేదు. ఇటువంటి ఏరియాలో బీదవారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడ వెళ్లి అక్కడ ట్రీట్‌మెంటు తీసుకోవాలంటే సమాన్యమైన విషయం కాదు. తమరు దానిని గుర్తించి అది బ్లడ్ బ్యాంకా, బ్లడ్ స్టోరేజ్ యూనిటా చెప్పాలని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ.10.40

అదేవిధంగా మన నూజివీడు ఏరియా హాస్పటల్‌లో డాక్టర్స్ కొరత ఉన్నది. 25 మంది డాక్టర్స్‌కుగాను ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారు. ఒక సర్జన్ మాత్రమే ఉన్నారు. తమరు దయఉంచి అక్కడ ఇంకొక సర్జన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. అదేవిధంగా మిగిలిన పోస్ట్‌లను కూడా మంజూరుచేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటరామయ్య: అధ్యక్షా, నూజివీడు శాసనసభ్యులు చెప్పినట్లుగా నూజివీడు బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌కాకుండా బ్లడ్‌బ్యాంక్ ఇవ్వాలి. దాదాపు రూ.15 లక్షలు ఖర్చవుతుంది. దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఏర్పాటుచేస్తే చుట్టుప్రక్కల ప్రాంతాలన్నింటికీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కేంద్రంలో ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అనే ఒక కొత్త చట్టం తీసుకురావటం, ఎయిడ్స్ విపరీతంగా పెరిగిపోవటం మూలంగా బ్లడ్‌బ్యాంక్స్ ఏర్పాటుచేయటంలో బాగా రెస్ట్రిక్షన్స్ పెరిగిపోయాయి. దానివల్ల, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విధించిన నిబంధనల ప్రకారం బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుచేయాలంటే దాదాపు రూ.15 లక్షల వ్యయం అవుతుంది. దానివలనే బ్లడ్‌బ్యాంక్స్ ఏర్పాటుచేయటంలో వెనుకంజ వేస్తున్నారు. ఆ కండిషన్స్‌ను సింప్లిఫైచేసి కేవలం నాలుగైదు లక్షల రూపాయలతో బ్లడ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాట్లుచేయాలని కోరుతున్నాను. ఉదాహరణకు కృష్ణాజిల్లాను తీసుకుంటే 15 నుండి 20 పి.హెచ్.సి.లలో డెలివరీ కేసులకు వైద్యంచేసే పరిస్థితులు అందుబాటులో ఉన్నాయి. డెలివరీ చేసేముందు ప్రతిచోట ఎయిడ్స్ టెస్ట్ చేయకుండా చేయటంలేదు. దాదాపు పి.హెచ్.సి.లలో, హాస్పటల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బ్రహ్మాండంగా డెవలప్ చేశాము. బ్లడ్‌బ్యాంక్స్‌కాకపోయినా కనీసం నాలుగైదు లక్షల రూపాయలతో బ్లడ్ స్టోరేజ్ యూనిట్స్ ఏర్పాటుచేసేవిధంగానైనా రూల్స్ సింప్లిఫైచేసి చేయాలి. డెలివరి కేసులు ఎక్కడైతే అవుతున్నాయో అక్కడ తప్పనిసరిగా బ్లడ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నూజివీడులో ప్రాథమిక దశలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను నెలకొల్పటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. తదనంతరం బ్లడ్‌బ్యాంక్ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటుంది. ప్రతాప్ అప్పారావుగారు చెప్పినట్లు వేకెన్సీస్ ఉన్నాయి. వీటిని కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తిచేస్తాము. వైద్య విధాన పరిషత్‌వారికి 28-01-2005 నాడు రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్స్‌ను, స్పెషలిస్ట్స్‌ను అపాయింట్‌చేసుకోవాలని చెప్పటం జరిగింది. సాధ్యమైనంత త్వరలో ప్రత్యేకమైన ఆసక్తి తీసుకుని నూజివీడులో ఉన్న వేకెన్సీస్‌ను పూర్తిచేస్తాము.

శ్రీ పి. వెంకటరామయ్య: మినిష్టర్‌గారికి నేను తెలియచేసేదేమంటే బ్లడ్‌బ్యాంక్స్ ఏర్పాటుచేసుకోవాలంటే లైసెన్సింగ్ అథారిటి డ్రగ్ కంట్రోలర్. డ్రగ్ కంట్రోలర్ ఫార్మసీకి సంబంధించిన చదువు చదివినవారై ఉంటారు. కాబట్టి లైసెన్సింగ్ అథారిటీని మార్చి మెడికల్ కాలేజ్‌కు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు ఆదేశాలు ఇచ్చి వారిద్వారా చేయించినట్లయితే త్వరితగతిన మంజూరు అవుతుంది.

శ్రీ కె. రోశయ్య: ఇవన్నీ సెంట్రల్ యాక్ట్ పరిధిలో జరిగే నిర్ణయాలు. బ్లడ్‌బ్యాంక్ పెట్టుకోవాలంటే డ్రగ్ కంట్రోలర్ అనుమతి తీసుకుని వారి ఆమోదంతో చేయవలసి ఉంటుంది. మనం ఎవరినిపడితే వారిని పెట్టటానికి వీలులేదు. ప్రొసీజర్ కొంచెం ఈజ్ చేయటానికి వీలులేదు. బ్లడ్ బ్యాంక్స్‌గాని, బ్లడ్ స్టోరేజ్ యూనిట్లుగాని నెలకొల్పేప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి. లైసెన్సింగ్ సిస్టమ్‌కు సంబంధించినంతవరకు ఇది కేంద్ర చట్టం కనుక దీంట్లో మనం మార్పులు చేయలేము.

## క్రైస్తవ మిషనరీల, విద్యా సంస్థల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం190-బి(.2728-జి.)

సర్వశ్రీ ఎమ్.ఎ. గఫూర్(కర్నూలు), పి. రామయ్య (నిడుమోలు), నోముల నర్సింహయ్య (నకిరేకల్), టి. వీరభద్రం (ఖమ్మం)జె .రంగారెడ్డి (మిర్యాలగూడ), సున్నం రాజయ్య (భద్రాచలం), కె. వెంకటనర్సయ్య (మధిర), ఎం. నర్సింహ(ఇబ్రహీంపట్నం), కె. లక్ష్మణమూర్తి (నాగూరు)– గౌరవనీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలోని క్రిష్టియన్ మిషనరీలు, చర్చిలు, విద్యాసంస్థలకు చెందిన విలువైన ఆస్తులను అధిక మొత్తంలో దుర్వినియోగపరచి న్యాయవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? ఆ వివరాలేమిటి?

ఆ) ముస్లిం వక్ఫ్‌బోర్డ్ చట్టం, హిందూమతం, దేవాదాయచట్టంల మాదిరిగా ఈ ఆస్తులను పరిరక్షించటానికి సమగ్ర చట్టాన్ని తీసుకువచ్చేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఇ) ఈ విషయంలో ఏదైనా కాలవ్యవధిని నిర్ణయించటం జరుగుతుందా?

ఈ) లేనట్లయితే, ఈ ఆస్తులను పరిరక్షించటానికి ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి?

అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖా మంత్రి (శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్):

అ) అవునండీ. రాష్ట్రంలో క్రిష్టియన్ సంస్థలు మొదలగువాటి విలువైన ఆస్తులను దుర్వినియోగపరచడం గురించి కొన్ని ఫిర్యాదులు అందాయి. వివరాలను అనుబంధంగా జతపరచడమయినది.

ఆ) లేదం డీ. ఈ తేదీనాటికి కొన్ని క్రిష్టియన్‌సంస్థలు విన్నపం, సూచనలు చేసినప్పటికీ వక్ఫ్‌చట్టం లేదా దేవాదాయచట్టంల మాదిరిగా క్రిష్టియన్ ఆస్తులను పరిరక్షించటానికి సమగ్ర చట్టాన్ని చేసేందుకోసం ప్రభుత్వంవద్ద ప్రతిపాదన ఏమీలేదు. అయితే, రాష్ట్రంలోని క్రిష్టియన్ ఆస్తుల విషయంపై చట్టాన్ని తేవడానికి, ఆంధ్రప్రదేశ్ క్రిష్టియన్ ఫోరంతోను, ఇతర ముఖ్యమైన క్రిష్టియన్ సంస్థలతోను సవివరంగా చర్చలు జరపడం అవసరం.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

<u>**అనుబంధం:**</u>

---

రాష్ట్రంలో క్రిష్టియన్ సంస్థలకు చెందిన ఆస్తుల దుర్వినియోగం/అక్రమ విక్రయంపై ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులు

| వరుస సంఖ్య | సంస్థ పేరు | దుర్వినియోగమైన/అక్రమ విక్రయాలు జరిగిన ప్రదేశాలు |
|---|---|---|
| 1. | మెథడిస్ట్ చర్చి, హైదరాబాద్ | హైదరాబాదులోని అబిడ్స్‌వద్దగల మెథడిస్ట్ బాలుర హైస్కూల్ బిల్డింగ్ |
| 2. | సి.ఎస్.ఐ. చర్చి, మెదక్ డయోసిస్ హైదరాబాదు, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్ | 1. వెస్లీబాగ్, రామ్‌కోటి, హైదరాబాద్.<br>2. సెయింట్ లూకాస్ హిందుస్థానీ చర్చి, నాంపల్లి రోడ్, హైదరాబాద్.<br>3. వెస్లీ బాలికల హాస్టల్స్, సికింద్రాబాద్. |

4. వెస్లీ బాలుర జూనియర్ కాలేజ్ హైస్కూల్, సికింద్రాబాద్.
5. వెస్లీ బాలుర హాస్టల్ ప్లేగ్రౌండ్, సికింద్రాబాద్.
6. వితంతువుల సదనం, మారేడ్‌పల్లి, సికింద్రాబాద్.
7. ఫిన్స్ కాంపౌండ్, సికింద్రాబాద్.
8. సెయింట్ జాన్స్ చర్చి హైస్కూల్, సికింద్రాబాద్.
9. సెయింట్ థామస్ (ఎస్.పి.జి.) బాలుర హైస్కూల్, సికింద్రాబాద్.
10. సెయింట్ జార్జ్ బాలుర, బాలికల హైస్కూల్, అబిడ్స్, హైదరాబాద్.
11. సి.ఎస్.ఐ.స్కూల్, డిగ్రీ కాలేజ్, నిజామాబాద్.
12. సి.ఎస్.ఐ. స్కూల్ అండ్ పార్‌సొనేజ్, కామారెడ్డి.
13. సి.ఎస్.ఐ. చర్చి కాంపౌండ్, సంగారెడ్డి.
14. సెయింట్ జార్జ్ చర్చి ప్రాపర్టీ, అబిడ్స్, హైదరాబాద్.
15. సెయింట్ జాన్స్ ఆర్ఫనేజ్ కాంపౌండ్, సికింద్రాబాద్ సిటి సివిల్‌కోర్టు వెనుక.
16. సి.ఎస్.ఐ. చర్చి కాంపౌండ్, సిద్దిపేట, మెదక్‌జిల్లా.

| | | |
|---|---|---|
| 3. | ఆంధ్ర ఇవాన్‌జెలికల్ లూథరన్ చర్చి | గుంటూరుజిల్లా, దాచేపల్లి మండలం, నడికుడిలోని మస్సూర్‌షాపేట వద్దగల స్మశానవాటిక. |
| 4. | సి.ఎస్.ఐ. డోర్నకల్ డయోసిస్ | సెయింట్ మారీస్ చర్చి, ఖమ్మం. |
| 5. | నెల్లూరు, చిత్తూరు, కడపలలో సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చిలు | తిరుపతిలోని "సాల్క్" చర్చిలోని ఈస్ట్‌చర్చి కాంపౌండ్‌లో సెవెన్ లీజ్ డీడ్స్ |
| 6. | తూర్పుగోదావరి జిల్లాలో సి.బి.సి.ఎన్.సి. చర్చిలు (కెనడియన్ బాప్టిస్ట్ మిషన్) | 1. మెక్ లామ్ హైస్కూల్ గ్రౌండ్స్, కాకినాడ.<br>2. తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రాపురంవద్ద బాప్టిస్ట్ చర్చి ప్రాపర్టీస్. |

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, మంత్రిగారు కొంత ఇన్ఫర్మేషన్ అయినా సేకరించినందుకు అభినందనలు. చాలా ముఖ్యమైన ఆస్తులు ఇంకా మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి రాలేదు. వివరాలు నావద్ద ఉన్నాయి, పంపుతున్నాను. అవి రూ.3,000 కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించినవి. ఎస్.టి.బి.సి. (సమావేశం ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి) అనే సంస్థ ఉన్నది. తెలుగువారిలో కన్‌వర్టెడ్ ప్రజలకు, అట్టడుగు జనానికి సంబంధించిన సంస్థ అది. అమెరికా మిషనరీస్ సుమారు 1318 సంవత్సరం ప్రాంతంలో ఇక్కడకు వచ్చారు. మతవ్యాప్తి, విద్యావ్యాప్తి, అదేవిధంగా హాస్పటల్స్ స్థాపన అనే ఉద్దేశ్యంతో అమెరికన్ సంస్థలు ఇక్కడకు వచ్చి ఆంధ్ర రాష్ట్రంలోని దాదాపు 8 జిల్లాల్లో పనిచేశాయి. చాలాచోట్ల ఊరి బయట ఆస్తులు కొనుగోలుచేశారు. అక్కడ విద్యాసంస్థలు, కాలేజెస్, స్కూల్స్, అనాథ శరణాలయాలు, హాస్పటల్స్ ఏర్పాటుచేశారు. అవన్నీ ఇప్పుడు నగరం మధ్యలోకి వచ్చాయి, అర్బన్ ఏరియాస్‌లోకి వచ్చాయి. వాటి విలువ బాగా పెరిగిపోయింది. స్వాతంత్ర్యానంతరం క్రిస్టియన్ మిషనరీస్‌వారు చాలామంది వారి దేశానికి వెళ్లిపోయారు. ఆవిధంగా వెళ్లేప్పుడు ఒక మెకానిజం ఏర్పాటుచేశారు. ఈ సంస్థలయొక్క యాజమాన్యం నిర్వహించేవారు గ్రూపులుగా ఏర్పడి కంచే చేను మేసిన చందాన ఆస్తులను అమ్ముకుంటున్నారు. ఇవి వీరు సంపాదించిన ఆస్తులు కావు. అమెరికా మరియు తదితర దేశాలవారు ఈ దేశంలోని బీదవారి విద్యాభివృద్ధి కోసం, వారి బాగుకోసం, అనాథల బాగుకోసం ఏర్పాటుచేసిన ఈ ఆస్తులు అమ్ముకుంటున్నారు. నామమాత్రమైన విలువకు వీటిని అమ్ముకోవటంవలన విద్యాసంస్థలు చాలావరకు మూతపడిపోతున్నాయి. ప్లేగ్రౌండ్స్ పోతున్నాయి. ఈరకంగా ఆస్తులు దురాక్రమణకు గురవుతున్నాయి. రియల్ ఎస్టేట్‌వారు చాలా కారుచౌకగా వీటిని కొంటున్నారు. దురదృష్టకరం ఏమంటే హిందూ ఎండోమెంట్ ప్రాపర్టీస్ కాపాడటానికి ఒక చట్టం ఉన్నది, ముస్లింలయొక్క వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించి కొంతవరకు దురాక్రమణ

జరుగుతున్నప్పటికీ వాటిని కూడా లీగల్ పర్వ్యూలో ప్రొటెక్ట్‌చేయటానికి అవకాశం ఉన్నది. అయితే క్రిష్టియన్ ఆస్తుల పరిరక్షణకు ఒక చట్టం అంటూ లేదు. ఇప్పుడు వీరు అమ్ముకుంటున్నప్పటికీ ఎట్లా అడ్డుకోవాలో అర్థంకావటంలేదు. నిజమైన క్రిష్టియన్ ఆ ఆస్తులను కాపాడాలనే ఉద్దేశ్యంతో కోర్టులకు వెళ్లినప్పటికీ కోర్టులు కూడా తీసుకోవటంలేదు. లోకల్ స్టాండ్ లేదని అంటున్నారు. ఇవి సివిల్ డిస్‌ప్యూట్స్‌లో పడిపోతున్నాయి. ఈ సంస్థల ఆస్తులను కళ్లముందే కాజేస్తున్నారు. ఈ ఎస్.టి.బి.సి.వారు 46 విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. వీటిలో అత్యధిక విద్యాసంస్థలకు గవర్నమెంట్ గ్రాంట్–ఇన్–ఎయిడ్ మంజూరుచేసింది. గ్రాంట్–ఇన్–ఎయిడ్ క్రింద అడ్మిట్ అయిన కళాశాలల విషయంలో ఎడ్యుకేషనల్ యాక్ట్ సెక్షన్ 53 (2) ఏమి చెప్పిందింటే, " Any land or building has been transferred by the Government for the use of any educational institution then notwithstanding any thing contrary in any law for the time being in force or any deed of transfer, other document relating to the land or building, it shall not be transferred without the permission from the Government under sub section. Nor shall the land or building be used for any purpose other than the purposes of educational institution or purposes ancillary thereto without the permission from the Government. " అయితే చట్టం ఈవిధంగా ఉన్నప్పటికీ ఏమవుతోంది? ఈ చట్టాన్ని అమలుచేసే నాథుడే దొరకటంలేదు. ఏ డి.ఓ. వద్దకు వెళ్లినా వారు పట్టించుకోవటంలేదు. స్కూల్, కాలేజ్ హాస్టల్ మొదలగువాటికొరకు, గ్రాంట్–ఇన్–ఎయిడ్ కొరకు గవర్నమెంట్‌వద్ద ప్లెడ్జ్ చేశారు. అవన్నీ దురాక్రమణకు గురవుతున్నాయి. గవర్నమెంట్ కాపాడటంలేదు. "పార్థనలు ప్రభువుకు, ప్రసాదం పాలెగాళ్లకు" అను కాప్షన్‌తో ఒక పుస్తకం కూడా ఆ సంస్థలవారు ప్రచురించారు. ఈరకంగా ఆ భూములు దురాక్రమణకు గురవుతున్నాయి. ఇది ఒక కమ్యూనిటీకి సంబంధించిన సమస్య. నిర్లక్ష్యం చేయబడింది. ఇప్పటికైనా మనం ఆదుకోవాలి. ఇప్పటికైనా తమరు ఒక చట్టాన్ని రూపొందించండి. ప్రభుత్వం తరపున అటువంటి ఆలోచన ఏదీ లేదనిక, ప్రతిపాదన లేదని మంత్రిగారు అంటున్నారు. అయితే దురాక్రమణకు గురవుతున్నాయని అంటున్నారు. వారికి తెలియని ఇన్ఫర్మేషన్ కూడా మేము పంపిస్తున్నాము. దురాక్రమణకు గురవుతున్నాయి. చట్టంచేసే ఆలోచన లేదంటే న్యాయం ఎట్లా? చట్టం చేయాలి. ఈలోగా సెక్షన్ 53 ఆఫ్ ఎడ్యుకేషనల్ యాక్ట్ సక్రమంగా ఇంప్లిమెంట్ జరిగేట్లు చూడాలి. గవర్నమెంట్‌కు దీనిపై సమిష్టి బాధ్యత ఉన్నది. కాబట్టి సెక్షన్ 53 ఆఫ్ ఎడ్యుకేషనల్ యాక్ట్ ఖచ్చితంగా అమలుచేసేవిధంగా చూడమంటున్నాము. కర్నూలు, చాలాచోట్ల బిల్డింగ్స్ కడుతున్నారు. అవన్నీ ఆపుచేయించి గవర్నమెంట్ స్వాధీనం చేసుకోవాలి. వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు మీ లెక్కలోకి రావటంలేదు. కంచే చేను మేస్తుంది. ఇవి ప్రజలకు, దళిత క్రిష్టియన్ ప్రజలకు సంబంధించిన ఆస్తులు. ఇవన్నీ బయటకు తీసుకురావటం కోసం, వేల కోట్ల రూపాయల ఆస్తులు కాపాడటం కోసం ఒక హౌస్ కమిటి నియమించండి. దర్యాప్తు జరిపించండి. ఇందుకు సెక్షన్ 53 ఖచ్చితంగా అమలుచేయండి. ఆ తరువాత క్రిష్టియన్ ప్రాపర్టీస్ కోసం ప్రత్యేకంగా ఒక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

MS. CHRISTINE LAZARUS (Nominated): Speaker sir, I thank you very much for the opportunity given to me. The Hon'ble Minister in his reply said that there is no proposal with the Government for a comprehensive legislation.

ఉ.10.50

I would like to draw the attention of the Hon'ble Minister through you to the Court Order reported in 2000(1) ALT 256. This is regarding the parties Jurastrian Anjuman, Secunderabad & Hyderabad and others vs. Deputy Commissioner and the Goverment. It says that the A.P. Act 30/1980 is applicable to all the Charitable Institutions regardless of any religion. I would like to have a clarification on that particular order from the Hon'ble Minister through you.

It is really commendable that my colleague has taken up this Christian issue. It is very sad that our community is not aware that there is a liberal provision in Registration Act to transfer to Indian Missions or that the Missionaries have got to serve particularly education and social service. There is a GO 1378 Revenue dated 10.07.1959 wherein the Indian Missionaries were taken over by the Missions from the foreigners to register their lands. It is also pity that there are several irregularities like

mis-use and illegal sale of land. I am asking through you the Hon'ble Minister to please constitute a House Committee to find out the details of all these irregularities.

I also refer to the problem raised by Sri Akbaruddin in respect of Fashion Play Ground. It is over a hundred years old that this Fashion Play is taking place in band lines and the Government itself has encroached this land and set up Police Station of Saifabad. It is also pending with the Government. I would like the Hon'ble Minister through you to please reply about the action taken.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, Mr. Gafoor and Madam Lazarus have given all the details. The left over thing I would like to bring to the notice of the Government through you.

Firstly, the Hon'ble Minister has given the list of mis-used and illegal sale of Christian properties. I would like to know what action has been taken on this mis-use and illegal sale. Has the sale transaction been stopped or cancelled.

Secondly about Fashion Play by band line. It is more than six months in this august House I raised the issue and the Hon'ble Minister has given me assurance that he would look into that. I have also requested to please stop construction of Saifabad Police Station Building. I once again request the Hon'ble Minister to please stop that. The Police can be given the land anywhere-else and they can take up construction of that anywhere-else.

Lastly, there is mis-use of Chrisitian Community's land and I request through you the Government to please constitute a House Committee so that we can look into and give recommendation.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ః అధ్యక్షా, నేను గౌరవ సభ్యులతో ఏకీభవిస్తున్నాను ఇన్ జనరల్‌గా. మన రాష్ట్రంలో క్రిష్టియన్స్ ముస్లింల తరువాత అతి పెద్ద కమ్యూనిటీగా వున్నారు. సుమారు 12 లక్షల వరకు క్రిష్టియన్ మైనారిటీస్ వున్నారు. మన రాష్ట్రానికిసంబంధించిన క్రిష్టియన్ సంస్థలకు విదేశాల నుండి పెద్ద మొత్తంలో ఆస్తులు డొనేషన్స్ రూపకంగా అందుతున్నాయి. అయితే రాష్ట్రంలోని క్రిష్టియన్ ఆస్తుల అక్రమ అమ్మకాలపై గౌ.సభ్యులు ఆందోళన చెందడం జరుగుతున్నది. అయితే ముస్లింల, వక్ఫ ఆస్తుల పరిరక్షణ కోసం వక్ఫ యాక్ట్ 1995, అదేమాదిరిగా 1994 యాక్ట్ వున్నాయి. అలాగే హిందూ దేవాదాయ ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్ యాక్ట్ వున్నట్లుగానే క్రిష్టియన్ ఆస్తుల పరిరక్షణ కోసం సమగ్రమైన చట్టం ఏదీ ప్రస్తుతానికి లేదు. అయితే 1991లో అప్పటి కేబినెట్ సబ్ కమిటి క్రిష్టియన్ ఆస్తుల పరిరక్షణ గురించి హిందూ ఎండోమెంట్ యాక్ట్ మాదిరిగా ఒక సమగ్రమైన చట్టం గురించి సిఫారసు చేయడం జరిగింది. అయితే సదరు చట్టం తేవాలని క్రిష్టియన్ సంస్థల పెద్దలతో 9.4.1996 న ఒక సమావేశం నిర్వహించగా సదరు క్రిష్టయన్ పెద్దలు ఎవరు కూడా చట్టం తేవడానికి సుముఖతచూపలేదు. దానికి వారు వ్యతిరేకించారు. రాష్ట్రంలో క్రిష్టియన్ ఆస్తుల పరిరక్షణకు సమగ్రమైన చట్టం తేవలసిన ఆవశ్యకత వున్నప్పటికీ సదరు క్రిష్టియన్ సంస్థల పెద్దలు ఎవరూ సుముఖంగా లేని కారణంగా క్రిష్టియన్ ఆస్తుల పరిరక్షణకు సమగ్రమైన చట్టం రూపకల్పన ఇదివరకు జరగలేదు. అయితే అందరూ ముందుకొచ్చి కలిసి నిర్ణయం తీసుకుంటే చట్టం రూపకల్పన అసాధ్యమేమీ కాదు అధ్యక్షా. పోతే ఇప్పుడు ఇండివిడ్యువల్‌గా గౌరవ సభ్యులు గఫూర్ గారు హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గౌరవ సభ్యులు మిసెస్ క్రిష్టినా లాజరస్ గారు కోర్టు ఆర్డర్ మీద కామెంట్స్ ఏమిటన్నారు. ఆ సమాచారం నా దగ్గర లేదు అధ్యక్షా. వారు కూడాహౌస్ కమిటీకి డిమాండ్ చేశారు. గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసి గారు మాట్లాడుతూ క్రిష్టియన్ ఆస్తులు ఏవైతే మిస్‌యూజ్ అయ్యాయో వాటిపై ఏమి యాక్షన్ తీసుకున్నారు, వాటి పరిరక్షణకు ఏమి చర్యలు తీసుకున్నారని అడిగారు. అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పాను. దీని కోసం మన దగ్గర ఏ యాక్ట్ లేదు. తగిన చర్యలు తీసుకోవడానికి సమగ్రమైన చట్టం లేని కారణంగా ఏమీ యాక్షన్ తీసుకోలేము. హౌస్ కమిటీ వేయమంటున్నారు. హౌస్ కమిటీ వేయడానికి నాకు అభ్యంతరం లేదు . కాబట్టి దీనిపై హౌస్ కమిటీని వేస్తాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు)ః అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్ః వివేకానంద రెడ్డి గారూ, ఈ ప్రశ్నకు సంబంధించి మీ పేరు కూడా వున్న మాట నిజమే.అయితే దీనిపై గవర్నమెంటు హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకున్నది కదా? ఇంకా దీనిపై ఏమి మాట్లాడతారు?

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): I welcome the House Committee announced by the Hon'ble Minister. My request is about Band Lines. Easter and Good Friday are there. Permission should be given to them to have their religious functions.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నేను పరిశీలిస్తాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః థ్యాంక్స్ అధ్యక్షా, ఈ క్రిష్టియన్ మైనారిటీ సంస్థలకు సంబంధించిన ఆస్తుల అంశాన్ని నిజంగా చర్చగా మార్చడంలో తప్పు లేదు అధ్యక్షా. ఎందుకంటే హిందూ యాక్ట్ ప్రొవిజన్స్ ప్రకారం దేవుడి మాన్యాలను, ఆస్తులను దేవాలయాలలో దూప దీప నైవేద్యాలకు మాత్రమే ఉపయోగించవలసి వుంటుంది. కాని ఈ క్రిష్టియన్ ఆస్తులను మాత్రం పేదవారికి దళితులకు ఉపయోగించాలన్న మంచి ఆశయాలున్నాయి. అయితే వాస్తవంగా "సేవ ప్రభువుకు -ప్రసాదం పేదలకు" అన్న దృక్పథంతో 1947లో ఫారిన్ సొసైటీల ద్వారా మరియు అమెరికాకు చెందినఎస్ టి బి సి సొసైటీల ద్వారా మరియు జర్మన్‌కు సంబంధించిన సొసైటీల ద్వారా దాదాపు 550 కోట్ల రూపాయల విలువైన ప్రాపర్టీస్ డొనేషన్ల రూపంలో అందాయి. ఈ నాడు వాటి విలువ కొన్ని వేల కోట్ల రూపాయలుంటుంది. ఈ క్రిష్టియన్ మైనారిటీ సంస్థలకువిదేశాలకు సంబంధించిన వెస్లీ మెథడిస్ట్, సెంట్ లుకేస్, సెంట్ జాన్స్, సెంట్ థామస్, ఆంధ్రా ఎవాంజెలికల్ లూథరన్, సెంట్ మారీస్, సౌత్ ఆంధ్రా లూథరన్, కెనడియన్ బాప్టిస్ట్ మిషన్ తదితర సంస్థల నుంచి వచ్చిన ప్రాపర్టీస్ వున్నాయి.
ఉ 11.00

వీళ్లందరి ద్వారా ఈ ప్రాపర్టీస్ వున్నాయి. కాని ఆనాటి ఉద్దేశ్యం కనుమరుగైపోయింది. ఈరోజు స్వార్థపరుల చేతుల్లో ఈ స్థలాలున్నాయి.

MR. SPEAKER : Vivekananda Reddy Garu, on this issue House Committee has been constituted, say thanks to the Government. I have to close it. The matter is over now.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః సార్, ప్రకాశం జిల్లాలో కలెక్టరేట్ ఎదురుగుండా 25 ఎకరాలు అన్యాక్రాంతమైంది.

MR. SPEAKER : All these matters will be taken up in the House Committee. You have much information, whatever you said is enough. Please take your seat now. You thank the Government for having constituted the House Committee.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః దీనికి సెపరేట్‌గా ఒక చట్టాన్ని తీసుకరావలసిన అవసరం వుంది. మైనారిటీస్ అనే ఉద్దేశ్యంతో మనం బాధ పడడం, భయపడడం లో ప్రయోజనం లేదు. దీనికి ఒక సెపరేట్ బోర్డు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

శ్రీ ఎం .ఏ . గఫూర్ ః సార్, హౌస్ కమిటి ఏర్పాటు చేయడానికి అంగీకరించినందుకు ప్రభుత్వానికి, మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హౌస్ కమిటి ఫైనల్ రెకమెండేషన్స్ వుంటాయి, అయితే ఈలోగా రిజిస్ట్రేషన్స్‌గాని, కన్‌స్ట్రక్షన్స్ గాని వుంటే వాటన్నింటినీ ప్రస్తుత చట్టాల ప్రకారమే ఆపుజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా చేస్తాం .

MR. SPEAKER : Now, Zero Hour. రంగారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

## జీరో అవర్

శ్రీ జె. రంగారెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య . ఇంతకు ముందు ఇదే హౌస్‌లో ఈ విషయాన్ని రెండు మూడు సార్లు ప్రస్తావనకు తీసుకరావడం జరిగింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఉన్నటువంటి మొదటి జోన్, రెండవ జోన్, మూడవ జోన్ ల పరిధిలో వుండే పంటలన్నీ కూడా ఎండిపోతున్నాయి. ఇప్పటివరకు నీరు ఏదో రకంగా అందించారు. ఈ నెలాఖరువరకు నీరందించినట్లయితే 15 లక్షల ఎకరాలలో వున్న వేరుశనగ పంట గాని వరి పంట గాని చేతికి వచ్చే పరిస్థితి వుంది. ఈ విషయాన్ని ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మంత్రిగారికి గుర్తు చేస్తూనే వున్నాం . చీఫ్ ఇంజినీర్‌కు కూడా చెప్పడం జరిగింది. మేము ఇస్తున్నాం, చూస్తున్నాం, పంటలు ఎండిపోకుండా కాపాడుతామని పదేపదే చెప్పినప్పటికీ కూడా అదనంగా నీరు మాత్రం ఇవ్వడం లేదు. ఆ ఇచ్చే కొద్దిపాటి నీరు ఏ జోన్‌కు అందక పంటలు ఎండిపోతున్నాయి. దీని మూలంగా రైతుల మధ్య తగాదాలే కాదు, శాసనసభ్యులు కూడా ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేయడం, మీరు తీసుకుంటున్నాంటే కాదు మీరే తీసుకుంటున్నారని శాసనసభ్యుల మధ్య కూడా తగాదాలు వచ్చే పరిస్థితి వస్తోంది. కావున దయచేసి ముఖ్యమంత్రిగారు తక్షణమే నిర్ణయం తీసుకుని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి అదనంగా నీరు తీసుకుని ఈ నెలాఖరు వరకు నీరు ఇస్తే బాగుంటుంది. లేకపోతే ఈ లెఫ్ట్ కెనాల్ క్రింద 15 లక్షల ఎకరాలలో పంటలు ఎండిపోయే పరిస్థితి వుంది. రైతులు చాలా ఆందోళనలో వున్నారు. మొన్న 17 వ తారీఖున ఐదు జిల్లాలకు చెందిన 18 మంది శాసనసభ్యులం సమావేశం అయ్యాం, 18 మంది శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి, ఈ నెలాఖరు వరకు నీరు ఇవ్వకపోతే పంటలు ఎండిపోతాయి, కావున ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీశైలం రిజర్వాయర్ నుంచి అదనంగా తీసుకుని నీళ్లు అందించాలని కోరడం జరిగింది. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెబుతున్నారు. ఇంతకాలం నీరు ఇచ్చారు, నాగార్జునసాగర్ ఎడవ కాలువలో ఇప్పుడు ఇస్తున్న ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు ఏమాత్రం సరిపోక ఖమ్మం, కృష్ణా, నల్గొండ జిల్లాల రైతాంగం నష్టం పోతోంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తక్షణమే నీరు అదనంగా తీసుకుని లెఫ్ట్ కెనాల్‌కు కనీసం ఎనిమిది వేల క్యూసెక్కులు ఈ లెఫ్ట్ కెనాలుకు ఇస్తే తప్ప 15 లక్షల ఎకరాలలో పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు. ఇంతకాలం కాపాడారు కాబట్టి దయచేసి ముఖ్యమంత్రిగారు దీనిపై తక్షణమే నిర్ణయం తీసుకుని శ్రీశైలం నుంచి వెంటనే విడుదల చేయించి ఈ పదిహేను లక్షల ఎకరాలలో పంటలను కాపాడాలని కోరుతున్నాను. ఈ నెలాఖరు వరకు నీరు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని మూడు జిల్లాల కలెక్టర్లు కూడా ప్రభుత్వానికి రిపోర్టు పంపడం జరిగింది. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు, కావున ఇప్పుడైనా తక్షణమే నిర్ణయం తీసుకుని ఆ పంటలను కాపాడి ఆందోళనలో వున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదన, ఆందోళనాభరితమైన విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య, పరిశీలిస్తామంటే ఎలా? తక్షణమే దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం , లేకపోతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారు.

MR. SPEAKER : The matter has been noted down. Immediately they will take action over the matter. Kindly take your seat.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, కనీసం ఒక వారం నీరు ఇవ్వమని చెప్పండి మీరైనా . ఒక తడికి నీరిస్తే సరిపోతుంది .

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, కొన్ని లక్షల ఎకరాలలో పంటలు ఎండిపోయే పరిస్థితి వుంది, దయచేసి తక్షణమే ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి, లేకపోతే రైతులు పూర్తిగా నష్టపోతారు.

MR. SPEAKER : Ranga Reddy garu, the Minister has made a note of it. They will take immediate action. If you find it important, you can lead a delegation to the Minister. Zero Hour does not permit beyond this . After Zero Hour, you can go and meet the Minister.

శ్రీమతి జి. జయలక్ష్మమ్మ (ధర్మవరం ): అధ్యక్షా, అనంతపురం జిల్లా, ధర్మవరం నియోజకవర్గంలో గత 2 రోజులుగా రైతులు మరియు అన్ని వర్గాల ప్రజలు ధర్మవరం కాలువకు నీరు విడుదల చేయాలని ఆందోళన చేస్తున్నారు, జల సాధన సమితి వాళ్లు కూడా ఆందోళన చేస్తున్నారు. ఇక్కడ చాలా బావులు ఎండిపోయాయి. త్రాగునీటికి కూడా చాలా కటకట ఏర్పడింది. శాంతిభద్రతల సమస్య తీవ్రంగా వున్న మా ప్రాంతంలో నీటి సమస్య తీవ్ర పరిణామాలకు దారితీయడంతో రైతులతోబాటు అన్ని ప్రజాసంఘాలు రాజకీయాలకు అతీతంగా సంఘీభావం తెలుపుతూ నిరాహార దీక్షలు చేస్తున్నారు, ఆందోళనలో పాల్గొంటున్నారు. ఈ నెల 9వ తేదీన నీరు కరువై ఎండిపోతున్న పండ్ల తోటలను చూసి మాల్యవంతం గ్రామంలో శ్రీరాములనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్నికల ముందు పది టిఎంసిల నీరు పిఏబిఆర్ కు విడుదల చేస్తామని చెప్పారు, తద్వారా ధర్మవరం కాలువకు సాగునీరు, తాగునీరు అందించగలమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మరచిపోయారు. కావున వెంటనే పిఏబిఆర్ డ్యాముకు నీరు విడుదల చేయాలని, తద్వారా ధర్మవరం కాలువకు నీటిని విడుదల చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం ప్రభుత్వ దృష్టిలో వుంది. ఈరోజు పంచాయతీరాజ్ మినిష్టర్ దివాకర్ రెడ్డిగారు ఆందోళనకారులతో మాట్లాడడానికి ధర్మవరం వెళ్లారు. We have noted this point and the Government will look into it.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, నేను ప్రస్తావించబోతున్న విషయం రెవెన్యూ మినిష్టర్‌గారికి సంబంధించింది. మరి మినిష్టర్‌గారేమో హౌస్‌లో లేరు. ఈ జీరో అవర్‌లో ప్రస్తావించిన విషయాలకు ఆరు రోజుల్లో సమాధానం

పంపిస్తామంటున్నారు గాని ఆరు నెలలైనా సమాధానం రావడం లేదు. కావున ఆరు రోజుల్లో సమాధానం వచ్చేలా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

విశాఖపట్నం జిల్లా, మాకవరంపాలెం మండలం , రాజుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఎరుకన్నపాలెం గ్రామానికి సంబంధించిన ల్యాండ్ సమస్య ఇది. సర్వే నెంబర్స్ 737, 564/1, 346 ఈ మూడు సర్వే నెంబర్లలో 340 ఎకరాల భూమి వుంది. ఎరుకన్నపాలెం కు చెందిన ఎస్.సి లు, బిసి లు గత 15 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్నారు ఈ భూమిలో . జీడి తోటలు కూడా పెంచారు, అందులో 47 ఎకరాల మేరకు ఎంఆర్ఓ ఎస్సి లకు పొస్సెషన్ సర్టిఫికేట్ ఇచ్చారు. దాని మీద ఎస్ సి కార్పోరేషన్ వాళ్లు లోన్ కూడా ఇచ్చారు. ఆ భూమికి సంబంధించి ఇందిరాప్రభ కార్యక్రమంలో పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు వినతి పత్రాలు ఇచ్చినా ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదు. ఈ తగాదా ఫారెస్ట్ మరియు రెవెన్యూ డిపార్టుమెంట్ల మధ్య నలుగుతోంది. ఈ భూమిలో మొత్తం 190 మంది వ్యవసాయం చేస్తున్నారు. ఇది ప్రభుత్వ బంజరు భూమి గనుక, వ్యవసాయం చేస్తున్న వాళ్లు ఎస్సిలు, బిసి లు గనుక, ఇందిరాప్రభ అనే ఒక మంచి కార్యక్రమం చేపట్టారు కాబట్టి , ఎవరైతే సాగులో వున్నారో వారందరికీ ఆ భూమికి సంబంధించి తక్షణమే పట్టాలు ఇప్పించాలని కోరుతున్నాను.

ఉ.11.10

శ్రీ కోనేరు రంగారావు: నోట్ చేసుకున్నాను. వివరాలు పంపిస్తే ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకుంటాము.

جناب سید احمد پاشاہ قادری ۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ مکہ مسجد ایک تاریخی مسجد ہے ۔ یہاں پر نمازیوں کے لئے سہولیات بہم پہچانے کیلئے کچھ تجاویز پیش کرنا چاہتا ہوں۔ سب سے پہلے یہ کہ مکہ مسجد کے اندر کروڑہا روپیئے کے فانوس ہیں ۔ اِن فانوسوں کے مختلف اصلی پارٹس کو ڈپلیکیٹ پارٹس کے ذریعہ تبدیل کیا جارہا ہے۔ اسکے لئے گورنمنٹ کے پاس ایک رجسٹر ہوتا ہے جسمیں موجود تمام اشیاء کا ریکارڈ ہوتا ہے ۔ اس رجسٹر کی جانچ کی جائے تاکہ پتہ لگایا جاسکے کے کون کونسی چیزوں کو تبدیل کردیاگیا ہے ۔ مکہ مسجد کے اندر ایک superintendent کا عہدہ کئی سالوں سے خالی ہے ۔ اس عہدہ کو فوری پُر کیا جائے اور مکہ مسجد کے اندر لاوڈ اسپیکر کا نظام خراب ہوچکا ہے لہذا اس کو کسی پرائیوٹ ایجنسی سے بنوائیں ۔ یہاں پر نمازیوں کے لئے پانی کی سہولت نہیں ہے ۔ فوری آر۔اینڈ بی ۔ کے ذریعہ ایک پانی کا سم تعمیر کروایا جائے ۔ مکہ مسجد کے ملازمین بہت ہی محنتی ہیں اور بہت ہی غریب ہیں اور وہ بہت ہی اچھا کام کر رہے ہیں۔ اُن کی تنخواہوں میں اضافہ کیا جائے ۔ مکہ مسجد کی صیانت کیلئے خانگی اداروں کے ذیعہ اسکی سیکوریٹی انتظام کیا جائے ۔ جس طریقہ سے پرائیویٹ سیکوریٹی کے ذریعہ نکلیس روڈ، گارڈنس اور دیگر مقامات پر سیکوریٹی کے انتظامات کئے جا رہے ہیں اسی طریقہ سے مکہ مسجد کی حفاظت اور اسکی صیانت کے لئے پرائیوٹ سیکوریٹی کے ذریعہ انتظام کیا جائے ۔

جناب محمد فرید الدین ۔ میں معزز رکن نے جو تجاویز پیش کئے ہیں اُس کو نوٹ کر لیا ہوں اور اس پر فوری کاروائی کی جائے گی ۔

---

శ్రీ ఎస్.బాపురావు (బోథ్): అధ్యక్షా, ఈ సమస్య గిరిజన ఉపాధ్యాయులకు సంబంధించింది. ముఖ్యమంత్రిగారు ఎన్నికల కంటే ముందు ప్రజల సమస్యల కోసం పాదయాత్ర చేయడం జరిగింది. గిరిజన ఉపాధ్యాయులు వాళ్ల సమస్యలు తెలుపుతూ ఖమ్మం నుండి హైదరాబాదుకు పాదయాత్ర చేస్తు వస్తున్నారు. గిరిజనుల సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సర్వీసు రూల్సుకు సంబంధించింది. రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు రూల్సు సమస్య. గత 35 సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు, ఇతర శాఖల ఉపాధ్యాయుల మాదిరిగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పరిధిలోకి గిరిజన సంక్షేమ శాఖ వస్తుంది. జి.ఒ.515 ప్రకారం ప్రమోషన్సు ఎమ్.ఇ.ఒ. , డిఇఒ, జూనియర్ లెక్చరర్స్, ఫిజికల్ డైరెక్టరు ప్రమోషన్సు వర్తింప చేయడం జరగలేదు. కాబట్టి ఈ గిరిజన ఉపాధ్యాయులకు ఈ జిఒ ప్రకారం ప్రమోషన్సు కల్పించాలని కోరుతున్నాను. గత 8 సంవత్సరాల నుండి ఎస్ఎస్‌సి పాస్ అయిన వారికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. వారికి 8 సంవత్సరాల నుండి టిటిసి ట్రెయినింగ్ ఇవ్వడం లేదు. గిరిజన ఉపాధ్యాయులకు జి.ఒ. వర్తింప చేయాలని, ఎస్ఎస్‌సి చదివినవారికి ట్రెయినింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎమ్.రాజశేఖర్ (చిలకలూరిపేట): అధ్యక్షా, గుంటూరు జిల్లా ఎడ్లపాడు మండలంలో 1999వ సంవత్సరంలో అక్కడున్న నక్కవాగు పొర్లి ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగం యొక్క భూములు ముంపుకు గురవుతున్నాయని, ప్రభుత్వం నక్కవాగు యొక్క కట్టలను పెంచడం కోసం 1999లో ఎడ్లపాడు మండలంలోనికి గ్రామాలు ఎడ్లపాడు, జాలాది, పెద్దపురం, తుర్లపాడు దిగువన ఉన్న గ్రామాల భూములను 200 ఎకరాలు తీసుకొని కట్టలు పెంచడం జరిగింది.

ఆనాడు రైతులకు నష్టపరిహారం పే చేస్తామన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదు. అప్పటి నుండి రైతులు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకుంటున్నారు. 2003లో వారు హైకోర్టుకు వెళితే , రెండు నెలల్లో రైతులు పెట్టుకున్న అర్జీలను డిస్పోజ్ చేయమన్నా, 2003 నుండి ఇప్పటివరకు వాటిని డిస్పోజ్ చేయలేదు. భూములు పోయిన వారికి నష్టపరిహారం చెల్లించడం జరగలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘు వీరారెడ్డి: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబందిత మంత్రిగారికి పంపిస్తాను.

శ్రీ పి. దొరబాబు (పిఠాపురం): అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించింది. మా పిఠాపురం నియోజక వర్గంలో పిఠాపురం టౌన్‌లో 1994లో 8 కాలేజీలకు ఒక జి.ఒ. ఇచ్చారు. మా పిఠాపురమునకు మాత్రం కాలేజీ ఇవ్వలేదు. అక్కడ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి రోజు కాకినాడకు వెళ్లి చదువుకోవలసిన పరిస్థితి వారికి ఉంది. కాబట్టి ఆ జి.ఒ. ప్రకారం వారికి పిఠాపురంలో కాలేజి పెట్టాలని కోరుతున్నాము.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: నోట్ చేసుకున్నాను. సంబందిత మంత్రిగారికి పంపి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, మున్సిపల్ శాఖామంత్రి గారికి సంబంధించింది. మెదక్ పట్టణంలో ఉన్న క్లాస్-4 ఎంప్లాయిస్ గత పది రోజులుగా మున్సిపాలిటీ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నారు. గత ఐదు నెలలుగా జీతాలు రావడం లేదు. పిల్లలకు ఫీజులు కట్టలేక, పిల్లలను స్కూల్సు నుండి ఇళ్లకు పంపించారు. పది సంవత్సరాలుగా 83 మంది

ఎన్ఎమ్ఆర్‌లుగా  పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.  దీనికి సంబంధించి నిర్దిష్టమైన జవాబు ఇవ్వాలని మున్సిపల్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: ఈ సమస్య మా నోటీసులో ఉంది.  దీని గురించి తప్పకుండా ఆలోచన చేస్తాము.

శ్రీమతి కోట్ల సుజాతమ్మ (డోన్) : అధ్యక్షా, ఇది కోపరేటివ్ సొసైటీ మినిస్టరుగారికి సంబంధించినది.   స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలకు  పదకొండు శాతం వడ్డీతో రుణం ఇచ్చి,  సకాలంలో  చెల్లించని వాటికి ఆరు శాతం వడ్డీని  తగ్గించి రుణ సదుపాయం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు.   గత ప్రభుత్వం చేసిన అనాలోచిత చర్యల ద్వారా రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. దానిలో బాగంగా రైతుల బాగోగులు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు  కంప్యూటర్ యుగం గురించి గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. వాటిని తగ్గించలేకపోయింది.  రైతు నిర్లక్ష్య ప్రభుత్వం  అని శాశ్వత పేరు ప్రతిబింబం అయింది.
ఉ 11.20

అధ్యక్షా, ఇప్పుడు మీ దృష్టికి తెచ్చే విషయం ఏమిటంటే చాలా కాలంగా పేరుకుపోయి, చెల్లించడం చేతగాక నిస్సహాయ స్థితిలో వున్న రైతుల రుణాల గురించి.  స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణాల విషయంలో ఆరు సంవత్సరముల క్రితం తీసుకున్న ఒక లక్షా ఎనభై వేల రూపాయలను రైతులు అప్పుగా తీసుకుంటే ఈ రోజుకి అపరాధ వడ్డీతో కలిపి ఐదు లక్షలా అరవై వేల రూపాయలు అయింది.  గత ప్రభుత్వం రుణాలలో ఈ విధమైన చర్యల వలన రైతులు ఇబ్బందులు పడి, ఆత్మహత్యలకు పూనుకోవడం జరిగింది.   గతంలో విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, వారి హయాంలో కన్నా లక్ష్మీనారాయణ గారు సహకార శాఖామంత్రిగా వున్నప్పుడు రుణాలకు సంబంధించి వన్ టైం సెటిల్‌మెంట్ క్రింద చాలా మందికి సహాయం చేయడం జరిగింది.  ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం ఆ వైపు దృష్టిసారించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :  అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకొని, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పేర్ని వెంకట రామయ్య  (బందరు):  అధ్యక్షా, మచిలీపట్నం, పెడన పరిసర అరవై రెండు గ్రామాలు మరియు పట్టణాలు కూడా త్రాగు నీటి ఎద్దడితో అల్లాడుతున్నాయి.  మా గ్రామాలన్నీ కూడా ఇంచుమించుగా సముద్రం ఒడ్డున వున్నాయి. గ్రామాలలోని చెరువులన్నీ ఖాళీగా వుండి, ఈ రోజు ఇరిగేషన్ శాఖ వారు ఒక చెరువు కూడా నింపని పరిస్థితి మా ప్రాంతములలో వుంది. పల్లెతుమ్మల పాలెం,పోలాడితిప్ప, మాలకాయల ఎంక, ఖమ్మం వారి చెరువు, కెపిటి., పాలెం, ఓడ పాలెం లాంటి గ్రామాలలోని ప్రజలు బట్టలు వుతుక్కోడానికి, స్నానం చెయ్యడానికి ఆర్‌టిసి., బస్సులలో బందరు వచ్చి, అక్కడ వున్న కాలువలలో, చెరువులలో ఈ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకొనే పరిస్థితి ఈ రోజున జరుగుతుంది.  ఈ విధంగా దుర్భిక్ష స్థితిలో వుంటే, దాదాపు 62 గ్రామాల వారికి నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే ఆర్‌డబ్ల్యుయస్., వారు నీళ్లు పంపిస్తూ వుంటే, రేషన్ కార్డులు వుంటే క్యూలో నిల్చోని వున్నట్లుగా నాలుగు రోజులకు ఒకసారి రేషన్ కార్డులు వున్న వారికి బిందెడు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఇవాళ మా ప్రాంతములో  వుంది. పరిసర 62 గ్రామాల వారు ఆధారపడినటువంటి తరగటూరు కోల్డ్ స్టోరేజ్ ట్యాంకులో కేవలం 2,500 మిలియన్ లీటర్ల నీరు మాత్రమే వుంది.  రోజుకు 60 మిలియన్ లీటర్ల నీరు డ్రా చేస్తున్నారు.  మచిలీపట్నం, పెడన, 62 గ్రామాలకు అన్నీ కలిపి ఇలా చూస్తే 40 రోజులలో మొత్తం ఆ చెరువు అంతా ఖాళీ అయిపోయే పరిస్థితి వుంది.  ఇలా చూస్తే ఏప్రిల్ ఆఖరుకి తరగటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఖాళీ అయిపోయే పరిస్థితి వుంది. మే నెల నుండి, అంటే మే నెల 1వ తారీఖు నుండి సుమారు మూడు, నాలుగు లక్షల జనాభాకు గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితి కళ్లకు కట్టినట్లు కనబడుతుంటే ఇరిగేషన్ శాఖ వారు నిమ్మకు నీరెత్తినట్లు వున్నారు.  ప్రకాశం బ్యారేజీ చూస్తే అడుగంటి పోయింది.  తక్షణం పెద్దలు లక్ష్మయ్య గారు నాగార్జునసాగర్ నుండి నీళ్లు ఇచ్చి, గ్రామాలలోను, బందరు పట్టణంలోను నీటిని సరఫరా చేయాలి.  బందరు పట్టణంలో బ్రిటీషు వారు నిర్మించిన రెండు చెరువులను,

అలాగే 62 గ్రామాలలో వున్న చెరువులన్నింటినీ, సముద్ర తీర ప్రాంతములో వున్న చెరువులన్నింటినీ కూడా నీటితో నింపక పోతే మాత్రం గ్రామాలు మాత్రమే కాదు, పట్టణాల నుండి కూడా వలసలు పోయే పరిస్థితి వుంది. తక్షణం పెద్దలు దయతో ఆ పరిస్థితి పైన దృష్టి సారించి, మా తీర ప్రాంతాల గ్రామాలను, బందరు పట్టణం, పెడనను కూడా కాపాడమని మరీ, మరీ మీద్వారా వేడుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది విన్నాము. త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యతను ప్రభుత్వం ఖచ్చితంగా చేపడుతుంది.

MR. SPEAKER : All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. "A copy in each of the Audit Report on the Accounts of the Tirupati Urban Development Authority for the years 1997-98; 1998-99; 1999-2000; 2000-2001 and 2001-2002 as required under Section 24 (4) of Andhra Pradesh Urban Areas (Dev.) Act, 1975 along with reasons for delay. "

MR.SPEAKER: Now, tea break for ten minutes.

**(Then the House adjourned for a tea break at 11.26 p.m. )**

**(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11.50 గంటలకు సమావేశమైనది)**
**(గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశం
## రాష్ట్రంలో ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని అమలు చేయడానికి సంబంధించి

విషయం:– రాష్ట్రంలో ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని అమలు చేయడానికి సంబంధించి.

– –

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట):- అధ్యక్షా, ఈ రోజు ఇందిరా ప్రభ కార్యక్రమం 304 నియమం క్రింద చర్చించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఇందిరా ప్రభ అన్న కార్యక్రమాన్ని సమగ్ర భూమి అభివృది ధ కార్యక్రమంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం 22 జిల్లాల్లో తీసుకోవడం జరిగింది. నవంబరు 19, 2004 న శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినోత్సవం రోజున ఈ ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని మొదటిగా గుంటూరు జిల్లా, వినుకొండ నియోజక వర్గం లో, సిరికొండ గ్రామంలో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు వారి చేతుల మీదుగా ఈ ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని మనం ఎంతో ఘనంగా ప్రారంభించారు. ఈ ఇందిరా ప్రభ కార్యక్రమానికి ఇవ్వాళ రాష్ట్రంలో 2.72 లక్షల మంది లబ్ధి దారులకు 3.80 లక్షల ఎకరాల భూమిని పంచి ఇవ్వడం జరిగింది. ఈ భూమి గత 20 సంవత్సరాలుగా, 10 సంవత్సరాలుగా అంటే 30 సంవత్సరాల క్రితం కూడా పంచిన భూములు ఉన్నాయి. అయితే 3.80 లక్షల ఎకరాల భూమి కూడా బీడు భూములుగా ఆ భూమిలో రాళ్లు, రప్పలతో, చెట్లతో అనేక రకాలుగా సేద్యానికి ఉపయోగం కాని భూమిగా ఉంది. అందులో అందరూ, నిరుపేదలు, వ్యవసాయ కార్మికులు, ఎస్.సి., ఎస్.టి, బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులు ఉన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు చూశాము. ఇవ్వాళ 12 వ శాసన సభలో ఉన్నాము. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు 16 వ ముఖ్యమంత్రిగా మన రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. అయితే వారు ముఖ్యమంత్రి కాక ముందు రాష్ట్రం అంతా కూడా సుమారు 1500 కి. మీ ప్రజాప్రస్తావన చేసి మండుటెండల్లో పర్యటించారు. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం కరవు కాటకాలలో కరవు రక్కసి కోరలలో ఉన్న విషయాన్ని చూసి ప్రజలను కలిసి వీరికి మనో ధైర్యం కలిగించారు. రాష్ట్రంలో తిరిగిన సందర్భంలో ఆ రోజు రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు బడుగు వర్గాలను, వ్యవసాయ కార్మికులను, పేద వర్గాల వారిని కలసినప్పుడు వారు కళ్లల్లో నీళ్లు నింపుకున్న వైనాన్ని చూశారు. బీడు భూములు ఇచ్చారు, ఆ భూమి వ్యవసాయానికి యోగ్యంగా లేకుండా ఉంది, ఈ భూమి మీద ఎవరూ అప్పు కూడా ఇవ్వడం లేదు. అప్పు అడిగినా కూడా పనికి రాని భూమికి ఎవరు అప్పు ఇస్తారని నిస్సహాయంగా కళ్లల్లో నీళ్లు నింపుకుని ప్రజలు అడిగినప్పుడు రాజశేఖర రెడ్డి గారి మనసు చలించి తప్పకుండా సహాయం చేస్తాము, మీ భూమిని సేద్యానికి తీసుకు వచ్చే బాధ్యత నేను తీసుకుంటాను అని ముఖ్యమంత్రి కాక ముందే వారికి హామీ ఇచ్చారు. రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి రాగానే మొట్టమొదటి ప్రాధాన్యతా క్రమంలో ఎక్కడైతే పేద ప్రజలు రాష్ట్రం అంతటా కూడా ఇబ్బందులకు గురవుతున్నారో అవన్నీ చూచి చలించి అవన్నీ ప్రాధాన్యతా క్రమంలో ఉచిత విద్యుత్ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 10 నెలల్లో 16 మంచి కార్యక్రమాలను ఎంతో సాహసోపేతంగా చేపట్టరు. రాజశేఖర రెడ్డి గారు పదవీ స్వీకారం చేసిన తరువాత 16 కార్యక్రమాలను తీసుకుని ఎంతో ధైర్యంగా ముందుకు వెళ్లడం కోసం పేదప్రజల బ్రతుకులలో చిరునవ్వులు చూడాలన్న ఆశతో ఇందిరా ప్రభ ప్రవేశ పెట్టారు. ఈ ఇందిరా ప్రభ ద్వారా 2.72 లక్షల లబ్ధి దారులకు వారికి ఇచ్చిన ఎకరమో, రెండు ఎకరాలో భూమి సేద్యానికి యోగ్యంగా ఉండే విధంగా నాబార్డ్ నుంచి రు.500 కోట్లు రుణం తీసుకు వచ్చి అంత మొత్తం గ్రాంటుగానే ఇస్తున్నారు. వారికి అప్పుగా ఇవ్వడం కాదు అన్నారు. వారు వ్యవసాయ కార్మికులు పేద వారు. వారిలో 50 శాతం పైన షెడ్యూలు కులాల వారు ఉన్నారు. వారికి బయట అప్పు దొరకదు. వారికి అప్పుగా ఇచ్చినా తిరిగి అప్పు కట్టలేని పరిస్థితి ఉంటుంది. వారికి పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని నాబార్డ్ నుంచి ఆర్.ఐ.డి.ఎఫ్ 9 నుంచి రు.200 కోట్లు, ఆర్.ఐ. డి.ఎఫ్ 10 ద్వారా రు.300 కోట్లు మొత్తం రు.500 కోట్లు తీసుకు వచ్చి దానిలో 90 శాతం లబ్ధిదారులకు గ్రాంట్‌గా ఇచ్చి 10 శతాం శ్రమ దానంలో శ్రమ చేసుకోమని ఈ కార్యమ్రం 19 నవంబరు న ప్రారంభించారు. ఇక్కడ హైదరాబాదు నగరంలో తప్ప మిగతా 22 జిల్లాల్లో ఈ కార్యక్రమం మనం తీసుకున్నాము. దీనికి సంబంధించి మంత్రివర్యులు శ్రీనివాసు గారు సమగ్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా వారు రాష్ట్రం అంతా తిరిగి సంబంధించిన అధికారులతో జిల్లాల్లో రెవ్యూ మీటింగ్ పెట్టి దానిని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అనే దానిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఆ నీటి యాజమాన్యం సంస్థకు జిల్లా అధికారిని ప్రవేశ పెట్టి వారికి ఈ నిధులు అప్పచెప్పి ఖర్చు పెట్టడం జరిగింది. వీటి ద్వారా లబ్ధిదారులకు లబ్ధిచేకూరేందుకు బీడు భూములుగా ఉన్న వాటిని వ్యవసాయ యోగ్యంగా చేయాలని జిల్లా రెవ్యూ సమావేశాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చారు. 22 జిల్లాల్లో కార్యమ్రం మొదలు పెట్టారు. మొట్టమొదట భూములను పరిశీలించి ఆ భూముల్లో ఈ పనులు చేయడం కోసం కూడా అధికారులకు అప్ప చెప్పలేదు. అక్కడ ఉన్న రైతులను సమావేశ పరచి ఒక కమిటీ ఏర్పాటు చేసి అక్కడ రైతులను వీరినిఅందరినీ భాగస్వాములుగా చేసి అక్కడ ఉన్న వెలుగు గ్రూపులను

కూడా భాగస్వాములుగా చేసి ఆ వెలుగు గ్రూపులలో మహిళలు ఉంటే, ఆ మహిళలను కూడు కమిటీలో వేసి గ్రామ అభివృద్ధి కమిటీలు వేసి ఆ చెక్కులు కూడా బ్యాంకులలో ఎకౌంట్ ఓపెన్ చేసి ఆ కమిటీ ద్వారానే డబ్బు ఖర్చు పెట్టుకుని ముందుగా ఉన్న పొలాన్ని ఎకరమో, రెండు ఎకరాలో బ్లాకులుగా విభజించడం జరిగింది సుమారుగా 9270 బ్లాకులను ఏర్పాటు చేశారు. 3.80 లక్షల ఎకరాల పొలాన్ని బ్లాకులుగా విభజించారు. ఆ బ్లాకుల ద్వారా భూమిని కూడా కమిటీలుగా వేసి ఆ విధంగా బ్లాకుల ద్వారా ఖర్చు పెట్టాలని చెప్పి ఆ ఖర్చు పెట్టే కార్యక్రమం వారికి అప్పచెప్పడం జరిగింది. దాని ద్వారా ముందుగా ఈ భూములలో ముళ్ల చెట్లు తీసివేసి గట్లు వేసి ఆ భూమిని చదును చేసే కార్యక్రమం జరుగుతోంది.

మ. 12.00

అధ్యక్షా, రేపు వేసవి అయిన తరువాత వర్షా కాలం ప్రారంభం కాగానే తప్పకుండా మూడు లక్షల 80 వేల ఎకరాల భూమిని కూడా సేద్యం లోకి తీసుకురావడం కోసం రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఇటువంటి కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ప్రరంభించలేదు. మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి భూ పంపిణి కార్యక్రమాన్ని ఇందిర ప్రభ అనే కార్యక్రమం ద్వారా మొదలుపెట్టడం అనేది హర్షించదగ్గ విషయం. ఇటువంటివి గతంలో కూడా అనేక ప్రభుత్వాలలో చూసాము. కేవలం ఆ కార్పొరేషన్ల ద్వారా, ఈ కార్పొరేషన్ల ద్వారా అనేక రకాలుగా డబ్బు ఇవ్వడం జరిగింది. ఎక్కడా కూడా విజయవంతం అవ్వలేదు. ఇక్కడ మాత్రం నూటికి నూట యాభై పాళ్లు కూడా తప్పనిసరిగా ఈ భూ పంపిణీ కార్యక్రమం విజయవంతమై తీరుతుంది. దీనికి నాబార్డు ద్వారా ముఖ్యమంత్రి గారు 5 వందల కోట్లు గ్రాంటుగా తీసుకురావడం అనేది హర్షించదగ్గ పరిణామం. మనందరరం జిల్లాలలో కూడా ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులుగా, ప్రజాప్రతినిధులుగా అన్ని చోట్ల విజయవంతం చెయ్యాలి. ఈ భూ పంపిణీ కార్యక్రమం ఇరవై రెండు జిల్లాలలో చాలా నియోజక వర్గాలలో ఉంది. అయితే, ఇంకా అనేక రకాలుగా భూమిని అభివృద్ధి చేసే దిశలో జిల్లా యంత్రాంగం, రాష్ట్ర యంత్రాంగం సద్ధంగా ఉంది. ఇందిర ప్రభ ద్వారా ఇచ్చిన సమగ్ర అభివృద్ధి పథకానికి అన్ని రకాల అండదండలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే, ఎసైన్డ్ భూములు ఇచ్చినటువంటి రైతులికి అన్ని రకాలుగా మనం విత్తనాల దగ్గర నుండి వ్యవసాయానికి సేద్యం స్టార్ట్ అయ్యినతరువాత వాళ్లకు కావలసినవి, ముఖ్యమంగా ఈ పొలాలికి నీరు ముఖ్యం. కాబట్టి అవసరమైతే ప్రభుత్వం ద్వారానే బావులు త్రవ్వుకుంటే బావులు కాని, బోర్లు వేసుకుంటే బోర్లు కాని, దానికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్లు కూడా ఆయిల్ మోటార్స్ కాని అవసరమైతే 5 హెచ్.పి మోటార్స్ పెట్టడం కోసం ఈ బ్లాకులుగా చేసిన కమిటీలు నిర్ణయించుకొని వారికి కరెంట్ ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి నీటిని ఇవ్వడం కోసం కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందంటే మనం హర్షించాలి. ఇటువంటి కార్యక్రమాన్ని మనం మొట్టమొదటిసారిగా ప్రవేసపెడుతున్నాము కాబట్టి తప్పకుండా దీనిని విజయవంతం చెయ్యాలి. ఒక నీటిసే కాకుండా, వ్యవసాయానికి సంబంధించి మండలాలలో కూడా ఒక కమిటీ వెయ్యడం జరిగింది. యంపిడిఓని, యంఆర్ఓని, ఏ.డి, అగ్రికల్చర్‌ని కూడా కమిటీగా వేసి, అక్కడ డ్వాక్రా గ్రూప్పు, వెలుగు వారిని కూడా వేసి ఎవరైతే లబ్ధిదారులున్నారో వారికి డబ్బు ఇచ్చి అధికారుల ద్వారా సలహాలు, సూచనల ద్వారా ..... వ్యవసాయానికి సంబంధించినంతవరకు ఏ.డి, అగ్రికల్చర్ ఏ సీజన్‌కు ఏ పంట వెయ్యాలో, అక్కడ అవసరమైతే పూలతోటలు, కూరగాయలు పండించడం కోసం మంచి భూములున్నాయి. అయితే ఆ భూములు ఇప్పటి వరకు కూడా నిరుపయోగంగా ఉన్నాయి. ఇవాల్టి నుండి డా.రాజశేఖర రెడ్డి గారు చేసిన ఇందిర ప్రభ కార్యక్రమం తప్పకుండా విజయవంతమైనందు వల్ల రైతుల ఆనందానికి హద్దులు లేని విధంగా ఉన్నారు. వీటికి పూర్తి స్థాయిలో పెట్టుబడి పెట్టడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తప్పకుండా ఈ 2 లక్షల 72 వేల మంది లబ్ధిదారులకి అన్ని రకాలుగా ప్రభుత్వ అండదండలుంటాయని తెలియజేస్తున్నాను. ఇవ్వాళ మనం గమనించవలసిందేమిటంటే, భూమి ప్రాధాన్యం ఎంతైనా ఉంది. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అని చెప్పారు. మనిషి ఎంత డబ్బు సంపాదించినా అది గుర్తింపులోకి రాదు. ఒక ఎకరం పొలం ఉంటే సామాజికంగా గుర్తింపు వస్తుంది. దాని వల్ల జాతీయ భావం కూడా పెరుగుతుంది. ఒక ఎకరం భూమి ఉందంటే ఆ రైతు చిన్నకారు రైతైనా కూడా అతను ఏ రాష్ట్రం వాడో ఏ జిల్లా వాడో ఏ గ్రామం వాడో అనడాకి గుర్తింపు ఉంటుంది. ప్రతి ఒక్కరికీ కూడా రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకందరికీ కనీసం ఒక ఎకరం పొలమైనా ఇవ్వాలని మన

ముఖ్యమంత్రి డా.రాజశేఖర రెడ్డి గారు ఆలోచనతో ఉన్నారు. అటువంటి పథకాన్ని మనం ప్రవేశపెట్టాము కాబట్టి, ఈ భూ పంపిణీ కార్యక్రమంలో ఇవ్వాళ ఇచ్చిన 3 లక్షల 80 వేల ఎకరాలే కాకుండా రాబోయే రోజులలో వ్యవసాయానికి పనికొచ్చే ఎంత భూమున్నా ప్రభుత్వ ఆక్రమణలో ,అదే విధంగా ఫారెస్ట్ భూమి అయినా సరే వ్యవసాయ యోగ్యంగా ఉన్న భూమికి కొన్ని నియమ నిబంధనలను సడలించి ప్రతి ఒక్క వ్యక్తికి కనీసం ఒక ఎకరం పొలమైనా ఉండాలి, ఆ ఎకరం పొలంతో అతను సేద్యం చెయ్యాలి, అతను ఆ గ్రామంలో ఉండాలి. అతను ఆ గ్రామం నుండి బయటకి వెళ్లినా కూడా నాకు పలనా గ్రామంలో కొంత భూమి ఉంది, ఆ భూమి ఉండడం వల్లే నాకు ఆ గ్రామంలో సామాజిక గుర్తింపు వస్తుంద నే భావం అతనికి ఏర్పడుతుంది. కాబట్టి ఇటువంటి కార్యక్రమాన్ని శ్రీమతి ఇందిరా గాంధి గారి స్ఫూర్తితో రాజశేఖర రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈనాడు రాష్ట్రంలో రెండు యజ్ఞాలు మొదలు పెట్టారు. మొదటితి జల యజ్ఞం రెండవది భూ పంపిణి యజ్ఞం. జల యజ్ఞం ద్వారా 26 పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే దిశలో ఉన్నారు. భూ పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం అన రకాలుగా ముందుకు వెళ్తుంది. ఇందిర ప్రభే కాదు, ఇవ్వాళ చూసుకుంటే 16 కార్యక్రమాలు, 16 వ ముఖ్యమంత్రి అయిన రాజశేఖర రెడ్డి గారు పది నెలల కాలంలో 17 కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా ఉచిత విద్యుత్ దగ్గర నుండి తీసుకుంటే రైతుకు కరెంటు బకాయిలు, పన్నెండు వందల కోట్లు రూపాయలను రద్దు చేసి సహాసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో యూజర్ ఛార్జీలు, రాజీవ్ పల్లె బాట, పావలా వడ్డీకే మహిళలకు రుణాలు, మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించడం .. అది ప్రస్తుతం న్యాయస్థానంలో ఉన్నప్పటి కూడా కొద్ది రోజులలో వీరికి 5 శాతం రిజర్వేషన్ ద్వారా ఆర్థిక రంగంలో, సామాజిక రంగంలో ముందుకు రావడానికి అవకాశాలున్నాయి. పెండింగ్ ప్రాజెక్టులు 26 విషయమై గతంలో అనేక ప్రభుత్వాలలో చూసాము. ప్రపంచ బ్యాంకు నుండి కొన్ని వేల కోట్ల రూపాయలు మనం అప్పు తెచ్చాము. ఏ ఒక్క రూపాయి కూడా ఉత్పాదక రంగంలో ఖర్చు పెట్టలేదు. ఈనాడు 48 వేల కోట్లతో ప్రతి ఒక్క రూపాయి ఉత్పాదక రంగంలో మనం ఖర్చు పెట్టాము. గతంలో అనుత్పాదక రంగంలో ఖర్చు పెట్టారు కాబట్టి ఆనాడు ఆ ప్రభుత్వాలని విమర్శించారు. ఈనాడు డా. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఉత్పాదక రంగాల కోసమే 48 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెండింగ్‌లో ఉన్న 26 ప్రాజెక్టులను పూర్తి చేస్తే, 65 లక్షల ఎకరాల భూమికి నీరు వస్తుందని ఈ జలయజ్ఞాన్ని ప్రారంభించాము. ఇందులో ఎవరు ఎటువంటి విమర్శలకు తావు ఇవ్వడానికి వీలు లేదు. ఎవరో కొన్ని కుట్రలు కుతంత్రాలు చేసినప్పటికీ కూడా అది తాత్కాలికం . ఇందిర ప్రభ లో ఉన్న సుమారుగా మూడు లక్షల ఎనభై వేల ఎకరాల భూమిని పంచామంటే దానిలో వచ్చిన ఆదాయం, ఆహారోత్పత్తి కూడా 65 లక్షల ఎకరాలలో కూడా వస్తుంది. ఆ భూమికి నీరు ఇవ్వాలని ఈ కార్యక్రమం తీసుకురావడం గొప్ప పరిణామం. అలాగే రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ కార్యక్రమం కూడా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టారు. ఇటువంటి సమగ్ర భూమి అభివృద్ధి పథకం సిఎల్‌డిపి కార్యక్రమాన్ని ఇంధిర ప్రభ ద్వారా ఈ కార్యక్రమాన్ని తీసుకుంటున్నాము. మళ్లీ ఒకసారి అందరూ మననం చేసుకోవాలని కోరుతున్నాను. ఇది ఏ దేశ చరిత్ర చరిత్రలోనూ లేదు. ఆనాడు వినాబా బావే గారు భూ దానోద్యమం ద్వారా మన ఆంధ్రప్రదేశ్‌కి వచ్చి సుమారు రెండు లక్షల ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంచారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఇందిర ప్రభ ద్వారా ఆ విధంగా చేస్తున్నారు. నడవడానికి కూడా పనికి రాని భూములను కృష్ణా జిల్లాలో చూసాము. తిరువూరు, జగ్గయ్యపేట నియోజక వర్గాలలో ఉన్నాయి. భూమి అభివృద్ధి పథకం క్రింద జిల్లా అధికారులు ఒక కమిటీ ద్వారా చెక్‌లు, బ్యాంకులలో కూడా డబ్బులు వేసి ఖర్చుపెట్టుకునే విధంగా పేద రైతులకిచ్చారు. అటువంటి దానిని సాగులోకి తీసుకురావడం కోసం అన్ని చోట్ల పనులు చాలా స్పష్టంగా జరుగుతున్నాయి. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామంటే హర్షించదగిన విషయం.

(బెల్)

రాజీవ్ యువశక్తి కూడా పదహారు కార్యక్రమాలలో ఒకటి.

మ. 12.10

గుండె జబ్బు వున్న 12 సంవత్సరాల లోపు బాలబాలికలకు హైదరాబాదులోని గాంధీ, ఉస్మానియా మొదలైన హాస్పిటల్స్‌లో ఉచితంగా ఆపరేషన్స్ కొరకు ఏర్పాటు చేశారు. 2 లక్షల 50 వేల మందికి లబ్ది కలిగే విధంగా ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ ఏర్పాటు చేసుకున్నాము. అదే విధంగా ' రాజీవ్ నగరబాట ' కార్యక్రమం ద్వారా నగరంలోని మురికివాడలలో వుంటూ కాయకష్టం చేసుకునే వారు, ముఠా కార్మికులు, శ్రమ జీవుల అభివృద్ధి కొరకు, మురికివాడల అభివృద్ధి కొరకు ఖర్చు చేయడం జరుగుతోంది. ' ఇందిరా క్రాంతి కార్యక్రమం ' కూడా వుంది. ఈ పథకాన్ని జనవరి 8 వ తేదీ నాడు ప్రారంభించాము. డ్వాక్రా గ్రూప్స్ వారిని , వెలుగు వారిని డిఆర్‌డిఏ క్రిందకి తెచ్చి అనేక రకాలుగా వారికి లబ్ది చేకూరే కార్యక్రమం అమలుజరుపుతున్నాము. ' రాజీవ్ గృహకల్ప' పథకాన్ని ప్రవేశపెట్టాము. అనేక రకాల కార్యక్రమాలు ప్రవేశపెట్టాము. ఈ సంవత్సరం జనవరి 26 తేదీనాడు భూపంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం భారత దేశంలో మరెక్కడా, ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. నిజంగా ముఖ్యమంత్రిగారు ఏది చేసినా రికార్డే. భూ పంపిణీ కార్యక్రమం గతంలో ఎక్కడా లేదు. రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు గారు అన్ని జిల్లాలు తిరిగి యంఆర్‌వోలను, గ్రామాధికారులను జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు పిలిపించి , భూమి ఎంత కబ్జాలో వున్నదీ, ఎంత ఖాళీగా వున్నదీ, ఎవరు సేద్యం చేస్తున్నదీ, పట్టేదారు పాస్‌బుక్స్ వున్నదీ, లేనిదీ పరిశీలించారు. లక్ష ఎకరాల పైచిలుకు భూమి కబ్జాలో వున్నట్లు తెలగా , దానికి సంబంధించి వెంటనే జిల్లా అధికారులకు ఆదేశాలు యిచ్చారు. ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు జనవరి 26వ తేదీన భూపంపిణీకి ముహూర్తం పెట్టారు. సేద్యానికి ఉపయోగపడే భూమిని గత 10, 15 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ ఎటువంటి హక్కు లేకుండా , బ్యాంకులకు వెడితే ఋణాలు లభించకుండా వున్న వారు వున్నారు. వారికి హక్కులు కల్పించడం కోసం, వారికి పట్టేదారు పాస్‌బుక్స్ యివ్వడం కోసం , లక్షఎకరాలను భూపంపిణి చేయాలనే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

( బెల్ )

ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో రెవిన్యూ మంత్రిగారు రాష్ట్రం అంతాతిరిగి లక్షా 50 వేల ఎకరాల భూమికి పట్టేదారు పాస్‌బుక్స్ యివ్వడం జరిగింది. నేను యదార్థాలు చెబుతున్నాను. ఎవరినో పొగడడం కోసం చేయని పనులు చేసినట్లుగా చెప్పడం లేదు. చేసిన పనులే చెబుతున్నాను. లక్ష పట్టేదారు పాస్ బుక్స్ యివ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నా, ఒకే రోజు ఒకటిన్నర లక్షల పట్టేదారు పాస్‌బుక్స్ యివ్వడమే కాకుండా , అందులో ఒక లక్షా 12 వేలమంది మహిళలు వుండే విధంగా భారత దేశ చరిత్రలో మరెక్కడా లేని విధంగా చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ యస్. ఉదయభాను: ఇందిరా ప్రభ వాస్ట్ సబ్జెక్ట్ . మనం తీసుకుంటున్న కార్యక్రమాలను గురించి ప్రజలకు చెప్పాలి. పి.వి. నరసింహారావు గారు భూసంస్కరణలను అమలుచేశారు. శ్రీమతి ఇందిరాగాంధీ గారు బ్యాంకుల జాతియీకరణ, గరీబీ హటావో, మొదలైనవి చేశారు. ఆమె పేదల బ్రతుకుల్లో చైతన్యం రావాలని, వారి కళ్లల్లో ఆనందం రావాలని, భూపంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. భూపంపిణీ కార్యక్రమం అమలులో ప్రభుత్వ అండదండలు వుంటాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను. పేద, సన్న చిన్నకారు రైతులు వలసలు పోకుండా నిరోధించి వారికి జీవనోపాధి కల్పించేది ఇందిరా ప్రభ . అంతేకాకుండా భూ అభివృద్ధికి సంబంధించిన మౌలికసదుపాయాల కోసం గ్రామీణాభివృద్ధి శాఖ మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది. వారికి కావలసిన విత్తనాలు, బావులు, మోటర్లు , పొలాల చుట్టు బ్లాక్స్‌గా విభజించి ఫెన్సింగ్ వేయడం మొదలైనవి అందులో చేరివుంటాయి. 30, 40 సంవత్సరాల క్రితం భూములు యివి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడో కొండల్లో భూములు యిచ్చారు. వాటిని చదును చేయాలంటే లక్షల రూపాయల ఖర్చవుతుంది. 2 లక్షల 72 వేల కుటుంబాలకు 3 లక్షల ఎకరాల భూమి సేద్యయోగ్యమయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. సమగ్ర గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా నిధులు మంజూరు చేయడం కోసం

నాబార్డ్ ద్వారా యిచ్చిన రు. 500 కోట్లు సద్వినియోగం చేయడం కోసం , మొట్టమొదట రు. 200 కోట్లు గ్రాంట్ రూపంగా 10 శాతం లేబర్ కాంపొనెంట్ ద్వారా రిలీజ్ చేశారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రైతులకు, రైతుకూలీలకు స్వయం పరిపుష్టి కలిగించి , వారికి ఆర్థిక పరిపుష్టి కలిగే విధంగా రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడమే ఇందిరా ప్రభ లక్ష్యం . దీనికి ఈ డబ్బు ఖర్చు చేయడం వల్ల ఉత్పాదక రంగానికి మేలు జరిగినట్లవుతుంది. గత ప్రభుత్వాలలో అనుత్పాదక రంగాలలో డబ్బు తెచ్చి ఖర్చు చేశారు. ఈనాడు పనికి ఆహార పథకం, కాంటూర్ కందకాల జోలికి పోవడం లేదు. ప్రతి పైసా ఉత్పాదక రంగానికి ఖర్చయ్యే విధంగా చూస్తున్నాము. రు. 500 కోట్లతో ఏ విధంగా పనులు జరుగుతున్నాయో సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. కొన్ని యదార్థాలు చెబుతున్నాను. డెవలప్‌మెంట్ కావాలి. వ్యవసాయాభివృద్ధిపైన అందుకోసం దృష్టిని కేంద్రీకరించాలి. అమెరికాలో సైతం వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత యిస్తున్నారు. అమెరికా, జపాన్ లాంటి పెద్ద దేశాలలో బడ్జెట్‌లో వ్యవసాయానికి ఎక్కువ కేటాయించడం జరుగుతోంది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు వ్యవసాయానికి పెద్ద పీట వేయడం కోసం ఈ విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశలో కృషి చేయడం జరుగుతోంది. రైతులకు ప్రోత్సాహకాలు ఎక్కువగా వుంటే అభివృద్ధి కూడా ఎక్కువగా జరుగుతుంది. భారతదేశం మొత్తం మీదనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోతున్నది. ఇందిర ప్రభ లక్ష్యాలకు పరిశీలించవలసి వున్నది.

( బెల్ )

ఈ ప్రాజెక్ట్ ఒక్కసంవత్సరంలో పూర్తి కాదు. రాష్ట్ర ప్రభుత్వం రు. 500 కోట్లు మూడు సంవత్సరాల్లో ఖర్చు చేస్తోంది. అసైన్డ్ భూములను, నిరుపేదలు తమ స్వంత భూములను సమగ్రంగా అభివృద్ధిపరచుకొని , ఉత్పాదక ఆస్థులను సంపాదించుకునే వినూత్న పథకం యిది. మొదటి సంవత్సరం ప్రారంభించాము. రు.200 కోట్లు రిలీజ్ చేశాము. కార్యక్రమం కొనసాగుతోంది. ఈమూడు సంవత్సరాల కాలంలో 3 లక్షల 80 వేల ఎకరాల భూమిని నూటికి నూరు శాతం సేద్యంలోకితీసుకురావాలనే దృఢ సంకల్పంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోంది. 3 లక్షల 94 వేల ఎకరాల భూమిని సేద్యయోగ్యం చేయడానికి రు. 500 కోట్లు సరిపోకపోతే మూడు సంవత్సరాల తరువాత ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో, అకుంఠిత దీక్షతో ముందుకు పోతుంది. పేదలు, బడుగు బలహీన వర్గాల వారు, వ్యవసాయకూలీలు కష్టపడి పనిచేస్తారు. వారికి తెలుసు పంటలు ఎలా పండించాలో. ఏవిధంగా లాభాలు సంపాదించాలో వారికి తెలుసు. భూస్వాములకుబ ఎంత సహాయం చేసినా కౌలుదారులకు యివ్వడం తప్ప స్వయంగా వ్యవసాయం చేయరు. పేద వర్గాల కోసం ఎంత ఖర్చు చేసినా ఉపయోగం వుంటుందనే మంచి వుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోంది. అదే విధంగా ఈనాడు 9270 బ్లాక్స్ గుర్తించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వీరికి ట్రైనింగ్ క్లాసులు ప్రవేశపెట్టారు. ట్రైనింగ్ క్యాంప్‌లు పెట్టి భూమిని అభివృద్ధిపరచే ప్రక్రియలో వారికి ట్రైనింగ్ యిచ్చి అన్ని రకాలుగా వారిని ముందుకు తీసుకుపోతున్నారు. ఎడి, అగ్రికల్చర్ వారానికి రెండురోజులు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. మనం ఈ పథకం ప్రారంభంలోనే వున్నాము. దీన్ని మోడల్‌గా తీసుకున్నాము. రాబోయే రోజుల్లో పేదప్రజలకు భూములు యింకా ఎక్కడైనా యివ్వాలా? చిన్న వారికి సామాజికంగా గుర్తింపు రావాలంటే ఫలానా గ్రామంలో ఎకరమో, అరెకరమో పొలం వుండాలి. నా ఊరు, నా భూమి, నా ప్రాంతం అనే భావం అప్పుడే అతనిలో ఏర్పడుతుంది. వారికి అన్ని రకాల అండదండలు ప్రభుత్వం ద్వారా వుండే విధంగా ప్రభుత్వం కార్యక్రమం చేస్తోంది. ఇందిరా ప్రభ ద్వారా 90 శాతం గ్రాంట్ రూపంగా ఎటువంటి హామీలు లేకుండా 10 శాతం శ్రమ శక్తి రూపంలో లబ్దిదారుల నుండి విరాళాలను సమీకరించడం జరుగుతున్నది.10 శాతం విరాళాన్ని కార్పస్‌గా గ్రామీణ సంస్థల వద్ద డిపాజిట్ చేయడం జరుగుతోంది.

మ 12.20

అదే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారిని కూడా అనేక రకాలుగా వారికి మోటివేషన్ చేసే సదుపాయాలు కూడా కలుగచేస్తున్నారు. ఇవ్వాళ మా ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములు దళిత, పేద వర్గాలకు సంబంధించిన స్వంత భూమిని అభివృద్ధి పరచి ఆ భూమిని అందుబాటులో ఉన్న వనరుల ద్వారా సాగునీరు అందించి సశ్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యంతోను, వారి కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టిత కలిగించి వారిలో అభద్రతా భావాన్ని తొలగించి వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష. తప్పకుండా ఈ కార్యక్రమాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యం తీసుకు వస్తామని ముందుగానే ముఖ్యమంత్రి చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదే. ఇందిరమ్మ కన్న కలలు ఇవే. ప్రతి రాష్ట్రంలోనూ పేద వర్గాలకు సహాయం చేయాలని మొట్టమొదటిసారిగా పేద వర్గాలకు గృహసదుపాయం అని ఆనాడు ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టారు. మన రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ మొట్టమొదటిసారి ''కాలనీ ఇళ్లు '' పేరుతో ప్రవేశ పెట్టారు. దానిని ఇవ్వాళ్టికి కూడా మనం మర్చిపోవడం లేదు. బలహీన వర్గాల గృహ సముదాయం ప్రవేశ పెట్టి ఇందిరమ్మ స్ఫూర్తితో తీసుకున్నాము. ఆనాడు బ్యాంకులు జాతీయం చేశారు. ఒకప్పుడు గొప్పగొప్ప వారికి, డబ్బున్న వారికి, భూస్వాములకు, ధనిక వర్గాల వారికి బ్యాంకులు అప్పులు ఇచ్చేవారు. అటువంటి బ్యాంకులను జాతీయం చేసి గరీబో హటావో అంటూ 20 సూత్రాల పథకాన్ని తీసుకు వచ్చిన మహోన్నతమైన వ్యక్తి శ్రీమతి ఇందిరమ్మ. అటువంటి వారిని మనం మర్చిపోకూడదు. పేదప్రజల ఆశాజీవి ఇందిరమ్మ. చివరి రక్తపు బిందువు వరకు పేద ప్రజల కొరకు జీవించి దేశం కోసం ప్రాణాలు ధారపోసింది. అటువంటి వారి స్ఫూర్తితో ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఇందిరమ్మ పేరుతో తీసుకున్నారు అంటే ఎంతో అదృష్టవంతులు. దీనిని ప్రతిపక్షం వారు అనేక రకాలుగా మాట్లాడడం అర్థ రహితం. మనం ప్రోత్సహించాలి. శ్రీమతి ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నాను.

(బెల్)

ఒక మంచి కార్యక్రమం మనం ఇవ్వాళ భూమి లేని నిరుపేదలకు ఇచ్చిన దానినిఅభివృద్ధి చేసుకుంటున్నాము. అదే విధంగా నిరుపేద వారు చేసుకునే భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చాము. ఇంకో మంచి కార్యక్రమం మన రాష్ట్రంలో ఉంది. అనేక మంది రాష్ట్రంలో పేద ప్రజలు బడుగు వర్గాల వారు ఉన్నారు. వారికి ఇళ్ల స్థలాలు ఎన్నడో ఇచ్చాము. ఇవ్వాళ అనేక చోట్ల పట్టణాలలో కానీ, గ్రామాలలో కానీ కుటుంబ సభ్యులు పెరిగిపోయారు. వారికి కూడా రాబోయే రోజులలో తప్పకుండా రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో హౌస్ సైట్స్ కావాలని అడుగుతున్నారు. హౌస్ సైట్స్ మంచి కార్యక్రమం కాబట్టి రాష్ట్రం అంతా అనేక చోట్ల భూమి ఉంది. అవసరం అయితే ప్రభుత్వ భూమి సరిపోకపోతే ప్రైవేటు భూమి కొనుగోలు చేసి తప్పకుండా హౌస్ సైట్స్ ఇచ్చినట్లయితే, ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లయితే బాగుంటుంది. మనకు హౌసింగ్ ప్రోగ్రామ్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 8 లక్షల ఇళ్లు ఇచ్చారు. హౌసింగ్ ప్రోగ్రామ్ కూడా విజయవంతం కావడానికి అవకాశం ఉంటుంది. ఇందిర ప్రభ కార్యక్రమం రాష్ట్రంలో ఎంతో విజయవంతం అవుతోంది. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఇందిర ప్రభ రాజశేఖర రెడ్డి గారు ప్రవేశ పెట్టారు.

304 నియమం క్రింద మాట్లాడడానికి అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ):- అధ్యక్షా, ఈ రోజు విప్ గారు చాలా సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఇందిర ప్రభ అని చెప్పి చాలా ఎక్కువగా భ్రమ కలిగించే విధంగా మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- అరుణ గారూ వారు చాలా సుదీర్ఘంగా చెప్పారు కదాః మీరు దానిని బ్రీఫ్‌గా ఎలా చెప్పగలుగుతారో చూపించండి.

(సభలో నవ్వులు)

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, నేను కూడా చెప్పాలనుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):– అధ్యక్షా, మా సభ్యురాలు చాలా బ్రీఫ్‌గానే చెప్పారు వారి ప్రభుత్వం గురించి. ఇందిర ప్రభ అంతా భ్రమ అని ఒక్క మాటలో చెప్పారు.

శ్రీమతి పి. అరుణ:– Thank you. ఈ రోజు ఇందిర ప్రభ అని చెప్పి ప్రజలను ఇందిర భ్రమలో పెట్టేసి కనీసం ఒక్క ఎకరం భూమి కూడా కొనకుండా ఉన్న భూమినే సప్లయ్ చేసి ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి పంథాలో చేస్తున్నాము అని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నది ఈ ప్రభుత్వం. ముఖ్యంగా ఇందిర రాజ్యం వస్తుంది, ఇందిర పరిపాలన వస్తుంది అని మీరు చెప్పడం జరిగింది. మీరు లక్ష ఎకరాలు కొంటాము అన్నారు. లక్ష ఎకరాలు కాదు కదా ఎక్కడా కూడా ఒక్క సెంటు భూమి కొన్న ఆధారం చూపించగలరా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇందిర ప్రభ అని చెబుతున్నారు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటి నుంచి పేర్లు మార్చే కార్యక్రమంలో ఉన్నారు. ఎందుకంటే ప్రతి దానికి రాజీవ్ యువసేన, సోనియా యువ సేన, ఇందిర బాట అని ఏదో ఒక కార్యమ్రం పేరు పెడుతున్నారు. దీనికి కూడా కొత్త పేర రాలేదు. ముఖ్యమంత్రి గారికి రామనామ జపం చేస్తే అయినా కొంత పుణ్యం పురుషార్థం కలుగుతుంది. సోనియా జపం, ఇందిరమ్మ జపం చేస్తు అధికారం కోసం తాపత్రయపడే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. మేము చాలా విచారిస్తున్నాము. ఈ రోజు పేదల కోసం ఈ ప్రభుత్వం వచ్చింది, పేద ప్రజల కొరకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాము అని ప్రభుత్వం చెప్పుకుంటోంది. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఒక్క సెంటు భూమి కూడా ఎక్కడా కొనకుండా ఎవరైతే పేద వారు ఇప్పటి వరకు దున్నుకుంటున్నారో వారందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చి ఈ భూమి మీకు ఇస్తున్నాము అని చెప్పి ప్రజలను మోసం చేశారు. మా గ్రామంలో ఒక సామెత ఉంది. ''అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా'' – 25 సంవత్సరాలు, 30 సంవత్సరాలుగా దున్నుకుంటున్న భూమిని మా ప్రభుత్వం, మీ ప్రభుత్వంలో కూడా వారికి లీజ్ పట్టాలు ఇవ్వడం జరిగింది. వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. దానిని ఈ రోజు ప్రభుత్వం పట్టాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటోంది. ఈ రోజు ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే గత ప్రభుత్వం ఆర్.ఐ.డి.ఎఫ్ ద్వారా, ఎస్.సి సొసైటీస్ ద్వారా ల్యాండ్ పర్చేజింగ్ చేసిన విషయం ఒక్కసారి సభ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే గత ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి కులాల వారిని ఆదుకోవాలని చెప్పి ఎస్.సి సొసైటీల ద్వారా, హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా భూములను కొని చదును చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. భూమి కొనకుండా ఉన్న భూమికి పట్టాలు ఇచ్చి మీ ప్రభుత్వం ఇందిర ప్రభ అని గొప్పలు చెప్పుకొంటోంది. మీరు రెండు లక్షల ఎకరాలు బాగుచేస్తాము అంటున్నారు. రు.500 కోట్లు ఖర్చు చేస్తాము అంటున్నారు. మొదటి ఫేజ్‌గా రు.200 కోట్లు రిలీజ్ చేశాము అన్నారు. ఎక్కడ చేశారు? ఏ గ్రామంలో చేశారు? వాటర్ షెడ్స్ చేస్తున్నారా? పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ చేస్తున్నారా? లేక ఏ అధికారులు చేస్తున్నారో చెప్పవలసిందిగా సభా ముఖంగా కోరుతున్నాను. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ రాజ్యం వస్తుంది, చాలా కార్యక్రమాలు చేసుకుందాము అని చెప్పి మీరు అధికారంలోకి వచ్చారు. పాలెగాళ్ల రూపంలో వచ్చారు. వచ్చిన తరువాత పేదవారికి ఎక్కడ ఏ కార్యక్రమం చేశారు? ముఖ్యంగా ఇందిర ప్రభలో మీరు ఏవైతే కార్యక్రమాలు తీసుకున్నారో చెరువులు బాగు చేసుకోవడం కానీ, అదే విధంగా పర్యావరణం క్రింద మొక్కలు పెంచే కార్యక్రమం, చెరువు కట్టలు వేసుకోవడం కానీ, పంటలు పండించుకోవడం కానీ కొన్ని పథకాలు ఉన్నాయి. వాటిని మీరు ఏ అధికారులతో చేస్తున్నారు? పంచాయతీ రాజ్ అధికారులతో చేస్తున్నారా? వాటర్ షెడ్ అధికారులతో చేస్తున్నారా? లేక ఏదైనా మీరు సపరేట్‌గా చేస్తున్నారా? తెలియజేయాలని కోరుతున్నాను. మా నియోజక వర్గంలో వాటర్‌షెడ్స్ ఉన్నాయి. పర్యావరణంలో మొక్కలు పెంచే కార్యక్రమంలో గ్రామదేవుపల్లిలో మూడు లక్షల మొక్కలు తీసుకున్నాము. 50 కి. మీ దూరంలో వెదురువాడ గ్రామంలో పెంచే కార్యక్రమం చేస్తే రైతులు ఎక్కడ నుంచి వస్తారు? ఎలా తీసుకు వెళతారు అని చెప్పి సభా ముఖంగా అడుగుతున్నాను. ఎందుకంటే ఈరోజు ఇందిరప్రభ అని చెప్పుకుంటున్నాము.

మ.12.30

లేకపోతే రాజీవ్ గాంధీ యువశక్తి అని చాలా ఎక్కువ చెప్పారు. చెప్పుకోడానికి ఏం లేక చేసిన అభివృద్ధి లేక పేర్లు అన్నీ మార్చుకుని అధికారంలోకి వచ్చి రామనామ జపం చేస్తే, ప్రజలు చూస్తున్నారు.

నేను ఒకటే కోరుతున్నాను. ఈరోజు ఏవైతే భూములు ఉన్నాయో వాటిని పేద వారికి మళ్లీ కొని పంచాలి. అంతేకాదు. ఎసైన్‌మెంటు కమిటీలలో ఛైర్మన్‌లుగా గౌరవ శాసన సభ్యులు ఉంటారు. చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేలు ఛైర్మన్‌లుగా ఉంటే వారిని పిలవాలి. గౌరవ సోదర శాసన సభ్యులు అయ్యన్నపాత్రుడు గారు అసైన్‌మెంటు కమిటీలో ఉంటే ఆయనను పిలవకుండా, కనీసం ఆయన సంతకం లేకుండా భూములను పంచే కార్యక్రమం చేశారంటే ఇంతకన్న సిగ్గు చేటైన విషయం ఇంకేం ఉంటుంది? ఆయన సంతకాలు లేవు. ఆ రోజు ఆ కార్యక్రమం పెట్టారు. ఆయన సంతకాలు లేకుండా ఎసైన్‌మెంటు కమిటీలో భూములను ప్రభుత్వం ఎలా పంచింది?

అధ్యక్షా, ఈ పథకంలో చాలా లోపాలున్నాయి. వాటర్ షెడ్ పెడుతున్నారు. వాటర్‌షెడ్‌లో ఎమ్మెల్యేలు గాని, లోకల్ సభ్యులు గాని ఎవరో తెలియడం లేదు. ఆ సభ్యులు ఎక్కడ ఏం పనులు చేస్తున్నారో తెలియదు. ఎసైన్‌మెంటు కమిటీలో భూములు ఎవరికి ఇచ్చారో తెలియదు. గ్రామ సభలు వేసుకుని గ్రామ అవసరాలు తీర్చుకుని సభలు చేయవలసిన అవసరం ఉంది. ఒక్క మీటింగు అయినా, ఒక్క గ్రామ సభ అయినా నిర్వహించారా? ఎందుకంటే ఎక్కడ ఏం పనులు జరుగుతున్నాయో, ఏ కార్యక్రమాలు చేస్తున్నారో తెలియదు .

ఇప్పుడు వాల్టా చట్టం ఉంది. బోర్సు వేస్తామని చెబుతున్నారు. వాల్టా చట్టం ఉన్నపుడు బోర్సును ఎట్లా అనుమతిస్తారు? బోర్సు వేయాలంటే ప్రభుత్వ అనుమతి కావాలి. బోర్లు గాని, మొక్కలు పెంచే కార్యక్రమం గాని ఏ రకంగా చేయాలనేది మీరిచ్చిన నోట్‌లో తెలియజేయలేదు. అందువల్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం ఉంది. ఎస్‌సి కార్పొరేషను ద్వారా గత ప్రభుత్వం తీసుకున్న ఆర్ఐడిఎఫ్ వర్క్సు అన్నింటినీ కేన్సిల్ చేసి, మళ్లీ కొత్తగా వాళ్ల నాయకులను పెట్టే పరిస్థితి వుంది. ముఖ్యంగా నా నియోజకవర్గంలో ముచ్చెర్ల అనే గ్రామం ఉంది. అక్కడ పంచాయతీరాజ్ ట్యాంకులను కూడా ఈ వాటర్‌షెడ్ కింద చేస్తున్నారంటే ఈ ప్రభుత్వాన్ని ఆలోచించుకోమని సభ ద్వారా కోరుతున్నాను. ఈ రోజు ఈ కార్యక్రమాలన్నీ పేద ప్రజల కోసం చేయాలి. ఏ నాయకుల కోసమో, అధికారుల కోసమో చేసేది కాదు. ఎవరో చెబితే చేసేది కూడా కాదు. గ్రామ సభలు నిర్వహించాలి. ఆ కమిటీలో ఉన్న సభ్యులందరినీ కూర్చోబెట్టాలి. అలా కాకుండా అధికారులే కూర్చుని, వారికి నచ్చిన వ్యక్తులను కూర్చోబెట్టుకుని, వర్క్సు శాంక్షను చేసుకుని చేస్తున్నారంటే దాని మీద ప్రభుత్వం ఆలోచించుకోవాలి.

అధ్యక్షా, అలాగే సోషల్ ఫారెస్ట్రీ కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. దీని కింద నిధులు మంజూరు చేస్తే మొక్కలు వాటర్‌షెడ్ ఏరియాలోనే పెంచాలి. ఆ విధంగా పెంచవలసిన అవసరం ఉండగా అలా కాకుండా, వేరే కాంట్రాక్టరుకు ఇచ్చి, ఎక్కడ నుంచో మీరే తెచ్చుకోండి, తెచ్చుకుని దానిలో జమ చేసుకోండి అంటున్నారు. ఇది ప్రభుత్వ పథకమా? ప్రైవేటు వ్యక్తుల పథకమా? ప్రజలు ఆలోచిస్తున్నారు. పనులు చేయకుండా చేసేమని చెప్పి, రికార్డు చేసే పరిస్థితి వచ్చింది. ఆలోచించించండి. గౌరవ సభ్యులను కమిటీలో వేయండి. వారి దృష్టికి వీటిని పెట్టవలసిన అవసరం ఉంది. ఎక్కడ పనులు అవుతున్నాయో తెలియదు. ఏ కార్యక్రమాలు చేస్తున్నారో తెలియని పరిస్థితి.

గౌరవ సభ్యులు చెబుతున్నారు, ప్రభ వికసిస్తోందని. కాంగ్రెసు వారి ఇళ్లల్లో వికసిస్తోందో, లేక వారి కళ్లల్లో వికసిస్తోందో మాకైతే తెలియదు గానీ పేద ప్రజల ఇళ్లల్లో మాత్రం వికసించడం లేదు.

MR. SPEAKER : Please conclude.

శ్రీమతి పి. అరుణ : ఇందిరా ప్రభ అన్నారు. పేర్లు ఏవైనా కావచ్చు. గన్నవరం అనే గ్రామంలో కోట్ల రూపాయలు విలువైన సీలింగు భూమిని ఆక్రమించుకున్న విషయం న్యూస్‌పేపరులో వచ్చింది. వెలుగులోకి వస్తే చిక్కులు వస్తాయని అందులో వచ్చింది. ముఖ్యంగా నేను కోరేది, గిరిజన సోదరులున్నారు నా నియోజకవర్గంలో. నా నియోజకవర్గంలో గిరిజన గ్రామాలున్నాయి. వారికి పట్టాలైతే ఇచ్చారు గానీ, భూమిని ఎక్కడా పంచలేదు. గత 10-15 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. వేరే వాళ్లు వచ్చి, కొనుక్కుని సాగు చేసుకుంటూ వుంటే, అదిగో ఆ కనుచూపు మేరలో మీ పట్టా భూములున్నాయని చూపిస్తున్నారు , అసలైన గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. అసలు ఈ పథకం ఎస్‌సి, ఎస్‌టి ల కొరకు పెట్టింది. వారికి భూమి ఇవ్వకుండా ఆ పేరు మీద పెద్దలు ఆక్రమించుకుని లబ్ధి పొందే పరిస్థితి వుంటే దానిని పరిగణనలోకి తీసుకోవాలి. అనంతగిరి మండలంలో కొన్ని గ్రామాలున్నాయి. భూమి పంపిణీ కార్యక్రమానికి నేను వెడితే, ''అక్కా, భూములు ఇస్తున్నారు గానీ అవి ఎక్కడున్నాయో ఆర్ఐ గాని, సర్వేయరు గాని చూపించడం లేదు'' అని మా ముందే అధికారులను నిలదీసే పరిస్థితి వచ్చింది. కాబట్టి, ముందు మీరు భూమిని చూపించండి. వాళ్ల అభివృద్ధి కోసం ప్రయత్నం చేయండి. వాళ్లకు ట్రైనింగు ఇవ్వండి. ఏమీ లేకుండా మా నాయకులు వచ్చి చేస్తారంటే, పేద ప్రజలకు న్యాయం ఎలా చేస్తారు?

నేను కోరేది, ఈ రోజు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూములను అన్నింటినీ సాగులోకి తేవలసిన అవసరం ఉంది. ఈ రోజు ల్యాండ్ డెవలప్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఐడెంటిఫికేషను ఎవరు చేస్తారు? ఎమ్మార్వో చేస్తాడా? అగ్రికల్చర్ ఆఫీసరు చేస్తాడా? వాళ్లని అడిగితే వీళ్లంటారు. వీళ్లని అడిగితే వాళ్లంటారు. సరైన అవగాహన ఆఫీసర్సుకి కూడా లేని పరిస్థితి ఈ రోజు ఉంది. ఈ రోజు రూ.200 కోట్లు ప్రభుత్వం పెడుతోంది. ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసిన పరిస్థితి ఉంది. ఎమ్మెల్యేలకు గాని, లోకల్ సర్పంచులకు గాని ఎవరికీ తెలియదు. ఎవరో వచ్చి పని చేస్తూ వుంటే, ప్రభుత్వాన్ని శంకించాల్సిన అవసరం ఉంది. అంతే కాదు, ఈ రోజు గౌరవ సభ్యులు శాసన సభ్యులుగా తెలుసుకోవలసిన అవసరం ఉంది. మీటింగ్సు వేసే పరిస్థితులు లేవు. ఎక్కడి కూర్చుంటున్నారో ఎక్కడ పనులు అవుతున్నాయో తెలియదు. అసలైన నిరుపేదలు, షెడ్యూల్డు కులాలు, జాతుల వారికి సరైన న్యాయం జరగడం లేదు. బోర్సు వేయడం కొరకు వాల్టా చట్టానికి సవరణ చేయగలుగుతారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు ఈ ప్రభుత్వంలో కొత్తగా భూమిని కొనే ఆలోచన చేస్తారా? ఎందుకంటే లక్ష ఎకరాలన్నారు. లక్ష కాదు ఇంకా చాలా ఎకరాలున్నాయి. ఇంకా చాలామంది పేద వారున్నారు. వారికి కూడా మీరు చెప్పేరు, అధికారంలోకి వస్తే పేదల వాళ్లకు భూములు ఇస్తామని. పేద వాళ్లకు ఎప్పుడిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా నేను కోరేది రెండు పాయింట్సు.

సేద్యం చేసుకోవాలి. బోర్లు తవ్వడానికి వాల్టా కింద ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తోందా? నామ మాత్రంగా ఇచ్చే భూములలో చాలా వరకూ సేద్యానికి పనికిరాకుండా ఉన్నాయి. ప్రభుత్వం వాటిని తీసుకుని ప్రత్యేక సర్వే చేసి, అమౌంటు ఖర్చు చేసే ఆలోచనలో ఉందా? అసైన్‌మెంటు భూములన్నీ కుటుం బాల వారికి బృందాలుగా ఏర్పడి, వారి పనులు వారు చేసుకోవలసిన అవసరం ఉంది. సన్న, చిన్నకారు రైతులున్నారు. కాబట్టి వారిని కూడ దృష్టిలో ఉంచుకుని వాళ్ల పనులు వాళ్లు చేసుకునేలా కమిటీలుగా వేసి, ఆ రకంగా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మీకు తెలుసు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు వాటర్ షెడ్స్ ప్రజల సహకారంతో ఆ కార్యక్రమం చేసే పరిస్థితి ఉంది.

మ . 12 . 40

ఈ రోజు చాలా చెబుతున్నారు . ఈ రోజు ఎక్కడా కమిటీలు లేవు . మా జిల్లాలో ఒక ఉదాహరణ చెబుతాను . మా జిల్లాలోని చీపురుపల్లి నియోజకవర్గంలో 20 వాటర్‌షెడ్ కమిటీలు మొత్తం తీసివేసి కొత్త కమిటీలు తీసుకున్నారు

. మాకు అభ్యంతరం లేదు . కానీ బస్సు యాత్ర పెట్టారు . అందులో పని చేయకుండా ఉండేవారిని కూడా అందులో ఛైర్మన్‌గా ఎన్నిక కాబడిన అతను ఒక రు . 20 లక్షలు తీసి అజంతా, ఎల్లోరా, షిర్డీకి బస్సు తీసుకుని, సభ్యులు కానివారు కూడా వెళ్లారు . అలాంటి కార్యక్రమాలలో అవకతవకలు జరుగుతుంటే ప్రభుత్వదృష్టికి తేవలసిన అవసరం ఉంది . అలాంటి కార్యక్రమాల్లో వాటర్‌షెడ్ ఛైర్మన్‌ను తీసుకుని వెళ్లాలి గానీ ఇతర వ్యక్తులను తీసుకుని వెళితే తగుచర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఇందులో ప్రభుత్వం మరొకసారి ఆలోచించి, భూమి అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను .

శ్రీ ఎం . నరసింహ : అధ్యక్షా, ఇంధ్రప్రభ కార్యక్రమం మన రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది . దీనికి రు . 500 కోట్లు కేటాయించి, దీనిద్వారా 22 జిల్లాల్లో 3 లక్షల 94 ఎకరాల భూమి అభివృద్ధి చేయాలని ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశ్యంగా చెబుతున్నారు . అయితే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాలకు, తరతరాల నుండి అనుభవిస్తున్న భూములకు మాత్రమే ఈ ఇంద్రప్రభ కార్యక్రమం ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగింది . అది కాకుండా మొత్తం మన రాష్ట్రంలో 1 లక్ష 40 వేల ఎకరాల భూమి ఉంది . ఇందులో దాదాపు 60 లక్షల భూమి పంచడానికి అనుకూలంగా ఉంది కాబట్టి ఈ భూమి ఎన్ని సంవత్సరాలలో ఇప్పిస్తుంది అనేది ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను . మొన్న జనవరి 26వ తేదీన ప్రభుత్వం 1 లక్ష ఎకరాలు పంచాలని అనుకుంటే 1 లక్ష 50 వేల ఎకరాలు పంచింది . దానిని మా సిపిఎం పార్టీ హర్షిస్తున్నది . గత 50, 60 సంవత్సరాలుగా దున్నేవాడిదే భూమి అని, భూమిపై హక్కు కల్పించాలని , పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని అనేక సందర్భాలలో పోరాటాలు చేస్తున్న పరిస్థితి ఉంది . అదేరకంగా 60 లక్షల ఎకరాల భూమి మన రాష్ట్రంలో పంచడానికి అవకాశం ఉన్నదానిని ఖచ్చితంగా పంచాలని మేము చెబుతున్నాము . దేశంలో ఇప్పటివరకు 18 లక్షల ఎకరాల భూమి పంచారు . కానీ పశ్చిమ బెంగాల్‌లో 30 లక్షల ఎకరాలు పేదరైతులకు ఇచ్చి వారికి దానిపై రైట్ కల్పించారు . గ్రామ ప్రాంతాలలో దళితులకు, గిరిజనులకు పంచినభూమి సాగుచేసుకోడానికి , అభివృద్ధి చేసుకోడానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని చెబుతున్నాము . మనం పంచిన భూమిలో 35 శాతం, గుట్టలు, రాళ్లు, గోతులు ఉన్న పరిస్థితి ఉంది . దీనిని చదును చేసి ఖచ్చితంగా నీటి వసతి, కరంటు వంటి మౌలిక సదుపాయాలు అక్కడ కల్పించవలసి ఉంది . అనేక జిల్లాల్లో వేల ఎకరాల భూమి ఉంది . ఖమ్మం జిల్లాలో 4 వేల ఎకరాలు ఉంది . కరీంనగర్‌లో 12 వేల ఎకరాలు ఉంది . మొన్న జరిగిన ఈ భూ పంపిణీలో కూడా అనేకరకాల అవకతవకలు జరిగాయని చెబుతున్నారు . ఉదాహరణకు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో ఒక గ్రామంలో దళితులకు 135 మందికి 135 ఎకరాలకు పట్టా ఇచ్చారు . పేపర్లో చూపించారు . కానీ అక్కడ భూ కబ్జా ఉండి అర ఎకరానికి మాత్రమే పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన పరిస్థితి ఉంది . గ్రామాలలో అన్యాక్రాంతంగా ఉన్న భూమిని వినియోగించుకోడానికి ఆర్ ఓ ఆర్ స్కీము తెచ్చి పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాము . ఇంకొక రకమైన భూమి జాగీర్దార్లు, దొరల గతంలో కౌలుకు ఇచ్చి పట్టణాలకు వచ్చి మొత్తం ఆ కుటుంబాలు లేకుండా పోయిన పరిస్థితి ఉంది . ఆ భూములు మొత్తం దళితులు, పేదలు చేస్తున్నారు . వారు గత 50, 60 సంవత్సరాల నుండి చేస్తున్నారు కాబట్టి ఖచ్చితంగా వారికి దానిపై పట్టా ఇవ్వాలని కోరుతున్నాను . ఏదైతే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 12 లక్షల ఎకరాలు పంచారో మన రాష్ట్రంలో కూడా 60 లక్షల ఎకరాలు భూమి పంచడానికి అవకాశం ఉంది కాబట్టి పంచాలని కోరుతున్నాము . వెలుగు పథకం ద్వారా భూమి లేని నిరుపేద ఎస్‌సి, ఎస్‌టి లకు భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను . వ్యవసాయ కార్మికులకు, అదే రకంగా ఆర్ ఓ ఆర్ రంగారెడ్డి జిల్లాలో చూస్తే రెండువేల మంది ఈ స్కీముకు ప్రయోజనం పొందవలసిన వారు ఉన్నారు . ఇంకా మిగిలిన వున్న 60 లక్షల ఎకరాలు ఎప్పటిలోగా పంచుతారు ? దీనికి నిధుల కేటాయింపు ఎక్కడ నుండి తెస్తారని ఈ

5 సంవత్సరాలలో సంవత్సరానికి ఎంత పంచుతారు అని అడుగుతున్నాను . ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ జి దేముడు : అధ్యక్షా, ఇంద్రప్రభ మన ప్రభుత్వం ప్రవేశపెట్టినందుకు భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ తరఫున హర్షిస్తున్నాను . ఎందుకంటే ఈ రాష్ట్రంలోను, గతంలో కేంద్రంలోను చండ్ర రాజేశ్వర రావు, పుచ్చలపల్లి సుందరయ్య గారు వీరంతా వ్యవసాయ కార్మిక సంఘాల, రైతు సంఘాల ఆధ్వర్యంలో భూమి పంచాలనీ, దున్నేవాడికే హక్కు కల్పించాలని అనేక పోరాటాలు చేశారు . తమద్వారా ఇంకొక విషయం మనవిచేసేది ఏమిటంటే, కేంద్రంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉన్నపుడు ఇరకాటంలో ఉన్న భూముల పంపిణీ, బ్యాంకులు జాతీయం చేయడం వంటి అంశాలకు కమ్యూనిస్ట్ పార్టీ మద్దతు ఇచ్చారనే అంశం తమద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను . భూ పంపిణీ అనేది నకు 22 జిల్లాల్లో 7857 బ్లాకులలో 3 . 96 లక్షల ఎకరాల భూమిని రు . 500 కోట్లతో అభివృద్ధి పరచి 2 . 72 లక్షల కుటుంబాలకు లబ్ధి కలుగుతున్న పరిస్థితిలో డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు నవంబరు 19 న గుంటూరు జిల్లాలోని బొల్లాపల్లి మండలం ,సరికొండపల్లి గ్రామంలో ప్రారంభించారు . దీనిని జనవరి 26, రిపబ్లిక్ డే రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల స్పీడప్ చేసి అన్ని మండలాల్లో పట్టాలు ఇవ్వడం జరిగింది . 1 లక్ష 50 వేల పట్టాలు పంచి ఇచ్చినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను . ఇందులో ఒక అంశం, ఈ పట్టాలకు సంబంధించి చూస్తే గతంలో కమ్యూనిస్ట్ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాలతో, రైతు సంఘాలతో పోరాటం చేసి ఆక్యుపై చేసుకున్న వాటికి పట్టాలు ఇచ్చారు . గుడ్డికంటే మెల్ల మేలు . ముందున్న తెలుగుదేశం ప్రభుత్వం ఇంతకుముందు ఇస్తానని ఇవ్వలేదు . ఈ ప్రభుత్వమయినా, ముందే భూములు ఇచ్చారు . సంతోషం . ఇచ్చినందుకు , వారికి భూమిపై పూర్తి హక్కు కలిగించినందుకు నేను ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను .

మ.12.50

ఇంకా రకరకాలైన భూములు వున్నాయి. ఆక్యుపై చేసిన భూములనే మీరు పంచారు కాని ఇంకా ప్రభుత్వ బంజరు భూములు, దేవాదాయ భూములు, సీలింగ్ భూములు వున్నాయి. సీలింగ్ భూములలో మీరు పట్టాలు ఇచ్చారు కాని ఆ భూమి ఎక్కడుందో మీరు చూపించలేదు. మీరు ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, మైనారిటీలకూ భూములనిచ్చారు. ఇంకా అటవీ బంజరు భూములు వున్నాయి, కాలువ పోరంబోకు భూములున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో సి.ఎ.డి. భూములున్నాయి. కొల్లేరు భూములు అన్యాక్రాంతమైపోయినవి వున్నాయి. ఆ భూముల మీద కూడా ప్రభుత్వం దృష్టిని సారించాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ఇక్కడ ప్రభుత్వాన్ని అభినందించవలసిన అంశం ఏమిటంటే, అన్ని పార్టీలకూ అసైన్‌మెంట్ కమిటీలో స్థానం కల్పించి భూములను పంచే విధానం చాలా మంచిది. ఇట్లా చేయడం వల్ల అన్యాయం జరగదు. ఇంత వరకూ ఏ ప్రభుత్వం వస్తే, వాళ్ల వాళ్లకే పట్టాలు ఇచ్చుకుంటున్నారు తప్ప, వేరే వాళ్లకు ఇవ్వడం లేదు. కాని ఈ ప్రభుత్వం కమిటీలో అందరికీ స్థానం కల్పించడం వల్ల అందరికీ న్యాయం జరుగుతుంది. ఈ కమిటీలలో స్వచ్ఛంద సంస్థలు కూడా వున్నాయి.

దురదృష్టకరమైన విషయం ఏమిటంటే కొన్ని చోట్ల ఈ విధంగా జరగలేదు. కొంతమందిని పిలిచారు, కొంత మందిని పిలవలేదు. ఇది అధికారుల సమన్వయ లోపమే కాని, ప్రభుత్వ లోపంగా ఎక్కడా కనిపించడం లేదు. ఎక్కడైనా ఏమైనా తప్పులు దొర్లి వుంటే, వాటిని సరి చేసుకునే విధంగా ప్రభుత్వం అధికారులతో సమన్వయ పరుచుకోవాలి. నా నియోజక వర్గంలో ఎక్కడెక్కడ భూములిచ్చారో నాకు కూడా తెలయదు. సంతకాలు పెట్టమంటే పెట్టానుతప్ప భూములను చూపించలేదు. నా

నియోజక వర్గంలో గొలుగొండ్ల గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. శంకు స్థాపన జరిగింది. కాని కొంత మంది అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తుండగా, మరి కొంత మంది పని చేయడం లేదు. వారు ఈ కార్యక్రమాన్ని నీరు కార్చే విధంగా పనిచేస్తున్నారు. అటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఈ పథకం ఏ ఉద్దేశ్యంతో పెట్టామో, ఆ ఉద్దేశ్యం నెరవేరాలంటే అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలి, అన్ని చోట్లా ఈ కమిటీలలో అందరికీ స్థానం కల్పించినట్లయితే కార్యక్రమం సక్రమంగా నడవడానికి అవకాశం వుంటుంది. ఈ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల భూమి వుందని మన మందరమూ అనుకుంటున్నాము. ఈ భూమి పంపకాన్ని ఇంతటితో ఆపకుండా, రాబోయే 5 సంవత్సరాల కాలంలో మన రాష్ట్రంలో వున్న హరిజన, గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అందరికీ అందేలా చూడాలని కోరుతున్నాను.

భూములలో రకరకాలైన భూములున్నాయి. కొన్ని పనికి రాని భూములున్నాయి, కొన్ని మంచి భూములున్నాయి. అక్కడున్న భూమి పరిస్థితిని బట్టి అక్కడ ఏ పంట వేస్తే బాగుంటుందో నిర్ధారించి, అదే పంట వేయడానికి ప్రభుత్వం ఆలోచించాలి. అక్కడ అవసరం ఒకటైతే అధికారులు బలవంతంగా వారితో వేరే పంట వేయిస్తున్నారు. లబ్దిదారులకు అవసరమైన, ఆ నేల స్వభావానికి తగిన పంటను నిర్ధారించకుండా వేరే మొక్కలను అధికారులు వేయిస్తున్నారు. గతంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా దళితులకు భూములను కొని ఇచ్చారు. గిరిజనులకు ఐ.టి.డి.ఎ.ల ద్వారా భూములను కొని ఇచ్చారు.

అందువల్ల ఎస్.సి., ఎస్.టి.లకు ఎస్.సి. కార్పొరేషన్ ద్వారాను మరియు ఐ.టి.డి.ఎ.ల ద్వారానూ భూములను కొని ఇవ్వాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. అట్లాగే పెత్తందార్ల భూములను కొని ఇస్తామని అన్నారు. కాని ఇవ్వలేదు. అవి కూడా పేదలకు పంపిణీ చేయాలని కోరుతున్నాను. కొన్ని చోట్ల భూమి ఖరీదు ఎక్కువుండి, ప్రభుత్వం కేటాయించిన డబ్బు తక్కువగా వుంటోంది. అధికారులను భూమి కొనుగోలు చేసి ఇవ్వమంటే, మా దగ్గర అంత డబ్బు లేదు, మీరు తక్కువ రేటులో భూమిని చూపిస్తే మేము కొంటామని అంటున్నారు.

ప్రభుత్వానికి పేదల సంక్షేమం పైనా, ఎస్.సి., /ఎస్.టి.ల సంక్షేమం పైనా చిత్తశుద్ధి వుంటే భూమి ఖరీదు ఎక్కువున్న చోట్ల ఒక ఎకరమో, అర ఎకరమో తక్కువగానైనా వారికి కొని ఇచ్చి, వారి జీవితాలను పైకి తీసుకు రావాలని ప్రభుత్వానికి మనవి చేసుకుంటూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, గత అసెంబ్లీ సెషన్‌లో కూడా ఈ ' ఇందిరా ప్రభ ' కార్యక్రమం క్రింద చర్చించాము. అప్పుడు కూడా 304 మీద చర్చించాము. అప్పుడు చిన్నారెడ్డి గారు ఇచ్చిన నోటీసు మీద చర్చ జరిగింది. ఇప్పుడు మన శాసన సభ్యులు ఉదయభాను గారు ఇచ్చిన నోటీసు మీద చర్చ జరుగుతోంది. అప్పుడు మాకిచ్చిన ఆన్సర్, ఇప్పుడు ఇచ్చిన ఆన్సర్ రెండూ సేమ్. అదే ఆన్సర్‌ను మాకు జిరాక్స్ చేసి ఇప్పుడిచ్చారు.

మీరు అంకిత భావంతో ' ఇందిరా ప్రభ ' కార్యక్రమాన్ని అమలు చేస్తామని అన్నారు. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ అది ముందుకు పోనట్లుగా వుంది. నేను ఉపన్యాసం ఇవ్వకుండా, రెండు మూడు క్లారిఫికేషన్లు అడుగుతాను. గత సంవత్సరం నవంబరు నుంచి ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది. 22 జిల్లాలలో, 9270 బ్లాకులలో సుమారు 2,72,010 మంది లబ్దిదారుకు ఈ స్కీమ్ అమలు జరుగుతోంది. సుమారు 3,94,133 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. ఈ రోజు ఇచ్చిన నోట్‌లో 1120 బ్లాకులలో మాత్రమే పనులను మొదలు పెట్టామని అన్నారు. మిగిలిన 8,150 బ్లాకులలో ఎప్పటిలోగా పనులను

పూర్తి చేయాలని మీకు టార్గెట్ వుంది ? ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పుడు పూర్తి చేస్తారనే వివరాలను తెలపాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద రు.5 కోట్లను గత నవంబరులో కేటాయించాము, ఈ రోజు ఐ.టి.డి.ఎ., వెలుగు, ఎస్.సి. కార్పొరేషన్ల నుంచి, ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ నుంచి బియ్యం ఎలాట్ చేసాము, అవసరమైతే ఆ స్కీమ్‌ను కూడా వినియోగించుకోవచ్చునని అన్నారు. మీరు ఈ రు.500 కోట్లకు అదనంగా ఈ స్కీమ్స్ తీసుకున్నారా అనే వివరాలను ఇవ్వమని కోరుతున్నాను. ' ఇందిరా ప్రభ ' క్రింద అనేక కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఏ ఏ కార్యక్రమాలను చేపట్టారు ? అట్లాగే గత సంవత్సరం నవంబరు నుంచి లబ్దిదారులకు ట్రైనింగ్ ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఈ స్కీమ్ క్రింద ఎంత మంది లబ్దిదారులనుగుర్తించారు, ఎంత మందికి శిక్షణనిచ్చారు అనే వివరాలను తెలపాలని కోరుతున్నాను.

మన్య ప్రాంతంలో, ట్రైబల్ నోటిఫైడ్ ప్రాంతాలలో ఎంత మంది లబ్దిదారులను, ఎన్ని బ్లాకులకు ఈ ప్రభుత్వం గుర్తించింది ? ఎందుకంటే ఇంతకు ముందు ఈ సబ్జెక్ట్ డిస్కషన్‌కు వచ్చినపుడు ఇచ్చిన ఆన్సర్‌నే మళ్లీ ఇప్పుడూ ఇచ్చారు కాబట్టి, అప్పటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన డవలప్‌మెంట్‌ను చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా, స్టేట్ లెవెల్‌లో 'స్టేట్ రిసోర్స్ గ్రూప్' కమిటీని వేసారు. ఈ కమిటీ ఎన్నిసార్లు సమావేశమైంది ? ఇంకా అనేక డిపార్ట్‌మెంట్లను ఇందులో యాడ్ చేయాలి. గ్రామీణాభివృద్ధి, ఎస్.సి.,ఎస్.టి. సంక్షేమ శాఖలు, మైనర్, మీడియం ఇరిగేషన్ శాఖల ప్రతినిధులు ఈ కమిటీలో వుంటే బాగుంటుంది. కాబట్టి ఆ శాఖల నుంచి ప్రతినిధులను ఎస్.ఆర్.జి.లో వేసే అవకాశం భవిష్యత్తులో వుందా అనేది తెలపాలని కోరుతున్నాను.

జిల్లా స్థాయిలో ఒక కమిటీని వేసారు. ఆ కమిటీ పని చేయడం ప్రారంభించిందా ? మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రాజక్ట్ ఫెసిలిటేషను టీమ్‌లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆ టీమ్‌లు ఎన్ని గ్రామాలలో ప్రారంభించబడ్డాయి ? ఈ భూముల సాగు కోసం మీరు ఇస్తున్న నిధులు ఎన్ని, ఎన్ని అగ్రికల్చర్‌కనెక్షన్లను ఇచ్చారు ? గతంలోకూడా మీరు వీటిని ఇంప్లిమెంట్ చేస్తున్నారు కాబట్టి ఇందులో కొత్తవెన్ని, పాతవెన్ని అనే వివరాలను చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా ఎలక్ట్రిసిటీకి సంబంధించి పూర్తిగా సబ్సిడీ ఇస్తున్నారు. సబ్సిడీ రూపంలో ఎలక్ట్రిసిటీకి ఎంత డబ్బు చెల్లిస్తున్నారో చెప్పాలి. బ్లాకులలో కనీసం ఎన్ని ఎకరాల భూమి వుండాలో కూడా చెప్పాలి. ఎందుకంటే మీరు ఇక్కడ చెప్పిన దాంట్లో క్లారిటీ లేదు. ఒక బ్లాకులో ఎంతమంది లబ్దిదారులు వుండాలని ఆలోచన చేసారో చెప్పాలని కోరుతున్నాను.

మ.1.00

అదే విధంగా, జనవరి 26 ఈ సంవత్సరం ఒక లక్ష ఎకరాలు పంపిణీ చేసామన్నారు. చాలా వరకు రిపోర్ట్స్ ప్రకారంగా చూస్తే, పాత భూములు కబ్జాలో ఉన్నారో వారికి అందజేశామన్నారు. 1 లక్ష ఎకరాలలో ఇందిర ప్రభ క్రింద ఎంత మందిని చేర్చుకోవడం జరిగింది. ఎన్ని ఎకరాల క్రింద తీసుకున్నారు. ఈనాడు రు.500 కోట్లతో భూమిని చదును చేయడం కోసం ఎలక్ట్రిసిటి, పంప్‌సెట్ల కోసం అగ్రికల్చర్ సెట్స్ కొనడం, ఫర్టిలైజర్స్ కోసం రు.500 కోట్లు ఖర్చు పెట్టాలి. అందులో ఎంత ఖర్చు పెడుతున్నారు. ఎంత ఖర్చు పెట్టారో తెలపాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : మనిషయి పుట్టాక మంచిగా చేయాలి. రైతు మనుగడకి సార్ధకత సాధించుకోవాలి. రాష్ట్రం కొరకు జ్యోతిలా వెలగాలి, లేకుంటే అందులో ఆహుతి కావాలనే దృఢ సంకల్పంతో, కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం ఏర్పడిన

తరువాత మొట్టమొదటిసారిగా రైతు సంక్షేమమే కాదు, రైతు పక్షపాతిగా ఆనాడు ఇంధిరాగాంధి గారి గరీబీ హటావో నినాదంతో, స్ఫూర్తితో ఈరాష్ట్ర ముఖ్యమంత్రిగారు రాజశేఖర రెడ్డిగారు బంజరు భూముల్లో బంగారు పంట అనే నినాదంతో ప్రభుత్వ భూములను పేదలకు భూమిలేని నిరుపేదలకు పంచడమే కాకుండా, ఆ భూమిని సాగుకు అనుకూలంగా తీసుకురావడం ఈ ఇందిర ప్రభ కార్యక్రమం. ముఖ్యంగా, ఇంతకుముందున్న గత ప్రభుత్వానికి రైతు సంక్షేమం పట్టలేదు.రైతుకు సంబంధించిన జీవితాల్లో వెలుగును నింపాలనే ఆలోచన పూర్తిగా గాలికి వదిలి, వ్యవసాయం దండగఅని అప్పుడు ఒక మంత్రిగారు అన్నారు. తిన్నది అరగక ఆత్మహత్యలు అని ఒక పార్టీ వారి విమర్శల గురించి మనం పట్టించుకోవలసిన అవసరం లేదు. గత 9 సంవత్సరాల కాలంలో రైతుకు సంబంధించి ఏ ఒక్కకార్యక్రమం చేపట్టలేదు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం. దున్నేవాడిదే భూమి అనే విధంగా ' ఇందిర ప్రభ ' కార్యక్రమం ప్రారంభించింది. నేను రెండు, మూడు సూచనలు చేయదలచాను.

మానిటోరింగ్ మాత్రం సరిగ్గా లేదు. కాన్స్టిట్యూయన్సీని ఒక యూనిట్గా తీసుసకొని కనీసం ఆర్.డి.ఓ ఆ స్థాయికి తగ్గకుండా ఒక అధికారిని భూమి సాగు చేయడం కానీ, ఆ భూముల్లో ఇన్కమ్ జనరేటెడ్ యాక్టివిటి క్రింద ఏ విధంగా రైతుకు వక్తిగత స్వావలంభన సాధించడానికి చేయాలో, దానికిగాను ఒక అధికారిని మానిటోరింగ్కి పెట్టాలని, కేవలం ఒక కన్సైన్మెంట్ భూములే కాకుండా, సాగులేని భూములను కూడా సీలింగ్ చేయాలనీ, కొన్ని దేవాలయాలకు సంబంధించిన భూములన్నింటిని అభివృద్ధి పరచాలని, భూమిలేని నిరుపేదలకు పంచాలని తమ ద్వారా కోరుతున్నాను. దానికిగాను 'ఇందిర ప్రభ ' ప్రోగ్రామ్కి సంపూర్ణంగా మద్ధతు తెలుపుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, నమస్కారం తెలియచేస్తున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): ' ఇందిర ప్రభ ' పథకం నిరుపేదలకు ఉపయోగపడే పథకంఅని చెప్పే విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఇది చాలా మంచి కార్యక్రమం ఈ లక్ష్యం ఆచరణసాధ్యం కావాలి. ఏమైనా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి మా పార్టీ తరఫున అభినందనలు తెలుపుతున్నాను. అసైండ్ ల్యాండ్ని సాగులోకి తేవడానికి ఈ పథకం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇచ్చిన భూమి అంతా కూడా మెట్ట ప్రాంతాలలో ఉంది.

అటువంటి భూముల్లో పండ్ల తోటలు పెంచుకోవడానికి అవకాశం లేదు. దీని ద్వారా ఆదాయం పెంచాలంటే, నాలుగైదు సంవత్సరాలు తీసుకునే అవకాశం ఉంది. అందుకు ఈ ప్రభుత్వ భూములు లక్ష ఎకరాలు పంచాలన్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సిలకు నీటి సదుపాయం ఉన్న పల్లం భూమిని రెండు ఎకరాల చొప్పున కొనుగోలు చేసి పంపిణీ చేస్తే, కరువు సమస్య చాలా వరకూ పరిష్కారమయ్యే పరిస్థితి ఉంది. ఈవిధంగా భూములు పంచుతామంటున్నారు. భూములు లేకపోతే భూములు కొనుగోలు చేసి ఎస్.సి., ఎస్.టిలకు ఇస్తామన్నారు. ఎన్ని ఎకరాలు కొనుగోలు చేశారు. ఎన్ని ఎకరాలు పంచారు. సదరు వివరాలు తెలపవలసిందిగా కోరుతున్నాను. అసైండ్ ల్యాండ్స్ గతంలో గిరిజన ప్రాంతాల్లో అయితే, మాకు తెలిసిన సమాచారం మేరకు అక్కడ సాగు నీరుంది. సర్వే జరగలేదు. ఈ పథకం వచ్చిన తరువాత సర్వే చేశారు. పట్టాలు ఇచ్చారు. కొత్తగా భూములు పంచలేదు. తరువాత దీనిని అసైండ్ ల్యాండ్స్ కొరకు పరిమితం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో మా ఏజెన్సీ ప్రాంతాలలో తీసుకుంటే, సాగునీటి సదుపాయం ఉన్న సెటిల్మెంట్ భూములను పల్లపు భూములుగా తయారుచేయడానికి అవకాశం ఉంది. రైతులకు ఆర్ధికస్తోమత లేదు. అందువల్ల సాగులో రావడం లేదు. పొడి భూములుగా ఉంటున్నాయి, అందుకుగాను ఆర్ధిక సహాయం అడుగుతున్నారు. అటువంటి భూములను సాగులోకి తేవడానికి ' ఇందిర ప్రభ' నిధులు కేటాయిస్తే, దాని వల్ల తక్కువ సమయంలో ఆదాయం పెంచడానికి ఆస్కారం ఉంటుంది. ఈ ఇందిర ప్రభ పథకాలకు సంబంధించి 10 శాతం నిధులు మాత్రం గిరిజన ప్రాంతాలకు కేటాయించారు. మిగతా 40 శాతం నిధులు కూడా కేటాయించి నీటి సదుపాయం ఉండి సాగులేని బీడు భూములను పల్లం భూములుగా తయారుచేసుకోవడానికి రైతులకు ఆర్ధిక సహాయం అందచేయడానికి ప్రయత్నం చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఇప్పుడు భూములు కొనుగోలు చేయాలి. లేదంటే, 60 లక్షల ఎకరాల భూములు పంచుతామంటున్నారు. మెట్ట భూములు పంచినట్లయితే, అది ఉపయోగం లేదు. ఉత్తర ప్రదేశ్‌లో మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 6 మాసాల కాలంలో 7 లక్షల ఎకరాల భూమిని రైతులకు అందచేయడం జరిగింది. ఆ భూములకుగాను రైతులకు సహకారం అందించనట్లయితే, పెద్దల చేతుల్లోకి పోయే ప్రమాదం ఉంది. ఒక రైతుకు రు.18,000 చొప్పున ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. అంతేకాకుండా, ఎటువంటి భూములైనా పేద రైతులు సాగులోకి తేవాలి. సాగు చేయాలి. ఈ భూములను రైతులకు ఏమైనా మంజూరు చేస్తారా. ఆ విషయంలో ప్రభుత్వం పరిశీలించాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట ): ఈ ఇందిర ప్రభ కార్యక్రమం గురించి మాట్లాడే ముందు నేను మా నియోజకవర్గంలో వర్గల్ మండలంలో నర్సంపల్లి గ్రామంలో జరిగిన విషయం చెప్పదలచుకున్నాను. వర్గల్ మండలంలో నర్సంపల్లి గ్రామంలో 800 ఎకరాలు మాజీ ఐ.ఏ.ఎస్., అధికారి బోగస్ సొసైటీ ఏర్పాటు చేసి 800 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేశారు. నేను ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాను. స్వయంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ చేశాను. చీటింగ్ కేస్ పెట్టి భూములను ప్రజల ఫరంగా చేయాలని డిమాండ్ చేశాను. ప్రభుత్వం ఆ భూమిని తీసుకొని ఆ భూములను 'ఇందిర ప్రభ' క్రింద చేపట్టి ఆ భూమిని కూడా సాగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు మంచిని మంచిగా, చెడును చెడుగా మాట్లాడే అలవాటు నేర్చుకోవాలి. ముఖ్యంగా మన ముందు తెల్ల రంగు ఉంటే నల్లగా ఉంది, నల్లగా ఉందిఅని చెప్పడం సమంజసం కాదు. ఈ సందర్భంగా నేను తమ ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యులకు చెప్పదలచాను. వాస్తవంగా ఇందిరప్రభ అత్యంత మంచి కార్యక్రమం. రెండు దశాబ్దాల నుండి చూస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదు. ఈ కార్యక్రమాన్ని నడిపించే వారిని గౌరవించి, వారికి స్ఫూర్తి, ధైర్యం ఇవ్వాలి. అండగా నిలవాలి. విమర్శించడం సరికాదని తమ ద్వారా తెలుగుదేశం నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.
మ. 1.10

వారు గతంలో చేసిన పథకాల పేర్లను మార్చి ఈ నాడు చేస్తున్నట్లు చెపుతున్నారు. మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చేపట్టిన 'ఇందిరాప్రభ' కార్యక్రమాన్ని, గతంలో వారు(తెలుగుదేశం) ఆ పేరున చేశారని అడుగుతున్నాను. వారు చేస్తే, ఎన్నో వేల ప్రభుత్వ భూములు బీడువారి ఎందుకున్నాయో నేడో, రోపో వారు సభకు తెలియజేయాలి. ప్రభుత్వం చాలా కార్యాక్రమాలు చేస్తున్నప్పుడు, పోరంబోకు, అసైన్‌మెంట్ భూములను సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నా, గత 9 సంవత్సరాల దారిద్ర్యం మన రాష్ట్రానికి శనిలా దాపురించింది. ఇంటి దరిద్రం మొత్తం ఒక కోడి గుడ్డుని అమ్ముకొంటే తీరదు అని, చాలా కష్టపడాల్సి వస్తోంది. ఆ ప్రయత్నంలోనే 'ఇందిరా ప్రభ' కార్యక్రమాన్ని తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున, నూతనంగా ఎన్నికైన శాసనసభ్యుల తరఫున స్వాగతిస్తున్నాము.

మనం బట్టల షాపుకి వెళ్లి బట్ట కొనుగోలు చేసి దాచిపెట్టుకొంటే సరిపోదు. దాన్ని కుట్టించి ధరిస్తేనే బాగుంటుంది. అలాగే ప్రభుత్వం పేద ప్రజలకు భూమి ఇచ్చి సరిపెట్టడం కాకుండా, దాన్ని సాగులోకి తీసుకురావడానికి సహాయం చేయాలి. అలా చేయకపోతే ఆ భూమికి ప్రయోజనం ఉండదు. ఈ ఇందిరా ప్రభ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన భూముల లక్ష్యం నెరవేరుతుంది. రాజకీయంగా అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికి ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను అభినందించాల్సి ఉంది. ఇందిరాగాంధీ గారు ప్రధానిగా ఉన్న కాలంలో ఇచ్చిన అసైన్డ్ భూములకు, నేడు మన రాజశేఖరరెడ్డి గారు, తెలంగాణా రాష్ట్ర సమితి, కాంగ్రెస్ ఉమ్మడి ప్రభుత్వం లో 'ఇందిరా ప్రభ' పేరుతో ఆనాడు ఇచ్చిన భూములకు మోక్షం లభించడం గర్వించతగ్గ విషయమని తెలియజేస్తున్నాను. మేము మొన్న ధర్మాజీ పేట గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించడానికి వెళ్లాము. 1975,76వ

సంవత్సరాల్లో ఇందిరా గాంధీ హయాంలో సోలీపేట రామచంద్రారెడ్డి గారు అస్సైన్డ్ భూములను ఇచ్చారు. ఆ భూములు అడవుల్లాగా మారిపోయాయి. నేడు ఈ పథకాన్ని యింప్లిమెంట్ చేయడానికి వెళ్లినప్పుడు, అక్కడ ఉన్న దళితులు చాలా సంతోషించారు. మళ్లీ ఆమె పేరుతోనే ప్రారంభమైన పథకం ద్వారా నేడు సాగుకి మోక్షం లభించడమన్నది వారికి చాలా ఆనందం కల్గించింది. అలాగే సోలీపేట రామ చంద్రారెడ్డి గారిది, నాదీ కూడా ఒకే గ్రామం కావడం, కూడా వారు సెంటిమెంట్‌గా తీసుకొని ఎంతో సంతోషించారు. వారి కళ్లల్లో ఆనందం కనిపించింది. అధికార విషయంలో మానీటరింగ్ విషయంలో ఈ కార్యక్రమాలు వ్యవస్థలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. చెట్లు నరకడం, ప్లౌవింగ్, లెవలింగ్ కార్యక్రమాల్లో రైతులు చేపట్టారు. చేసిన పనులకు గాను బియ్యం ఇవ్వాలంటే, రాష్ట్రంలో రికార్డింగ్ చేసే ఎ.ఇ.లురారు. జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. ఎందుకంటే గరీబ్ (బీద)వారి కార్యక్రమాలు కాబట్టి. కాంట్రాక్టర్లు చేసిన కార్యక్రమాలైతే కమీషన్స్ వస్తాయని చేస్తారు. గరీబు వారి పనులు కాబట్టి కమీషన్స్ రావని, ఇంజనీరింగ్ సహకరించడం లేదు. ఈ విషయాలు రాజశేఖరరెడ్డి గారు పరిశీలించాలి. వెంటనే రికార్డు చేయించి డబ్బులు ఇప్పించాలి. ఈ పనుల మానిటరింగ్ కోసం ఒక మంచి అధికారిని నియమించి మండల స్థాయిలోఅక్కడ ఎమ్.ఎల్.ఏ.ల నాయకత్వంలొ ఒక కమిటిని వేసి మండలస్థాయి ప్రజా ప్రతినిధులను సభ్యులుగా వేసి ఈ కార్యక్రమం కొనసాగిస్తే, సక్సెస్‌ఫుల్ ఔతుంది. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చే అస్సైన్డ్ ల్యాండ్స్ కాకుండా ఎస్.సి.,ఎస్.టి., బి.సి. మైనారిటీలకు సంబంధించి, నిరుపేదలకు, ఇ.బి.సి.లకు అన్ని పథకం వర్తించేలా చేయాలి. ఎస్.సి, ఎస్.టి. కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు కుడా ఇందిరాప్రభ కార్యక్రమం అనుసయించాలి. వాటిలో బంగారు పంటలు పండించేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :– అధ్యక్షా, 'ఇందిరాప్రభ' కార్యక్రమంపై ఒక సుదీర్ఘమైన చర్చ జరిగింది. మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు పి.సి.సి. అధ్యక్షునిగా ఉన్నప్పుడు, ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు చాలా సభల్లో , చాలా సందర్భాల్లో రైతులు, రైతుల సమస్యల గురించి ఎక్కువగా చెప్పేవారు. ఆయన గుల్బర్గాలో ఎమ్.బి.బి.ఎస్. చదివారు. ఆయన రైతుల గురించి మాట్లాడడం , వ్యవసాయదారుల అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగింది. రాజకీయాల్లో తప్పదేమో అని నేను అనుకొన్నాను. కానీ వారు ముఖ్యమంత్రైన తరువాత, వారు తీసుకొన్న నిర్ణయాలు చూస్తుంటే, వారు డాక్టరుగా ఎంత వరకు ప్రాక్టీస్ చేశారో నాకు తెలియదు కానీ, he is more of practising farmer గా ఈ రోజు రాష్ట్రంలో ప్రజలు గుర్తించారని చెప్పడంలో నాకు ఆనందంగా ఉంది. ఉచిత విద్యుత్ పంపిణీ కానీయండి, ఇతరత్రా కార్యక్రమాలు ఒక ఎత్తు అయితే, ఇందిరా ప్రభ అనే కార్యక్రమం వంటి మంచి ఆలోచన, ఐడియా ఎవరికీ ఇంతకు ముందు రాలేదు. మనం బెనిఫిషరీలకు ఎదో రకంగా భూములు ఇవ్వడం, అసెట్స్ పంపిణీ చేయడం ద్వారా వారి మెప్పు పొందే ఆలోచన ప్రతి ప్రభుత్వం చేస్తూ వచ్చింది. కానీ, వీరికి ఒక యునీక్ ఐడియా రావడం జరిగింది. ఇప్పటి వరకు ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ జరిగింది. అస్సైనీలే దానిని అభివృద్ధి చేసుకొనే పరిస్థితి లేదు. బీద ప్రజానీకానికి ఆ భూములు ఇచ్చినా, దానిని సమగ్రంగా డెవలప్ చేయలేదు. దీని వల్ల, అగ్రికల్చర్ ఎకానమీ ఈ రాష్ట్రంలో జరిగే అవకాశం లేదన్న భావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి రాష్ట్ర ప్రజల తరఫున ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు, హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

ఆర్.ఐ.డి.ఎఫ్.10 కూడా నాబార్డు వారు క్రియేట్ చేశారు. నాబార్డు, ఆర్.ఐ.డి.ఎఫ్.కి సంబంధించి, రూ. 300 కోట్లు క్లియర్ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు, కని, విని ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించేందుకు ఎంతో ఆనందంగా ఉంది, దీనిని నాబార్డు కమిటి further resolved to recommend to other States to take up these programmes.

ఇంత చక్కని కార్యక్రమం చేపట్టినప్పుడు...... కొంత మంది దీనిని మిస్ అండర్‌స్టాండింగ్ చేసుకొంటున్నారు. 'ఇందిరా ప్రభ' సమగ్ర భూమి అభివృద్ధికి సంబంధించిన అంశం. దీనికి, భూమి పంపిణీకి ఏమాత్రం సంబంధం లేదు. దీని ద్వారా డ్రై ల్యాండ్ అయితే, ఇంతవరకు సభ్యులు చెప్పినట్లు 9270 బ్లాక్స్‌ని గుర్తించి, 3లక్షల 94వేల ఎకరాలు, సుమారు 2 లక్షల72

ఫ్యామిలీలకు రూ.500 కోట్లతో అది కూడా నాబార్డు ఋణం తీసుకు వచ్చి, అభివృద్ధి కార్యక్రమం చేపట్టే, లైన్ డిపార్ట్‌మెంట్‌లని, దాంట్లో ఇన్‌వాల్వ్ చేసుకొని, వారి పరంగా రావాల్సిన డబ్బు వస్తే, దాని ద్వారా వినియోగం చేసుకొని, దాంట్లో ఐడెంటిఫైడ్ ల్యాండ్, bush clearance,land levelling, stone removal, deep ploughing, soil and moisture conservation including bunding, soil fertility, water harvesting, irrigation infrastructure, lift irrigation ఇలాంటి పథకాలు చేపట్టాలన్న ఉద్ధేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇది ఖచ్చితంగా ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్. దీంట్లో రూ. 500 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంట్ చేసిన తరువాత, నాబార్డు వేసిన అంచనా ప్రకారంగా ల్యాండ్ ప్రొడక్టివిటీలోకి వచ్చిన తరువాత, రూ.880 కోట్ల రూపాయలు అడీషనల్ ప్రొడక్షన్ ఈ రాష్ట్రంలోజనరేట్ అవుతుందని అంచనాలు నాబార్డు వారు వేశారు. ఇది సంతోషించతగ్గ విషయం.

మ. 1.20

మూడు స్టేజ్‌లలో మూడు సంవత్సరాలలో ఫేజ్ వైజ్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఫస్ట్ ఇయర్ ఫస్ట్ ఫేజ్ కు రూ. 150 కోట్లు ఎలకేట్ చేయడం జరిగింది. రెండవ సంవత్సరం రూ. 200 కోట్లు, ఇంకో సంవత్సరంలో రూ. 200 కోట్లు 10 పర్సెంట్ అంటే రూ. 350 కోట్లు అంటే శ్రమ దానం ద్వారా దానిని ఉపయోగించడం జరుగుతుంది. ఎక్స్‌పెండిచర్ ప్లాన్‌ను మీ దృష్టికి తెస్తున్నాను. దీనిలో ఎసైనీస్‌ని గ్రూప్ కింద ఫార్మ్ చేసి దానిని బ్లాక్‌గా గానీ, ల్యాండ్‌గా గానీ చేయడానికి ఇంత ఖర్చు పెట్టాలన్న నిబంధన ఏమీ లేదు. అది డిపెండింగ్ ఆన్ ది ల్యాండ్ . యాక్టివిటీని బట్టి ఉంటుంది. యాక్టివిటీని బట్టి మనం ఏ విధంగా డెవలెప్ చేసే ఏ కార్యక్రమాలు చేయాలో అక్కడ ఉన్న రైతులకు, అక్కడ ఉన్న గ్రూపులు, ఎస్‌హెచ్ గ్రూపులూ, డ్వామా ఆర్ అదర్ వేరే ఆన్ లైన్ ఫేజ్ ద్వారా , జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా పెట్టి ఎమ్ఆర్ఓ, ఎమ్‌డిఓల పర్యవేక్షణలో అంచనాలు జరుగుతాయి. ఇది బేసికల్లీ నోడల్ ఏజెన్సీ. టోటల్ ప్రోగ్రాం డిఆర్‌డిఏ, డిస్ట్రిక్ట్ కార్పొరేషన్, ఎస్‌సి కార్పొరేషన్, ఐటిడిఏల సూపర్‌వైజ్ చేయడం ద్వారా , మండలాలలో పని చేస్తున్నాయన్న విషయాన్ని మనవి చేస్తున్నాను. ఆర్ఐ డిఎఫ్‌లో మనం చేసిన అమౌంట్స్ వివరాలు తెలియజేశాము. ఏ కార్యక్రమాలకు, ఏ విధమైన డెవలెప్‌మెంటల్ యాక్టివిటీస్ చేయాలో ఎసైనీతో కన్సల్ట్ చేసిన తర్వాత నిపుణుల ద్వారా ల్యాండ్ అసైనీలతో కలసి అధికారుల సమక్షంలో ఏ విధంగా చేయాలో నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేయవలసిందిగా కలెక్టర్సుకు ఆదేశాలు జారీ చేశాము. ఆ విధమైన కార్యక్రామలు వారు చేపడుతున్నారు. ఇందిరా ప్రభ కింద డెవలెప్‌మెంటల్ యాక్టివిటీస్ అన్నవి సంబంధిత ఎమ్ఎల్ఏలకు తప్పకుండా కమ్యూనికేట్ చేయాలనే మాట కూడా కలెక్టరుకు చెప్పడం, ఆదేశం ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా ఈ విధంగా జరగకపోతే దయచేసి ఆ విషయాలను మా దృష్టికి తెచ్చినట్లయితే ఆ విధంగా జరగకుండా కలెక్టరు గారికి మరోసారి చెప్పడమే కాకుండా ఇంతవరకూ ఎందుకు చేయలేదని అడిగి, దానిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కొంత మంది సభ్యులకు వాల్టా యాక్టు తెచ్చారు, మరి బోర్ వెల్స్ ఎలా వేస్తారని అనుమానం వచ్చి అడుగుతున్నారు. వాల్టాలో బోర్ వెల్స్‌ను నియంత్రించడం జరిగింది తప్ప , టోటల్‌గా వేయకూడదని లేదు. టోటల్‌గా రిస్ట్రిక్ట్ చేయడం జరిగింది. అవసరం అయిన చోట నిబంధనల మేరకు జియాలజిస్ట్‌ల పర్యవేక్షణలో , వారు గుర్తించిన ప్రాంతంలో , ఇన్స్యూరెన్సు చేసిన తర్వాత ఈ బోర్ వెల్స్ వేయడానికి అనుమతించడం జరుగుతోంది. ఎక్కడయితే బోర్ వెల్స్ అవసరం ఉంటాయో అక్కడ మాత్రమే ప్రభుత్వ పరంగా ఈ కార్యక్రమం జరుగుతోంది.

అదే విధంగా ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్‌కు సంబంధించి చూసినట్లయితే, ఈ బ్లాక్స్ ఏవయితే ఉన్నాయో అక్కడ ఇవ్వడం జరుగుతుంది. ఎగ్జిస్టింగ్ అయిన చోట్ల ఇవ్వడం జరగదు. ఇది అన్ డెవలప్డ్ ప్లాన్ కనుక ఇక్కడ ఎగ్జిస్టింగ్ అనే మాటే ఉత్పన్నం కాదు. కాబట్టి వీటిని ప్రియారిటీని బట్టి కన్సిడర్ చేయడం, ప్రియారిటీని బట్టి కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 1180 బ్లాక్స్‌లో పని మొదలు పెట్టారు. అందులో మూడు సంవత్సరాల లోపు గుర్తించిన 3 లక్షల 94 వేల ఎకరాలు సాగులోకి రావాలన్న ఉద్దేశ్యంతో దీనిని పర్యవేక్షించి , ఈ రోజు నీటి ఎద్దడి ఉన్న దృష్ట్యా అక్కడ ఏరకమైన పంటలు

వేయాలో చూడాలి. ఆరుతడి పంటలు వేయాలా, యానిమల్ హజ్బెండరీ చేయాలా, హార్టీకల్చర్ చేయాలో ఏ విధమైన కార్యక్రమం చేయాలన్న దానిని గుర్తించి తర్వాత సమిష్టిగా ఆ బ్లాక్సగా ఉన్నాయి కాబట్టి కోపరేటివ్ ఫైనాన్సియర్స్‌తో నడిపించడానికి ప్రభుత్వం ముందుకు పోతున్నది. రాబోయే రెండు మూడు నెలల లోపు మిగతా బ్లాక్స్‌లో కూడా వర్క్ మొదలు అవుతుంది. వర్క్ మొదలు పెట్టి ఇప్పటికే 4 మాసాలు అయింది. మూడు సంవత్సరాల లోపు కార్యక్రమం పూర్తి కావాలి కాబట్టి తప్పనిసరిగా అతి త్వరలో పని ప్రారంభిస్తామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. స్టేట్ రిసోర్సెస్ గ్రూపు నెలకు ఒక మీటింగు జరుపుతున్నది. ఇందులో రెలెవెంట్ పార్ట్స్ ఉన్నాయి. ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్ అవీ ఉన్నాయని వారు అంటున్నారు. దీనికి అవి వర్తించదని తెలియజేస్తున్నాను. మేజర్ ఇరిగేషన్ అయ్యేట్లయితే భూములు బీడుగా ఉండే అసరం ఉండేది కాదు. ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన వారిని వారు వారి అవసరాలకు సంబంధించి కలుపుకుని చేయడంలో ఇబ్బంది లేదు. ఈ కార్యక్రమాన్ని 19 నవంబర్‌లో ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఆ విషయం మీకు తెలుసు. ఈ ఒక సంవత్సరంలో రూ. 150 కోట్లు ఖర్చు పెట్టాలని అనుకుంటున్నాము. అంత మేరకు తప్పకుండా డెవలెప్ చేయడం జరుగుతుందని మీ దృష్టికి తెస్తున్నాను. ఇంకో విషయం దీని లో చాలా మంది సభ్యులు కొంత కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. దానిని వారు క్లియర్ చేసుకోవాలి. ఇందిరా ప్రభ కు ల్యాండు పర్చేసింగ్‌లో గానీ, ల్యాండు డిస్ట్రిబ్యూషన్‌లో గానీ ఎటువంటి సంబంధం లేదు. ఎందుకంటే ఇది కన్‌ఫ్యూజన్ తప్ప మరొకటి కాదు. ఇది పూర్తిగా రెవిన్యూకు సంబంధించిన వ్యవహారం . కాబట్టి అది దీనిలో పార్ట్ కాదు , అసలు ఆ ప్రశ్న కు సంబంధించింది కాదు. కాబట్టి దాని డీటెయిల్సులోకి నేను పోను.

నేను ఒకటి చెప్పాలి అరుణ గారు మాట్లాడుతూ ఒకటన్నారు. రామలింగారెడ్డిగారు మీరన్నారన్న మాట వారన్నారు. అరుణ గారు మాట్లాడుతూ మేము పేర్లు మార్చుకున్నామన్న మాట అన్నారు. మిమ్మల్ని ఒకటే అడగదలచుకున్నాను. మీరు ఫలా దానికి ఫలానా పేరు పెట్టామని, వెలుగును ఇందిరా ప్రభ అని పేరు పెట్టామని అన్నారు. సిఎమ్ఇవైని రాజీవ్ యువశక్తిగా మార్చామని అంటున్నారు. వారు అసలు డీటెయిల్సులోకి పోకుండానే మాట్లాడుతున్నారు . మేము వారిని తప్పుపట్టడం లేదు. మాకు ఒకటే విషయం తెలుసు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేస్తూ ముందుకు పోవడం ఒక్కటే మాకు తెలుసు. నేను అడిగేది వారంటున్న విధంగా మేము ఈ రోజు చేపట్టిన ఈ ఇందిరా ప్రభ అనే కార్యక్రమం ఏదైతే చేపట్టామో అది వారి ప్రభుత్వంలో ఉందా? అసలు అది చేయాలన్న ఆలోచన వారికి ఉన్నదా? అయితే ఒకవేళ అలా ఉండి ఉంటే వారు దానిని ఏ పేరుతో ఏ విధంగా నడిపించారు? ఆ విషయాన్ని వారు చెబితే , ఫలానా దానికి ఇది పెట్టామని చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. దానిని బట్టి అసలు వారికి ఈ కార్యక్రమం ఏమిటన్నది కూడా అర్థం కాలేదు అన్నది తెలుస్తున్నది. ఎందుకంటే రైతుల పట్ల వారికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సహాయం చేయాలని ఉండి ఉంటే, రైతులు భూములు ఉంచుకుని కూడా ఈ రోజు అసైన్‌మెంట్ లేక , పేద రైతులకు ల్యాండ్ ఉన్నప్పటికీ దానిని డెవలెప్‌మెంట్ చేసుకునే అవకాశం లేని పరిస్థితి కలిగేది కాదు. ఈ రోజు రైతులు తమకు భూములున్నా వాటిని అభివృద్ధి చేసుకునే అవకాశం లేదని వాపోతూ ఉండటంతో వాపోతూ ఉంటే ఒక వైపు భూమిని పంపిణీ చేస్తూ, రెండవ వైపు ఎసైన్ మెంట్ కాని వారి పరిధిలో ఉన్న ల్యాండును కానీ అది అభివృద్ధికి నోచుకోక పోవడం వల్ల కేవలం మేము పట్టా లు ఇచ్చి మీరు పొండి అంటే లాభం లేదన్న భావనతో ఈ బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం చేపడితే దానిని అర్థం చేసుకోడానికి వారు ఎందుకు ఇబ్బంది పడుతున్నారో , అభినందించడానికి ఎందుకు ఇబ్బంది పడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. ఇతర పార్టీల వారు ఈ కార్యక్రమం భేషుగ్గా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా మేము ముందుకు పోతున్నాము. దయచేసి మీరు ఏవైనా సూచనలు చేయండి. మేము ఈ కార్యక్రమాన్ని ఇంకా పకడ్బందీగా చేయడానికి, ఈ ల్యాండ్సును అభివృద్ధి చేయడానికి మీరు సూచనలు ఇస్తే తప్పకుండా మీ సూచనలను మేము పాటిస్తామని మనవి చేస్తున్నాను. ల్యాండు పర్చేజ్‌లో గానీ, ల్యాండు పంపిణీలో గానీ, ల్యాండు అభివృద్ధిని చేయడంలో గానీ డీటెయిల్సులోకి నేను పోవడం సమంజసం కాదు. ఆర్‌డిఓ లెవల్ ఆఫీసర్సును మానిటరింగ్‌గా మీరు పెట్టారు. మేము కలెక్టరును పెట్టాము. డివిజన్ లెవెల్ లో ఆర్‌డిఓ ను మానిటరింగ్ చేయమని చెప్పడం జరిగింది. వారు చేస్తారు. మండల లెవల్‌లో ఎమ్ఆర్ఓ, ఎమ్‌డిఓ ఇద్దరూ ఈ కార్యక్రమాన్ని మానిటర్ చేస్తారు. ఇంత గొప్ప లక్ష్యంతో

చేపట్టిన కార్యక్రమం ఇది, కనుక దయచేసి సరైన సూచనలు ఇస్తే తప్పకుండా వాటిని పరిగణనలోకి ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెబుతున్నాను. బేసిక్ గా అన్ని పార్టీలూ పెద్ద ఎత్తున దీనిని అభినందించినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని చాలా పకడ్బందీగా కేవలం 3 లక్షల 94 వేల ఎకరాల భూమి గానీ, ఇటీవల ముఖ్యమంత్రి గారు 26 జనవరిలో పంపిణీ చేసిన భూములు, ఇంకా ఇతర భూములు ఈ ప్రోగ్రాంను బట్టి అందరి సహకారాన్ని బట్టి అన్ని భూములను రానున్న కాలంలో ప్రభుత్వం చేపడుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పారు. మేము మా ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఈ అభివృద్ధి అంతా మేమే చేస్తున్నామని అంటూ ,ఆయన చాలా ఎక్కువగా, చాలా బాగా చెప్పారు సార్ . నేను దానికి ధన్యవాదాలు చెబుతున్నాను. కానీ ఒక విషయం అండీ , గత ప్రభుత్వంలో ల్యాండు డెవలెప్‌మెంట్ స్కీం ఎస్‌సి సొసైటీ ద్వారా, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా లేకపోతే ఎస్‌టి ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా, లేక బిసి కార్పొరేషన్ ద్వారా భూములను కొన్న మాట వాస్తవం అవునా కాదా? అలాగే భూములలో పనికి ఆహార పథకంలోగానీ, చెరువుల కట్టలు కట్టడం, చెరువు మరమ్మత్తులు గానీ, బోర్ వెల్స్ గానీ త్రవ్విన విషయం వాస్తవం అవునా కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

మ.1.30

ఇందిరమ్మను తెగపొగుడుకుంటున్నారు. ఆ ప్రభుత్వాన్ని పొగుడుకుంటున్నారు. నేను అయితే ఆ విషయాల్లోకి పోను, గత ప్రభుత్వం చేసిన ఆర్ఐడిఎఫ్ 9లో వచ్చాయి, ఆర్ఐడిఎఫ్ 10లో మీరు పెట్టుకున్నారు. అంతే తప్పా కొత్తగా తెచ్చింది కాదు పేరు ఒకటే మీరు మార్చుకున్నారు. పాడేరులో ట్రైబల్‌వెల్ఫేర్ ల్యాండ్ వున్నది. అందులో కాఫీ తోటలు పెంచే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? పనికి ఆహారం పథకం, బియ్యం పంపిణి ఈ చర్యలు అన్ని కాని మరమత్తులు చేస్తా వుంది. స్పెసిఫిక్‌గా 2,3 పాయింట్సు చెప్తాను, పంచాయితీరాజ్ డిపార్టుమెంటు ఈ పనులు చేస్తున్నారు. వాటర్ షెడ్ వాళ్లు ఈ పనులు చేస్తున్నారు. ఎవరు సూపర్ విజన్ అనేది మాకు కావాలి. నా నియోజకవర్గంలో ఒక మండలంలో పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వాళ్లు చేస్తున్నారు. ఒక మండలంలో డుమా డిపార్టుమెంటు వాళ్లు చేస్తున్నారు. ఒక నియోజకవర్గంలో రెండు రకాల డిపార్టుమెంటు వాళ్లు చేయవలసిన అవసరం వున్నదా, నాకు అయితే తెలియడం లే దు. పేదవాళ్లు నూతులు తొవ్వుకొనే అవకాశం ఏమైనా ఉన్నదా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా వైపు నుంచి భూసంస్కరణల గురించి మా సభ్యులు చెప్పినారు. భూమి ప్రధాన ఆధారితం కాబట్టి దానిని స్పీడ్ అప్ చేస్తే కొంత ప్రయోజనం రావాడానికి వీలువుంది. మా వైపు నుంచి వచ్చింది దానిని స్పీడ్‌అప్ చేయాలని కోరుతున్నాను. మంత్రిగారి ఏమో కలక్టర్సుకు చెప్పమని చెప్పామని అన్నారు. It is a fact. కలక్టర్సు మాకు కమ్యునికేట్ చేసింది నిజం . కాని ఆ గ్రామాలని గుర్తించిన తరువాత ఫలానా గ్రామాలను గుర్తించామని చెప్పారు. ఉదాహరణకు నా నియోజకవర్గంలో తాటికల్లు అనే వూరు ఉన్నది అక్కడ ఎప్పటి నుంచో పడావ్ భూములు ఉన్నాయి. ఆ భూములను మేము గుర్తించినామని ఇచ్చినారు. మేము అక్కడి పోయేటప్పటికి ఎవ్వరంతకి వారు గడ్డపార పట్టుకొని కొట్లాటవరకు వచ్చింది. నేను ఎందుకు అంటున్నాను అంటే గుర్తించిన గ్రామాలను మాకు, లేకపోతే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిసి వుంటే ఇంకా కొంత ప్రయోజనం జరిగేది. ఎలక్ట్రిసిటికి సంబంధించి నా నియోజకవర్గంలో కీజరగూడెంలో ఇంతకుముందే ఎస్.సి. కార్పొరేషన్ బావులు ఇచ్చింది, ఆయిల్ ఇంజన్‌లు పెట్టినారు. ఎలక్ట్రిసిటి లైన్ లేదు. ఆ రకంగా అంబర్‌పేట, చీకటిగూడెం, 3,4 గ్రామాలు అలాగే నీరు ఉన్నటువంటి గ్రామాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. మీరు సర్వే చేయమని చెప్పండి, సర్వే చేసే ముందు ఎన్నిటికి ఫీజ్‌బుల్టి వున్నది, ఎన్నిటికి ఫీజ్‌బుల్టి లేదు. ఈ రకమైనటువంటి ఇన్‌వెల్ బోర్లు వేయడంవల్ల లేకపోతే సబ్‌మెర్జిబుల్ బోరు వేయడంవల్ల ఉపయోగం వున్నదేమో చూడమని చెప్పండి. ఈ గుర్తించిన వాటిల్లో కూడా డిస్‌ప్యూట్సు ఉన్న గ్రామాలను ఒకసారి చూడండి,

డిస్ప్యూట్ ఉన్న గ్రామాలను లోకల్గా వున్న ప్రజాప్రతినిధులతో సెటిల్ చేయండి భూమికి సంబంధంచి డెవలప్ చేసే కార్యక్రమాలు గతంలో జరిగింది. భావులు ఇచ్చినారు అవి పడావ్ వున్నాయి, ఆ రకంగా చూడమని చెబుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్:అధ్యక్షా, ఇప్పుడు అరుణగారు కాఫీ ప్లాంటేషన్ వంటి యాక్టివిటీస్ని ఇందిరాప్రభా ద్వారా టేకప్ చేయగల్గుతారా అని అడిగారు తప్ప కుండా చేయవచ్చు, అదే కాదు రైతుకు లాభదాయకంగా వుంటే అక్కడక్కడ ఉన్న పరిస్థితులను బట్టి ఏ రకమైన ఉపయోగపడే పంటలను టేకప్ చేయవచ్చు. వారి నియోజకవర్గంలో ఒక మండలంలో ఒక డిపార్టుమెంటు చేస్తే రెండవ మండలంలో ఇంకో డిపార్టుమెంటు చేస్తుంది అన్నారు. లైన్ డిపార్టుమెంట్సు అవి, పంచాయితీరాజ్, హార్టీ కల్చర్, యానమల్ హజ్బెండరీ ఎస్.సి. కార్పొరేషన్ ఇవి అన్ని లైన్ డిపార్టుమెంటు క్రింద వారు డివైడ్ చేసుకొని వారి యాక్టివిటిని నడిపిస్తావున్నారు. కనుక మనం పని కరెక్టుగా జరుగుతుందా? లేదా అనే దానికే ప్రాధాన్యత ఇవ్వండి, పని కరక్టుగా జరగకపోతే మా దృష్టికి తెస్తే యాక్షన్ తీసుకుంటాము. నోముల నరసింహ్మయ్యగారు ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ ఇష్యూ చెప్పారు. నేను ఒకటే చెప్పాను భూపంపిణి అనేది కాంగ్రేస్ పార్టీ సిద్దాంతం . Congress Party is committed to that. భూపంపిణి అనేది జరిగింది అంటే ప్రధానంగా కాంగ్రేస్ పార్టీ హయాంలోనే జరిగింది. ఈ దేశంలోనే ... it is taking place. దాంట్లో భాగంగా జరుగుతుంది. We are committed to that. అయితే ఆ వివరాలులోకి పోవడం న్యాయం కాదు because it comes under the Ministry of Revenue. ఒకవేళ వేరే సందర్భంలో మీరు వివరాలు అడగండి. ఇంకో మాట ఏమి చెప్పారు. Identification of the applicants. To be very frank, ఈ రోజు మేము డిపార్టుమెంట్సు మీద ఆధారపడి కలక్టర్సు మీద ఆధారపడి in consultation with Public Representatives వాస్తవం అయినప్పటికి కూడా నవంబరు 19, టార్గెట్టుగా పెట్టుకున్నాము కనుక ఆ రోజు జరుగుతాపోయాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ రిప్రజంటుతో కన్సల్టు చేశారు. కొన్ని చోట్ల చేయలేదు. భవిషత్తులో కార్యక్రమం దాంట్లో ఏమి వస్తుంది? కార్యక్రమం చేస్తునే ఒవర్ కాంపిటీషన్ వస్తుంది. పొల్టికల్ ప్రెజర్సు, ఇతర ప్రెజర్సు వస్తాయి. వీటి అన్నిటిని అధికమించి న్యాయంగా ఐడింటిఫై చేసి anyway, whatever has happened దానిని డెవలప్మెంటు కొరకు ఫర్దర్ ఐడింటిఫికేషన్ జరుగుతుంది, తప్పకుండా స్థానికంగా ఉన్న ఎంఎల్ఏ, మొత్తం ప్రజాప్రతినిధులు, జిల్లాపరిషత్తు సభ్యులు, మండల ప్రెసిడెంటు, ఎవరైనా కాని వారిని తప్పకుండా కాన్ఫిడెన్సులోకి తీసుకోవడం జరుగుతుంది. ఎలక్ట్రిసిటీ ఇష్యూలో సర్వే చేయమన్నారు. సర్వేలు జరుగుతున్నాయి సర్వే చేయవలసిందే, ఇది అడ్డగోలుగా ఏది పడితే అది ఎవరు చేసినా డబ్బు ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఎందుకంటే నిర్ణయం చేసేది పనులు చేసేది బెనిఫిషర్సు చేయాలి. మేము డబ్బు రిలీజ్ చేయడం కోసం ఆ గ్రామానికి సంబంధించిన విలేజి ఆర్గనైజేషన్కే డబ్బు రిలీజ్ చేస్తున్నాము. కనుక డబ్బు విలేజ్ ఆర్గనైజేషన్ దగ్గర వుంటుంది. ఏ రకమైన కార్యక్రమాలు చేయాలన్నది ప్రజలు నిర్ణయం చేస్తారు. కేవలం ఒక హెల్పింగ్ హ్యాండ్గా ప్రభుత్వ అధికారులు వుంటారు. కనుక తప్పకుండా ఆ రకంగా జరుగుతుంది. ఆ విషయాన్ని నేను మనవిచేస్తున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 21st March, 2005.

**(Then the House adjourned at 1.37 p.m.to meet again at 8.30 a.m. on Monday, the 21st of March, 2005.)**